


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 34 • పేజీలు : 12 • సోమవారం 4 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

## కేంద్రమంత్రి సురేష్ గోపిపై కేసు



**తిరువనంతపురం,నవంబరు 3:** అంబులెన్స్‌ను దుర్వినియోగం చేయడంతో కేంద్ర పర్యాటక శాఖ సహాయక మంత్రి సురేష్‌గోపిపై కేసు నమోదైంది. అంబులెన్స్ దుర్వినియోగంతో పాటు అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై బిఎన్‌ఎస్ 279,34 మరియు మోటార్ వాహనాల చట్టం 179,184 మరియు 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు త్రిస్సూర్ ఈస్ట్ పోలీసులు ఆదివారం తెలిపారు. సురేష్‌గోపితో పాటు మిగతా 7లో

## ఎపిలో 2027లోనే ఎన్నికలు?

### - ఎంపీ విజయసాయిరెడ్డి



**అమరావతి, నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. తాజాగా ప్రధాని జమిలి పైన స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే జమిలికి అనుకూలంగా సీఎం చంద్రబాబు.. గతంలో సీఎం గా ఉన్న సమయంలో జగన్ జమిలికి మద్దతు ప్రకటించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మిగతా 7లో

## గత ఐదేళ్లూ తీవ్ర సంక్షోభంలో ఎపి

### - జయప్రకాశ్ నారాయణ



**అమరావతి, నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** గత ఐదేళ్లూ ఏపీ తీవ్ర సంక్షోభంలో ఉందని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ (జేపీ) అన్నారు. రాష్ట్రానికి రూ.9.64లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పారు. వచ్చే ఆదాయంలో సగం వడ్డీలకే సరిపోతుందన్నారు. విజయవాడలో నిర్వహించిన మిగతా 7లో

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు

## ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగుతున్న ప్రచారం

- కాల్పులు..మలుపులు
- ఉత్కంఠ భరితంగా అమెరికా ఎన్నికలు
- ఓ హష్ మనీ కేసులో దోషిగా తేలిన ట్రంప్
- డిబేట్‌లో బైడెన్ కుదేలు..
- చర్చా కార్యక్రమంలో తరచూ తడబడ్డ బైడెన్
- ట్రంప్‌పై కాల్పుల ఘటన తర్వాత.. బైడెన్ బై..బై..
- ట్రంప్‌పై కాల్పుల ఘటన..ఉలిక్కిపడ్డ డెమొక్రట్లు
- రేసులోకి వచ్చిన నాటి నుంచి వేగంగా పుంజుకొన్న హారిస్
- ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ చాలా సర్వేల్లో ట్రంప్‌ను వెనక్కి నెట్టిన హారిస్
- హారిస్ రాకతో ట్రంప్‌కు మళ్లీ బలమైన పోటీ





**అమెరికా,నవంబరు 3:** 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రతిదశలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం జరగ్గా..మరోసారి ప్రచారం మధ్యలో ఏకంగా ప్రధాన పార్టీ అభ్యర్థినే మార్చేసింది. ప్రచారం ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది.

**ట్రంప్ దోషిగా..**

ఈ ఏడాది మే 30న ట్రంప్ ఓ హష్ మనీ కేసులో దోషిగా తేలారు. ఇది రిపబ్లికన్లకు తీవ్రమైన షాక్. 2016లో ఎన్నికల విజయం వేళ శృంగార తార స్ట్రామీ డేనియల్స్‌కు కొంత సొమ్ము చెల్లించారు. దీనికి బదులు ఆమె మిగతా 7లో

# మహిళలను వేధిస్తే ఊరుకోం

- ఝార్ఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతాం..
- వారిని తలకిందులుగా వేలాడదీస్తాం: అమిత్ షా
- ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం..
- ఇప్పటికే 'సంకల్ప్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టో
- హెమంత్ సర్కారుపై విరుచుకుపడ్డ అమిత్ షా
- నక్సలిజానికి కొందరు ఆజ్యం పోస్తున్నారు..
- ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు

**ఝార్ఖండ్, నవంబరు 3:** ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. భాజపా ఇప్పటికే 'సంకల్ప్ పత్ర' పేరుతో మ్యాని ఫెస్టోను ప్రకటించింది. ఈ క్రమంలోనే బరకట్టా, సిమారియాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొని హేమంత్ సర్కారుపై విరుచు కుపడ్డారు. మహిళలను మిగతా 7లో



## కశ్మీర్‌లో మరో ఉగ్రదాడి..

- శ్రీనగర్‌లో ఆదివారం గ్రెనేడ్ దాడి
- ఈ పేలుడులో 10 మంది గాయపడినట్లు సమాచారం
- జమ్మూకశ్మీర్‌లో వరుసగా రెండో రోజు ఉగ్రదాడి



**కశ్మీర్,నవంబరు 3 :** జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఆదివారం గ్రెనేడ్ దాడి జరిగింది. ప్ర ధాన శ్రీనగర్‌లోని టీఆర్‌సీ మిగతా 7లో

## ఎపికి మరో తుపాను!

- రెండు వారాల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం..
- అల్పపీడనం ఏర్పడబోతున్నట్లు తెలిపిన వాతావరణ శాఖ
- పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా..



**అమరావతి,నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** వరదల నుంచి కోలుకుంటున్న ఏపీకి మరో బ్యాడ్ న్యూస్. రెండు వారాల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడబోతున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. దీనివల్ల కొన్ని జిల్లాల్లో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని మిగతా 7లో



## ఉప ఎన్నికలో మనదే విజయం

- వారి కోసం రూ.లక్షల కోట్ల రుణమాఫీ..
- సత్యం కోసం ఎంతో పోరాటం చేస్తున్న రాహుల్
- కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ

7లో

## కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూసివేత..



- నేటి మధ్యాహ్నం యమునోత్రి మూసివేత - 17న బద్రీనాథ్ మూసివేత - వేసవిలోనే తెరచుకోనున్న ఆలయాల తలుపులు

**కేదార్‌నాథ్,నవంబరు 3:** భక్తులకు ముఖ్య గమనిక.. కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూతబడ్డాయి. భారతదేశ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేశారు. శీతాకాలం ప్రారంభం కావడంతో ఆదివారం ఉదయం 8.30 గంటలకు స్వామివారికి మిగతా 7లో

## ఉద్యోగం తొలగింపు సరైనదే..



- దివ్యాంగురాలి కోటాలో టీచర్ ఉద్యోగం.. - టీచర్ తొలగింపు సబబేనన్న హైకోర్టు.. - ట్రిబ్యునల్ జోక్యం చేసుకోకుండా ఉండాల్సింది..

**అమరావతి, నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** నకిలీ ధృవీకరణ పత్రం సమర్పించి దివ్యాంగుల కోటాలో ఉద్యోగం పొందిన మహిళను తిరిగి విధుల నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సబబే నంటూ ఏపీ హైకోర్టు సమర్థించింది. ఈ కేసు వివరాలను మిగతా 7లో

## అన్ని విధాలుగా అండగా ఉంటాం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన హోంమంత్రి అనిత
- రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేత
- చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకుంటాం..



**తిరుపతి,నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబాన్ని మిగతా 7లో

## 11 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు




- ఎపిలో అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు
- ఈ సమావేశాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం..
- 10 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచన

**అమరావతి,నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** నవంబర్ 11న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావే శాలు ప్రారం భం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రస్తుత ఓటింగ్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో మిగతా 7లో

## దీపం పథకం కొందరికేనా?



- దీపం పథకానికి అరకోటి మంది దూరం..
- దీపం పథకంపై ప్రతిపక్ష వైసిపి పార్టీ విమర్శలు
- చంద్రబాబు చెప్పేవన్నీ 'గ్యాస్' కబుర్లే..

**అమరావతి,నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా అమలు చేస్తున్న దీపం మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ప్రతిష్ఠాత్మకంగా మహారాష్ట్ర,జార్ఖండ్ ఎన్నికలు

ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్‌లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజలంతా ఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడం గమనార్హం. ఇక జార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి బాగానే పనిచేస్తోంది. ఇక్కడ సంక్షేమ పథకాల వైపు మొగ్గుతారా? సానుభూతి అంశాలకు పీటవేస్తారా? అన్నది జార్ఖండ్ ఓటర్ల మనోభావాల మీద గెలుపోటములు ఆధారపడ్డాయి. ఇద్దరి అమ్ములపొదిలోనూ ఈ రెండంశాల విడివిడి అస్త్రాలున్నాయి. 18-50 ఏళ్ల మధ్య వయస్సులైన ప్రతి మహిళకు నెల నెలా వెయ్యి రూపాయలిచ్చే 'మయ్యా సమ్మాన్ యోజన' తో 53 లక్షల మంది లబ్దిదారులు ప్రయోజనం పొందుతున్నారు. దీంతోపాటు 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ వల్ల 40 లక్షల కుటంబాలు, వ్యవసాయ రుణాల మాఫీ వల్ల 1.7 లక్షల కుటుంబాలు తమకు సానుకూలంగా ఉన్నారని, వారే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటారని జెఎంఎం, 'ఇండియా' నమ్మకంతో ఉంది. దీనికి ధీటుగా బిజెపి కూడా తాయిలాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు కనీస నెలసరి ఆదాయం అందించడం, ఉచిత వంటగ్యాస్, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, గృహ సదుపాయం.. 'పాంచ్ ప్రాణ్' అమల్లోకి తెస్తామని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇవికాకుండా.. బిజెపి ఆదివాసీ వ్యతిరేక పార్టీ అని, అందుకే ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా సిఎం హేమంత్ సోరెన్‌ను అక్రమంగా జైలుపాలు చేసిందని జెఎంఎం ప్రచారం ఉధృతం చేస్తోంది. సరిహద్దుల నుంచి వచ్చే బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల స్థానిక ఆదివాసీల ప్రయోజనాలకు తీవ్రభంగం వాటిల్లుతోందని, తాము అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని ఎన్‌ఆర్‌సి అమలుతో కట్టడిచేస్తామని బిజెపి చెబుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ 'ఇండియా' ఎన్‌డిఎ కూటములుగా ముఖాముఖి తలపడుతున్నాయి. తెలంగాణ లాగానే జార్ఖండ్ కూడా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. 2000లో బీహార్ రాష్ట్ర విభజన జరిగి, జార్ఖండ్ ఏర్పడింది. 24 ఏళ్లలో ఇది అయిదో ఎన్నిక. నవంబరు 13, 20 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు. ప్రతి రాష్ట్ర ఎన్నిక లాగానే, జార్ఖండ్ ఎన్నికల్ని కూడా బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి చాంపయ్ సోరన్ తో పాటు పలువురు పేరున్న నాయకుల్ని పార్టీలోకి తిరిగి తెచ్చుకుంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న అర్జున్ ముండే ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. సోరెన్ లాగే, సంతాలీ అయిన మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని ఏడాది కిందటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ఈ ముగ్గురే కాకుండా మరో మాజీ ముఖ్యమంత్రి మధు కోడా సేవల్ని కూడా ఉపయోగించుకుంటోంది. రెండు నెలల వ్యవధిలో రెండు మార్లు రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికల పక్రియ ముగిసే లోపు మరో ఆరేడు సార్లు పర్యటించేలా ప్రచార ప్రణాళిక రచిస్తున్నారు. దానికి తోడు కేంద్ర ఇతర మంత్రులు, పలువురిని ప్రచారంలో మోహరిస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడం, జార్ఖండ్‌లో అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది.

# భారత తొలి మహిళా ఎయిర్ మార్షల్ పద్మావతి బందోపాధ్యాయ



పద్మావతి బందోపాధ్యాయ ( జననం. నవంబరు 4 1944) భారతదేశం లోని మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన వ్యక్తి. భారతీయ వైమానిక దళంలో తొలి మహిళా ఎయిర్ మార్షల్‌గా నిలిచి, మహిళలకు ఏదైనా సాధ్యం అన్న దిశగా మార్గం చూపారు. ఆమె సాధన, అంకితభావం, క్రమశిక్షణ ఆమెను ఇతరుల కెందరో స్ఫూర్తిగా నిలిపాయి.ప్రారంభ జీవితం:పద్మావతి చిన్నప్పటి నుండి దేశ సేవ చేయాలనే తపనతో జీవనం సాగించారు. 1944లో పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన ఆమె విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. 1962లో చైనా-భారత యుద్ధం ఆమె మనసులో జాతీయతా భావాన్ని మరింతగా పెంపొందించింది. ఈ సంఘటన ఆమెను తీవ్రంగా ప్రభావితం చేసి, భారత వైమానిక దళంలో చేరాలని ప్రేరణ నిచ్చింది. వైద్యంలో బోధన పొందిన తర్వాత ఆమె వైమానిక దళంలో ప్రవేశించారు.

**వైమానిక దళంలో ప్రస్థానం:**

పద్మావతి బందోపాధ్యాయ కెరీర్‌లో అనేక కీలక ఘట్టాలను అధిగమించారు. ఆమె ప్రతిభతో మహిళలందరికీ నిదర్శనంగా నిలిచారు.

1. డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీ: 1978లో డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో కోర్సును పూర్తి చేసిన మొదటి మహిళా అధికారి అనేది ఆమె సాధించిన అద్భుత విజయాలలో ఒకటి.
2. ఏవియేషన్ మెడిసన్ స్పెషలిస్ట్: వైమానిక దళంలో ఏవియేషన్ మెడిసన్‌లో ఆమె నైపుణ్యాలు, ప్రతిభ మరింత మెరుగుపరచాయి. విమాన పైలట్‌ల ఆరోగ్యం, భద్రత, మరియు సామర్థ్యాలను మెరుగుపరచడం ఆమె ప్రత్యేకతగా నిలిచింది.
3. డైరెక్టర్ జనరల్ మెడికల్ సర్వీసెస్: భారత వైమానిక దళ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ మెడికల్ సర్వీసెస్‌గా సేవలందించడం ద్వారా అధిక హోదాలోని బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు.
4. ఎయిర్ వైస్ మార్షల్: 2002లో, ఎయిర్ వైస్ మార్షల్ హోదా పొందిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచారు. వైమానిక రంగంలో మహిళలకు కొత్త నాయికగా మారారు.

**సాధనలు మరియు గుర్తింపులు:**

పద్మావతి తన సేవలకు అనేక అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు. భారత దేశం తరపున దక్షిణ ధ్రువం వంటి సాహస ప్రదేశాలలో పరిశోధనలు చేసిన మొదటి మహిళగా నిలవడం గర్వకారణం. ఆమె పరిశోధన ప్రయాణం పఠనశీలత, సాహసాలను సూచిస్తుంది. ఆమె వృత్తి, సేవా దృక్పథం పట్ల కట్టుబాటు భారత వైమానిక దళానికి కీలకంగా మారాయి.

**ప్రేరణ మరియు స్ఫూర్తి:**పద్మావతి బందోపాధ్యాయ మహిళలందరికీ ఒక స్ఫూర్తి వంతురాలు. ఆమె చూపిన ధైర్యం, కష్టపడి పనిచేసే తీరు, అంకితభావం ఆధునిక మహిళా సాధికారతకు చిహ్నం. పాఠశాల విద్యార్థులు, యువతీయువకులు ఆమెను ఆదర్శంగా తీసుకుంటూ తన రంగాల్లో రాణిస్తున్నారు. ఆమె కృషి మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది - కష్టసాధ్యమైనా ప్రతిభతో, సమర్పణతో, మరియు పట్టుదలతో మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించవచ్చు. **రామ కిష్టయ్య సంగనభట్ల**

# తాంబూలం సమర్పయామి

ఆ దేవదేవునికైనా , మన ఇంటికి వచ్చిన అతిథి దేవునికైనా తాంబూలం ఇవ్వనిదే వారికి చేసిన సకలోపచారా లూ సంపూర్ణం కావు. ఈ తాంబూల స మర్పణ వెనుక ఉన్న మన పూర్వుల అసామాన్యమైన ఆధ్యాత్మిక , ఆరోగ్యకర మైన దూరదృష్టి మనకు ఆశ్చర్యం కలి గిస్తుంది.లేత తమలపాకులు, తాజా సున్నము, సుగంధ భరిత వక్కపొడి, పచ్చ క ర్పూరం, యాలకులు, కుంకుమపువ్వుకస్తూరి, కొబ్బరి తురుము వంటివి తాంబూలంలో ఉండే ప్రాథమిక వస్తు వులు. ఇవి కాకుండా యథాశక్తి దక్షిణ, పండ్లు, వస్త్రాలు వంటివి కూడా చేర్చ బడుతూ ఉంటాయి. ముత్తైదువులకు ఇచ్చే తాంబూలంలో రవికెల గుడ్డ, గా జులు, సౌభాగ్య ద్రవ్యాలు ( కాటుక, దువ్వెన, అద్దము, పసుపు కుంకుమ ల వంటివి) ఉంచుతారు. శుభకార్యా లలో నారికేళం(కొబ్బరి కాయ) తో తాం బూలం ఇవ్వడం సంప్రదాయంగా పాటించబడుతూ ఉంది. పూర్వం ప్రతిరోజూ రెండు పూటలా భోజనానంతరం వివాహితులు తాం బూలం వేసుకోవడం తప్పని సరిగా జరిగేది. అలా వీలుకాకుంటే కనీసం రాత్రి పూట అయినా తాంబూలం తప్పక వేసుకొనేవారు. తాంబూల సేవనం ఆ హారాన్ని చక్కగా జీర్ణం చేయడానికి తో డ్పడుతుంది. భార్య చక్కగా చిలుకలు చుట్టి, తన వేళ్ళకు వాటిని కిరీటాలుగా పెట్టుకొని భర్తకు అందిస్తే ఆయన వాటి ని నోటితో అందుకొనేవాడు. ఇది భా ర్యాభర్తల మధ్య అన్యోన్యతను పెంచడానికి దోహద పడేది. తాంబూలం వే సుకోవడం వల్ల నోరు సుగంధ భరితమై ఎర్రబారుతుంది. అంతేకాక తాంబూల ము కామోద్దీపన కరం అనికూడా ఆ యుర్వేదం చెబుతుంది. కనుకనే అవి వాహితులకు తాంబూల సేవనం నిషి ద్ధం. వివాహితులకు అది తప్పనిసరి అని మన శాస్త్రాలు నిర్ధారించాయి. ఎ ముకలకు మేలుచేసే కాల్షియం, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ 'ఎ' మరియు 'సి' వం టివి తాంబూల సేవనం ద్వారా మనకు పుష్కలంగా లభిస్తాయి.భగవంతునికి సమర్పించే తాంబూలంలో మూడు తమలపాకులు, రెండు వక్కలు, సున్నం ఉంచాలి. అతిథులకి చ్చే తాంబూలంలో రెండు తమలపాకు లు, మూడు వక్కలు, సున్నం ఉండాలి. తాంబూలం ఇచ్చేటప్పుడు తమలపాకుల తొడిమలు మనవైపు ఉండేలా అమర్చుకొని ఇవ్వాలి. ఒంటి వక్క, ఒంటి పండు తాంబూలంలో పెట్టరాదు. రెండు లేదా మూడు వక్కలు, పండ్లు అందులో ఉంచాలి. తమలపాకులను నీటిలో కడిగి, తుడిచి శుభ్రపరచి ఉంచాలి. లక్ష్మి , పార్వతి, సరస్వతి అనే ముగ్గుర మ్మలు తమలపాకులో నివసిస్తారని, తాంబూలం ఇచ్చేవారిని, పుచ్చుకొనే వారిని కూడా ఆ ముగ్గురమ్మలు దీవి స్తారని ఒక నమ్మకం.ప్రతి శుభకార్యంలో తొలుత కలశ స్థాపన చేస్తారు. కలశానికి మూడు లే దా ఐదు తమలపాకులను కలశం యొ క్క అగ్ర భాగంలో ఉంచుతారు. తమల పాకులను కంకణాలుగా కూడా కట్టు కొంటారు. తమలపాకులను సంస్కృత ములో నాగవల్లి అని, అమృతవల్లి అని అంటారు. ఆంజనేయస్వామికి ఆ కు పూజ చాలా ప్రీతికరం. శతపత్ర పూ జ పేరుతో వంద తమలపాకులతో భ గవంతుని అర్చిస్తారు. వివిధ వ్రతాలు, నోములు, పూజలు, శుభకార్యాలలో నిర్ణీత సంఖ్యలో తాంబూలాలు ఇచ్చే సంప్రదాయమూ ఉంది. తమలపాకుకు ఆయుర్వేదంలో ఎం తో ప్రాధాన్యత ఉంది. గొంతునొప్పి , శ్వాసకోశ వ్యాధుల నివారణకు ఈ ఆకుల రసం గొప్ప ఔషధం. మూర్ఛ వ్యా ధి, పచ్చ కామెర్ల వ్యాధుల నివారణకు ఈ ఆకుల రసాన్ని పాలలో కలిపి త్రాగి స్తారు. తమలపాకులు రోగ నిరోధక శ క్తిని పెంచుతాయి. నెయ్యి, ఇతర నూనె లను తమలపాకు వేసి కాచినట్లయితే ఆ నూనెలు చాలాకాలం చెడిపోకుండా ఉంటాయి. సున్నం కాల్షియాన్ని , వక్క పొడి జీర్ణ శక్తికి తోడ్పడే స్రవాలను ప్రసా దిస్తాయి. అయితే పొగాకుతో కలిపి తాంబూలాన్ని తినడం ప్రమాదకరం. సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్ అనే నోటి కా న్సర్ కు దారితీసే పరిస్థితి కల్గుతుంది. గుట్కా , ధూమపానంలాగా మితిమీరి న తాంబూల సేవనం కూడా వ్యసనం గా మారి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతుంది. అధిక రక్తపోటు ఉ న్నవారు తాంబూలానికి దూరంగా ఉం టేనే మంచిది.తమలపాకు తొడిమలు, ఈనెలు, కొనలు తింటే వంధ్యత్వం కలుగుతుం దట ! అందుకే తాంబూలం వేసుకొనే ముందు వాటిని తీసేస్తుంటారు. తాంబూలాలు పుచ్చుకోవడమంటే ఒప్పం దాన్ని ఖరారు చేసుకోవడమని అర్థం. అందుకే సంబంధ బాంధవ్యాలు కలు పుకొనే సందర్భాలలో తాంబూలాలు ఇచ్చిపుచ్చుకొంటారు. శివ పార్వతుల కు పరస్పరం ప్రేమ కలిగించడానికి మన్మథుని నియోగించినప్పుడు అతని కి ఇంద్రుడు ఆ కార్యం నిమిత్తం తాం బూలం ఇచ్చాడని నన్నెచోడుడు తన "కుమార సంభవం" కావ్యంలో చెప్పా డు. తాంబూల చర్వణం కవితా సృజనకు చక్కని హేతువని అల్లసాని పెద్దన "రమణీ ప్రియ దూతిక తెచ్చి ఇచ్చు కప్పుర విడెము" చరణ ప్రయోగంతో నిరూపించాడు. తాంబూ లానికే విడెము , వీటి, అనే నామాంత రాలు ఉన్నాయి. 'విడెము' నుండే (పాన్) 'బీడా ' అనే హిందీ పదం పుట్టిందేమో భక్తి శ్రద్ధలతో భగవంతునికి "పూగీ ఫల సమాయుక్తం , నాగవల్లీ దళైర్యు తం , కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం పరిగృహ్యతాం " అంటూ తాం బూల సమర్పణ చేసి ధన్యులమవుదాం .

**గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి**

# కార్తీకపురాణం 2వ అధ్యాయం

## సోమవార వ్రత మహిమ



వశిష్టుడు జనక మహారాజుతో ఇలా అంటున్నాడు "జనకా! ఇంతవరకు నీకు కార్తీక మాసములో చేయాల్సిన కార్యక్రమాలను మాత్రమే చెప్పాను. అయితే కార్తీక మాసంలో సోమవారాలకు ప్రత్యేకత ఉంది. ఆ రోజున ప్రత్యేకంగా సోమవార వ్రతం నిర్వహిస్తారు. ఎంతో మహత్తు కలిగిన ఆ సోమవార వ్రత విధానాన్ని, దాని మహత్యాన్ని గురించి చెబతాను. సావధానంగా విను" అని ఇలా చెప్పసాగాడు."కార్తిక మాసములో సోమవారం శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఆ రోజున స్త్రీ గాని, పురుషుడుగాని ఏజాతి వారైనా గాని రోజంతా ఉపవాసముండాలి. నదీస్నానం చేసి, తమ శక్తికొద్దీ దానధర్మాలు చేయాలి. శివుడికి బిల్వపత్రాభిషేకం చేసి, సాయంత్రం నక్షత్రదర్శనం తర్వాత అల్పాహారం తీసుకోవాలి. ఈ విధంగా నిష్టతో ఉంటూ ఆ రాత్రంతా జాగరణ చేసి, పురాణ పఠనం చేయాలి. ఉదయం నదీస్నానమాచరించాలి. నువ్వులను దానం చేయాలి (తిలాదానం). తమ శక్తికొద్దీ పేదలకు అన్నదానం చేయాలి. అలా చేయలేనివారు కనీసం ముగ్గురు బ్రాహ్మణులకు తృప్తిగా భోజనం పెట్టిన తర్వాత,తాము భుజించాలి. ఈ కార్తీక సోమవార వ్రతం కేవలం భక్తి, సంకల్పంపైనే ఆధారపడి ఉంటాయి. పెద్దగా పూజాదికాలు నిర్వహించలేనివారు సైతం కనీసం ఉపవాసం ఉంటే కార్తీక సోమవార వ్రతం ఫలితాన్ని పొందగలరు. ఇందుకు సంబంధించి ఒక ఇతిహాసముంది. దాన్ని మీకు తెలియజేస్తాను. సావధానంగా విను" అని ఇలా చెప్పసాగాడు.కుక్క కైలాసానికి వెళ్లుట"పూర్వ కాలమున కాశ్మీర్లో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు పురోహిత వృతిని చేపట్టి తన కుటుంబాన్ని పోషించేవాడు. అతనికి లేకలేక ఒక కూతురు పుట్టింది. ఆమెకు స్వాతంత్ర నిష్టురి అని పేరు పెట్టారు. తండ్రి ఆమెకు సౌరాష్ట్రకు చెందిన మిత్రశర్మ అనే సద్బ్రాహ్మణుడికి ఇచ్చి పెళ్లి చేశాడుఏ. అయితే ఆ బ్రాహ్మణ యువకుడు నాలుగు వేదాలు, శాస్త్రాలు అభ్యసించడం వల్ల సదాచారపరుడై ఉండేవాడు. భూతదయ కలిగి ఉండేవాడు. నిత్య సత్యవాది. నిరంతరం భగవన్నామస్మరణ చేసేవాడు ఈ కారణాలతో ప్రజలంతా అతన్ని 'అపర బ్రహ్మ' అని పిలిచేవారు. ఇంతటి ఉత్తమ పురుషుడికి భార్య అయిన స్వాతంత్ర అందుకు భిన్నంగా ఉండేది. యవ్వన గర్వంతో, కన్నుమిన్నుగానక పెద్దలను దూషించేది. అత్తమామలను, భర్తను తిట్టడం, కొట్టడం, రక్కడం చేసేది. పురుషసాంగత్యంతో వ్యభిచారిణియై తన ప్రియులు తెచ్చిన తినుబండారాలు, బట్టలు, పువ్వులు, ధరించి దుష్టురాలై తిరుగ సాగింది. ఆమె తమ వంశాన్ని అప్రతిష్టపాలు చేస్తోందని అత్తమామలు ఆమెను ఇంటినుంచి వెళ్లగొట్టారు. అయితే శాంత స్వరూపుడైన ఆమె భర్త మాత్రం ఆమెను ఏవగించుకోకుండా ఆమెతో కలిసే ఉండేవాడు. చుట్టుపక్కలవారంతా ఆమెను గయ్యాళి అని ఏవగించుకుంటూకర్కశ అని పేరుపెట్టి ఎగతాళి చేసేవారు.ఇలా కొంతకాలం తర్వాత ఆమె ఒకనాటి రాత్రి తన భర్త గాఢనిద్రలో ఉండగా ఒక బండరాయితో అతని తలపై కొట్టి చంపింది. ఆ మృతదేహాన్ని అతిరహస్యంగా దొడ్డిదారిన ఊరి చివరకు తీసుకెళ్లింది. అక్కడున్న బావిలో మృతదేహాన్ని పారేసి, పైన చెత్తచెదారంతో నింపింది. తనకు ఏమీ తెలియదన్నట్లుగా ఇంటికి తిరిగి వచ్చింది. తనకికి ఎదురులేదని, అడ్డూ అదుపు ఉండదనే అహంకారం పెరిగి ఇష్టారాజ్యంగా తిరగ సాగింది. తన సౌందర్యాన్ని చూపి ఎందరినో క్రీగంటనే వశపరుచుకుంది. వారి వ్రతాలను పాడుచేసి, నానాజాతి పురుషులతో సంభోగిస్తూ వర్ణసంకరురాలైంది. అంతటితో ఆగకుండా కన్యలు, పెళ్లైన మహిళలకు దుర్బుద్దులు నేర్పి, పాడుచేసి, విటులకు వారిని అప్పగిస్తూ ధనార్జన చేయనారంభించింది.ఆ తర్వాత ఆమె యవ్వనం క్రమంగా నశించడం ఆరంభమైంది. వయసు పైపడసాగింది. చేసినపాపాలకు గురుతుగా శరీరంపై పుండ్లు ఏర్పడ్డాయి. వాటి నుంచి చీము, రక్తం కారుతూ, క్రమంగా కుష్టువ్యాధిబారిన పడింది. రోజురోజుకూ ఆమె శరీర పటుత్వం కృశించి కురూపిగా మారింది. యవ్వనంలో ఆమెకోసం వంతుల వారీగా ఎగబడే విటుల్లో ఒక్కరూ ఇప్పుడామెవైపు కన్నెత్తికూడా చూడడం లేదు. అలా కొంతకాలం ఆమె ప్రత్యక్ష నరకాన్ని చవిచూచి, పురుగులు పడి చనిపోయింది.బతికినన్ని రోజులు ఒక్క పురాణ శ్రవణమైనా చేయని పాపి కావడంతో భయంకరంగా కనిపించే యమకింకరులు ఆమెను యముని ముందు హాజరుపరిచారు. చిత్రగుప్తుడు ఆమె పాపపుణ్యాలను ఏకరవు పెట్టారు. పాపాలకు ఎర్రగా కాల్చిన ఇనుప స్తంభానికి కట్టాలని, విటులతో సుఖించినందుకు ఇనుపస్తంభాన్ని కౌగిలించుకోవాలని ఆదేశించారు. భర్తను బండరాతితో కొట్టి చంపినందుకు ఇనపగదలతో ఆమెను మోదాలని ఆదేశించారు. పతివ్రతలను వ్యభిచారిణిలుగా మార్చినందుకు సలసలా కాగే నూనెలో వేచారు. తల్లిదండ్రులు, అత్తమామలకు అపకీర్తి తెచ్చినందుకు సీసం కరిగించి నోట్లో, చెవిలో పోశారు. ఇనపకడ్డీలు కాల్చి వాతలు పెట్టారు. చివరకు కంఉబీపాకంలో వేశారు. ఆమె చేసిన పాపాల ఫలితాలను ఆమె ఒకత్తే కాకుండా, ఇటు ఏడు తరాలు, అటు ఏడు తరాలు నరక బాధలు అనుభవించసాగారు. ఆ తర్వాత ఆమె నీచజన్మలు ఎత్తుతూ, క్రిమికీటకాలుగా పుట్టి.. చివరకు పదిహేనో జన్మలో కళింగ దేశంలో ఒక కుక్కగా జన్మనెత్తింది.కుక్కజన్మలో ఆమె ఆకలికి తట్టుకోలేక ఇంటింటికీ తిరిగింది. కర్రతో కొట్టేవారు ఆమెను కొడుతుంటే.. తిట్టేవాడు తిడుతున్నారు. పిల్లలు తరుముతున్నారు. అయితే ఒక బ్రాహ్మడు కార్తీక సోమవార వ్రతమాచరించి, ఉపవాసముండి, సాయంత్రం నక్షత్ర దర్శనం చేసి, ఉపవాస విరమణ నిమిత్తం సిద్ధం చేసుకున్న అల్పాహారాన్ని అరుగుపై పెట్టి, కాళ్లూచేతులు కడుక్కునేందుకు వెళ్లాడు. అయితే ఆ కుక్క గబగబా వెళ్లి ఆ ఆహారాన్ని భుజించింది.వ్రత నిష్ఠ గరిష్ఠుడైన ఆ బ్రాహ్మడి పూజ విధానముతో జరిపెంచిన బలియన్నం కావడంకార్తీక సోమవారం నాడు కుక్క ఆకలితో రోజంతా ఉపవాసముండడం, శివపూజ పవిత్ర స్థానంలో ఆరగించడం వల్ల ఆ కుక్కకు పూర్వజన్మ విజ్ఞానం ఉద్భవించింది. వెంటనే ఆ కుక్క 'విప్రోత్తమానన్ను కాపాడుము' అని మొరపెట్టుకుంది. ఆ మాటలు బ్రాహ్మణుడికి ఆశ్చర్యాన్ని కలిగించింది. మనుష్యులెవరూ కనిపించకపోయేసరికి అంతా భ్రమ అనుకున్న ఆ విప్రుడికి మళ్లీ మాటలు వినిపించాయి. 'రక్షించు రక్షించు' అనే కేకలు వినిపించాయి. ఆ మాటలు కుక్క నుంచి వస్తున్నాయని గ్రహించిన బ్రాహ్మడు 'ఎవరు నీవు? నీ వృత్తాతమేమిటి?' అని ప్రశ్నించాడు. అంత ఆ కుక్క తన వృత్తాంతాన్ని వివరించింది. పదిహేను జన్మల క్రింద సద్బ్రాహ్మణుడి భార్యయైన తాను వ్యభిచారం చేసిన తీరు, భర్తను చంపడం, వృద్ధాప్యంలో కుష్టువ్యాధితో దినదినగండంగా బతికి, చనిపోయిన తీరును, నరకంలో అనుభవించిన శిక్షలను గురించి వివరించింది. 'ఈ రోజు మీరు కార్తీక సోమవార వ్రతం చేసి, ఇక్కడ పెట్టిన బలిఅన్నం తినడం వల్ల నాకు జ్ఞానోదయం కలిగింది. కాబట్టి ఓ విప్రోత్తమానాకు మహోపకరాంగా మీరు చేసిన కార్తీక సోమవార వ్రత ఫలమొక్కటి ఇచ్చి, నాకు మోక్షం కలిగించు' అని ప్రార్థించింది.దాంతో ఆ శునకం మీద జాలితో ఆ బ్రాహ్మణుడు తాను చేసిన కార్తీక సోమవార వ్రతాల్లో ఒక రోజు నాటి ఫలాన్ని ఆమెకు ధారబోశాడు. అలాచేసిన వెంటనే ఒక పుష్పక విమానం అక్కడకు చేరుకుంది. కుక్క తన జన్మను చాలింది, సూక్ష్మదేహంతో పుష్పకాన్ని చేరింది. అటు నుంచి శివసాన్నిధ్యాన్ని చేరుకుంది."

ఆంధ్రపత్రిక
ఎన్టీఆర్ జిల్లా 3
సోమవారం 4 నవంబరు 2024




**గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగ వర్గానికీ న్యాయం చేయాలి...**

పూర్తివార్త 4లో..

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) ;** నేడే అనగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.



# గుంతలు లేని రోడ్లే లక్ష్యం

**20 కోట్లతో పలు రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు**

**నూజివీడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తా**

**ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వము మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు ,నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. ఆదివారం చాట్రాయి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి శంకుస్థాపన చేశారు. చాట్రాయి మండలం చాట్రాయి గ్రామంలో రూ 25 లక్షలు, చనుబండ గ్రామంలో రూ 50 లక్షలతో సిసి రోడ్లకు పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. చాట్రాయి గ్రామంలో రోడ్ల మరమ్మత్తులకు రూ,30 లక్షల పనులు ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో గుంతలు లేని రోడ్డు నెట్ వర్క్ పనులను మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రొక్లైనర్ ఎక్కి గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ చేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 820 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో 76 కోట్ల రూపాయలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులన్నింటినీ సంక్రాంతి లోపు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుందాం జనవరి అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో ఎక్కడైనా గుంతలతో కూడిన రోడ్డు కనబడితే సంబంధిత అధికారులు సస్పెండ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించడం జరిగిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయల విలువైన పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో రూ,1600 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. ప్రజలపాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేశామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళికి అందించామన్నారు. రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ జాన్ మోషే, పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

తెలుగు దేశం శాశ్వత సభ్యత్వం నమోదు చేసుకున్న

# కొల్లు దంపతులు

**నా చివరి ఊపిరి వరకు తెలుగు దేశం పార్టీకే పని చేస్తా మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆదివారం మంత్రి కొల్లు రవీంద్ర,నీలిమ దంపతులుఆర్ టి సి ఛైర్మెన్ కొనకళ్ల నారా యణరావు సీనియర్ తెలుగుదేశం నాయ కులు గోపిచంద్ ఆధ్వర్యం లో మంత్రి లక్ష రూపాయల రుసుము చెల్లించి శాశ్వత సభ్యత్వం నమోదు చేసుకున్నారు. అనంత రం మీడియాతో మాట్లాడుతూ,1989 లో మొదట సభ్యత్వం తీసుకున్న దగ్గరనుండి పార్టీ కి కార్యకర్తల కట్టుబడి ఉన్నానని అన్నారు. ఒక సాధారణ కార్యకర్త నుండి క్రియ శీలకార్యకర్త గా డివిజన్ కి ఇంచార్జ్ గా జిల్లా తెలుగు యువత అధ్యక్షులు గా వివిధ హొదాల్లో పని చేశానని గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగు దేశంపార్టీ గెలుపుకు కష్టపడి పని చేశానని అన్నారు. తన నాన్న దగ్గర నుండి మామ మాజీ మంత్రి నడకుదుటి నరసింహ రావు 1990 లో పార్లమెంట్ సభ్యులు గా కైకాల సత్య నారాయణ , అంబటి బ్రాహ్మణయ్య , బొర్రా వెంకట స్వామి ఇలా ఎవరికి టికెట్ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తూ పార్టీ అడుగుజాడల్లో నడిచి ఇప్పటికీ మంత్రి స్థానంలో ఉన్నా తెలుగుదేశం కార్యకర్తనేనని అన్నారు. నేను నా ఊపిరి ఉన్నత వరకూ తెలుగు దేశం పార్టీ కి కట్టుపడి ఉంటానని మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలకు వారి అభివృద్ధికి అహర్నిశలు సేవ చేస్తూనే ఉంటానని రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సభ్యత్వ నమోదు

**కార్యక్రమంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ**



**కానూరు (బందరు మండలం) నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** తాళ్ళ పాలెం పంచాయితీలో సత్రవపాలెం గ్రామంలో 7వ రోజు టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ లో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.. వీరితోపాటు క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి రావు,గ్రామ తెలుగుదేశ అధ్యక్ష్యులు కొన కళ్ళ నాగరాజు. తదనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో 2 లక్షలు ఉన్న భీమాని ప్రస్తుతం 5లక్షలు చేయడం చాలా అభినందనీ యమని కొనియాడారు. అంతే కాకుండా కార్యకర్తలు అందరూ కూడా భీమా నమోదు చేయించు కోవాలి అని చెప్పారు. ఎవరికైనా ఆకస్మిక మరణం జరిగితే వెంటనే 10 వేలు మట్టి ఖర్చుల నిమిత్తం వెంటనే వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని అన్నారు. కార్యక్రమం లో కొక్కిలిగడ్డ జయకృష్ణ , జొన్నల బాబూరావు బొట్ల సుబ్రమణ్యం, అడ్డాల రామాంజనేయులు ,లంకె హరి,పోతురాజు, శ్రీను ,శివ తదితరులు పాల్గొన్నారు.

**జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు**

# సామినేని ఉదయభానుకు సత్కారం



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల పుట్టినరోజు సందర్భంగా ఉదయభాను దంపతులను పలువురు జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు కేకు కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అజయ్ వర్మ, 45వ డివిజన్ జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి రాంబాబు డివిజన్ అధ్యక్షులు బాదర్ల శివ, మరో డివిజన్ అధ్యక్షురాలు దేవకి,ఎంపీటీసీ తేజ, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్లోని సమస్యలతో పాటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సమస్యలు ఉదయభాను అడిగి తెలుసుకోవడం జరిగింది. రానున్న కాలంలో విజయవాడ వెస్ట్ నియోజకవర్గానికి మంచి ఇన్చార్జిని నియమించాలని,అప్పుడు మా సమస్యలు చెప్పుకోవడానికి వీలుగా ఉంటుందని, అలాగే డివిజన్లలోని సమస్యలను త్వరగా పరిష్కరించే మార్గం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయనకు వివరించడం జరిగింది. దీనిపై సామినేని సానుకూలంగా స్పందించడం జరిగింది.

# కార్యకర్తల సంక్షేమం కోసం టిడిపి కృషి

**48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ**



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక) :** కార్యకర్తల సంక్షేమం కోసం కృషిచేసే పార్టీగా తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి గుర్తింపు వుందని తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ అన్నారు. ఆదివారం 48వ డివిజన్లోని ఆంజనేయవాగుసెంటర్, తమ్మిన కనకమ్మవీధి ప్రాంతాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతు సీఎం చంద్రబాబు, ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలమేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకోసం తాము కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పాలన సాగిస్తోందన్నారు. తెలుగుదేశం నమోకు కార్యక్రమానికి ప్రజల్లో అపూర్వస్పందన కనబడుతోందని చెప్పారు. డివిజన్లో రెండు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో డివిజన్ తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, బెవర జోగేష్, ఎస్కె. సుభాని, పిల్లా వెంకన్న,రాళ్లపూడి మాధవ, ఎస్కె.నూర్మి, లొల్లా కరుణాకర్, పొన్నాడ రాము, నెర్జి రామారావు, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, గూడేల రాంబాబు, బంక జనార్ధన్, నెర్జి పోలయ్య, ఇలిపిళ్ల లక్ష్మి, దాసరి నాగమణి, బొంత సీత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్**



**మైలవరం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో 60 శాతంగా ఉన్న బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మైలవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూబీసీలు అన్నింటా అణచివేతకు గురవుతున్నారని బీసీల ఐక్యత కోసం, రాజ్యాధికారం కోసం అన్ని జిల్లాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీలలో 140 కులాలు ఉన్నాయని కానీ ఎవరికీ సరైన గుర్తింపు లేదన్నారు. బీసీలను రాజకీయంగా చైతన్యవంతులు చేసేందుకు ఈనెల 10వ తేదీన శ్రీశైలంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షునిగా మైలవరానికి చెందిన తమ్మిశెట్టి రాము, ఉపాధ్యక్షునిగా తోకల సత్యనారాయణలను నియమించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో అంతర ప్రాంగణ యోగసన పోటీలు




**నూజివీడు నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) ;** నూజివీడు ట్రిపుల్ ఐటి యోగశాల నందు ఆర్.జి.యు.కె.టి అంతర్ ప్రాంగణ యోగాసన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్ యోగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను నూజివీడు సంచాలకులు రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్ర కుమార్ ప్రారంభించగా పరిపాలనాధికారి డా. లక్ష్మణ్ పాల్గొన్నారు. డిసెంబర్ 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు యూనివర్సిటీ, భువనేశ్వర్ నందు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల యోగాసన పోటీలలో పాల్గొనే టీమ్ ఈవెంట్ (ఆరుగురు), వ్యక్తిగత (ఒకరు), రిథమిక్ (ఒకరు), ఆర్టిస్టిక్ (ఒకరు), మహిళా మరియు పురుషుల (9ం9 =మొత్తం 18 మంది) ఆర్.జి.యు.కె.టి జట్లను ఈ పోటీలలో ఎంపిక చేశారు. మహిళల మరియు పురుషులలో కేటగిరి మొత్తం నాలుగు విభాగాలలో నూజివీడు యోగశాల విద్యార్థులే విజయం సాధించి అన్ని స్థానాలను కైవసం చేసుకొని తమ సత్తా చాటారు. ఆల్ ఇండియా పోటీలకు ఇప్పటి వరకు విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు అందరూ నూజివీడు ట్రిపుల్ ఐటీ యోగశాల విద్యార్థులే కావడం ఒక రికార్డ్. జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల యోగాసన పోటీలలో ఇరు జట్లు పతకాలు సాధించి ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ కి ఎంపిక అవ్వాలని సంచాలకులు ఆకాంక్షించారు. విజేతలను లక్ష్మణ్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ శంషాద్ బేగం తదితరులు అభినందించారు. యోగ శిక్షకుడు సత్య శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో స్థానమే లక్ష్యంగా ఇప్పటి నుండి శిక్షణ జరుగుతుంది అని, యోగా విద్యార్థులు అకడమిక్స్ తో పాటు యోగాసన పోటీలలో అద్భుతంగా రాణిస్తున్నారు అని ఇది విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా రాజమహేంద్రవరం శాప్ యోగా కోచ్ నాగేంద్రన్ వ్యవహరించారు. ఒంగోలు, శ్రీకాకుళం యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏ ఐ యు నేషనల్స్ కి మొత్తం 18, %ూ+ఖీ×% నేషనల్స్ కి 11 స్థానాలకి నూజివీడు ట్రిపుల్ ఐటి యోగశాల విద్యార్థులు ఎంపిక అవ్వడంతో ఈ విద్యా సంవత్సరం నేషనల్స్ లో మొత్తం 29 స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తూ సరికొత్త రికార్డు నెలకొల్పారు.

# సుజనా నాయకత్వంను బలపరుస్తాం

**వాల్మీకీ సేవాసంఘం అధ్యక్షులు నరసింహారావు**



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) నాయకత్వాన్ని బలపరుస్తామని విజయవాడ వాల్మీకి (బోయ) సేవా సంఘం అధ్యక్షులు బరిగె నరసింహారావు అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే దిశగా రాజకీయ పార్టీలు కృషి చేయాలని భీమన వారి పేట మహర్షి వాల్మీకి భవన్ లో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విజయవాడ వాల్మీకి (బోయ) సేవా సంఘం అధ్యక్షులు బరిగె నర్సింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వాల్మీకి (బోయ) సేవా సంఘం ఉపాధ్యక్షులు ఎం కృష్ణమూర్తి, సెక్రటరీ సిహెచ్ సాంబశివరావు, కోశాధికారి సిహెచ్ వి వరప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బరిగె నర్సింహారావు మాట్లాడుతూ వాల్మీకుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరికు వాల్మీకుల సామాజిక వర్గం తరపున మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే భారతీయ జనతా పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకుల సామాజిక వర్గం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యువత నేత లంక లితీష్ జన్మదిన వేడుకలు



**మైలవరం, నవంబర్ 3:(ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితిష్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం జి కొండూరు మండలం కుంటముక్కల హరిజనవాడలో నాయకులు అభిమానులు లితీష్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికలాంగుడైన గొడవర్తి అజరయ్యకు లితీష్ తన సొంత నిధులతో ట్రై సైకిల్ ను స్థానిక నాయకులతో కలిసి అజరయ్యకు. అందజేశారు. సేవాభావంతో ముందుకు వెళ్తున్న లితీష్ ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ శ్రీనివాసరావు ,నల్లమోతు రవీంద్ర, సందిపాము సాయి, కొప్పుల మల్లికార్జున, సాల్మన్ ,తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ డ్రైవింగు స్కూలు సందర్శించిన లోక్ సత్తా జయప్రకాశ



**విజయవాడ, నవంబర్ 3 :(ఆంధ్రపత్రిక):** లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ అంపాపురంలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ స్కూలును ఆదివారం ఉదయం సందర్శించారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 399 మందికి సుమారు రూ.30 లక్షల ఆర్థికసాయం అందచేసేందుకు విజయవాడ విచ్చేసిన డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అంపాపురంలోని మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చి సెంటరులోని ఆరు వరసల ట్రాక్, యంత్ర విడిభాగాలు, డిజిటల్ తరగతిగది, సిమ్యులేటర్లను ఆసక్తిగా తిలకించి ఇక్కడి మౌలిక వసతులపట్ల హర్షం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు, కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా, ఉపాధ్యక్షులు కె.వి.ఎస్. చలపతిరావు, కె. సత్యనారాయణ రాజు, ప్రధానకార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్ తదితరులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ వెంట ఉన్నారు.

# గత ప్రభుత్వ హయంలో తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగ వర్గానికి న్యాయం చేయాలి

- ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కానికి ప్రభుత్వంచొరవచూపాలి..
- కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించి, 12వ పి.ఆర్.సి కమిషనర్‌ని నియమించాలి




**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వెంటనే ఐఆర్ ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినందున, నిర్ణీత కాల పరిమితితో పి.ఆర్.సి. నివేదిక సమర్పించేందుకు వీలుగా వెంటనే 12వ పిఆర్సి కమిషనర్ ని నియమించాలని కోరారు. గత ప్రభుత్వ హయంలో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారని, ప్రధానంగా 11వ రివర్సు పిఆర్సి ద్వారా గతంలో సంపాదించుకున్న రాయితీలు కూడా కోల్పోయామని, ఉద్యోగులు కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఉద్యోగ వర్గమంతా ఎన్నో ఆశలు ప్రభుత్వంపై పెట్టుకున్నారని, ఉద్యోగుల ఆశలకు అనుగుణంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని, సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఏపీ జెఎసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, స్టేట్ అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, రాష్ట్ర కోశాధికారి కనపర్తి సంగీతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం విజయవాడ రెవెన్యూ భవన్ లో జరిగిన ఏపీ జెఎసి అమరావతి స్టేట్ సెక్రటేరియట్ సమావేశం స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదర రావు మాట్లాడుతూ.... నేడు రాష్ట్రంలో ఉద్యోగులు కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినందున, ఈ కూటమి ప్రభుత్వం పై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచి, దసరా/ దీపావళి లాంటి పెద్ద పండగలు కూడా దాటిపో యినందున, ప్రభుత్వం నుండి ఉద్యోగులకు సంబంధించిన అం శాలపై ముఖ్యమంత్రి స్పందన ఎప్పుడు ఉంటుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అయితే, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు/పెన్షన్లు 1 వ తేదీన చెల్లిస్తూ, ఉద్యోగుల మనోభావాలు, ఆత్మాభిమానాన్ని కాపాడుతున్నందుకు ముందుగా ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే తీవ్ర ఆందోళన చెందుతున్న ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్ళాల్సిన భాధ్యత నాయకులుగా మా మీద ఉన్నందున, ఇటీవల ముఖ్యమంత్రి గారి కార్యాలయ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఐఏఎస్‌నీ కలిసి, ప్రధానమైన షుమారు 18 అంశాలను వారికి సవివరంగా వివరించి, ప్రతి అంశముపై లిఖిత పూర్వకంగా ఏపీ జేఏసీ అమరావతి పక్షాన లేఖలు కూడా అందజేయడం జరిగింది. అందులో ప్రధానంగా.....గత దశాబ్దాలుగా వస్తున్న సంప్ర దాయానికి, పద్ధతికి గత ప్రభుత్వం గండి కొట్టి, కనీసం ఎన్నికల ముందైనా ఐఆర్ ప్రకటించకుండా సాధారణ ఎన్నికలకు వెళ్ళినం దున, ఇప్పటికే 15 మాసాల కాలాన్ని ఉద్యోగులు కోల్పోయినందున మరియుఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు తక్షణమే మధ్యంతర భృతి (ఐ ఆర్) ప్రకటించి, 12వ పిఆర్సి కమీషనర్‌ను నియమించాలని కోరారు.

**పెన్షనర్ల సమస్యలు**

2014–19 లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో సంపాదించుకున్న అడిషనల్ కౌంటమ్ ఆఫ్ పెన్షన్ ను గత ప్రభుత్వం కోత వేసి 11వ రివర్స్ పీ ఆర్ సి లో తగ్గించినందున, ఈ ప్రభుత్వం తిరిగి పాత స్లాబులను పునరుద్ధరించి రాష్ట్రంలో ఉన్న షుమారు నాలుగు లక్షల మంది పెన్షనర్లకు న్యాయం జరిగేలా చూసి వృద్ధులను ఆదుకోవాలని కోరారు..

**ఉద్యోగుల హెల్త్ కార్డులు (ఇ హెచ్ యస్ కార్డు)**

గత పది సంవ్సరాలుగా పూర్తి జబ్బుతో పని చేయకుండా పోయిన ఉద్యోగుల,పెన్షనర్ల హెల్త్ కార్డులు తిరిగి పనిచేశాలా తగు చర్యలు తీసుకోవాలని, ఇ హెచ్ యస్ స్కీమ్ కోసం ప్రతినెలా మా జీతాల్లో /పెన్షన్లో డబ్బులు రికవరీ చేసుకోని కూడా ఎవరికీ ఉపయోగకరంగా ఈహెల్తు స్కీమ్ లేనందున, తక్షణ చర్యలు చేపట్టి ఈ స్కీమ్ ప్రధాన ఉద్దేశ్యమైన "క్యాస్ లెస్ ట్రీట్ మెంటు" ప్రతి ఉద్యోగి /పెన్షనర్ కు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగినులు తో సమానంగా చైల్డ్ కేర్ లీవ్ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్న 6 నెలల చైల్డ్ కేర్ లీవ్ కేంద్రప్రభుత్వ ఉద్యోగినులుతో సమానంగా 2 సంవత్సరాలకు పెంచాలి.

**కాంట్రాక్ట్ ఉద్యోగుల – ఔట్ సోర్సింగు ఉద్యోగులు సమస్యలు**

గత ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి, కేవలం కొంతమందిని ప్రధానంగా ఆరోగ్య శాఖ మరియు మరి కొన్ని శాఖలలో వారిని 2023 – ఆక్ట్ 30 ప్రకారం క్రమబద్ధీకరణ చేశారని, విద్యా మరియు ఇతర శాఖల్లో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులను నేటికీ కనుబద్ధీకరించ లేదని, కనుక మిగిలిపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్న సుమారు లక్ష మంది ఔట్ సోర్సింగు ఉద్యోగులు ఆప్కాస్ కార్పొరేషన్ ద్వారా జీతాలు పొందు తున్నారు. ఇంకా ఆప్కాస్ లో లేకుండా సుమారు లక్షమంది ఉద్యోగులు కాంట్రాక్టుల ద్వారా జీతాలు పొందుతూ మోసమోతున్నారు. కావున వీరందరికీ ఉద్యోగబద్రత కల్పించేలా చర్యలు తీసుకొని రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు సమనంగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులందరికీ సమానపనికి సమానవేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ఈ చిరు ఉద్యోగులకు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని చిరు ఉద్యోగులను ఆధుకోవాలని విజ్ఞప్తి చేసారు.

**ఉద్యోగులు/పెన్షనర్లుకు చెల్లించాల్సిన బకాయిలు**

అంతే కాకుండా ఉద్యోగులకు 11 వ పిఆర్సీ బకాయిలతో పాటు, 2018 జులై నుంచి డిఏ అరియర్సు ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించాల్సి ఉంది. అంతేకాకుండా ఇప్పటివరకు పదవీ విరమణ చేసిన తర్వాత వచ్చే బెనిఫిట్స్ కూడా సకాలంలో రావడంలేదు. అలాగే ఉద్యోగులు అవసరాల కోసం దాచున్న జీపీఎఫ్ డబ్బులు కూడా గత ప్రభుత్వం వాడుకుని ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. అదేవిధంగా 2022 నుండి ఉద్యోగులకు బకాయిలు ఉన్న ఎన్ క్యాష్మెంట్ ఆఫ్ ఎరండ్ లీవ్, మరియు సరెండర్ లీవులు, ముఖ్యంగా 24గంటలు పనిచేసే పోలీస్ సోదరులకు పెండింగ్లో ఉన్న సరండర్ లీవులు మంజూరు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉద్యోగుల సమస్యలపై గౌః ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని న్యాయం చేయాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని బొప్పరాజు, దామోదరరావు, ఫణిపేర్రాజు,కనపర్తి సంగీతరావు లు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ కమిటిలో ఉన్న 21 కార్యవర్గ సభ్యులు అసోసియేట్ చైర్మన్ టి.వి ఫణి పేర్రాజు కొఆపరేటివ్ ) ట్రెజరర్ కనపర్తి సంగీత రావు( పంచాయితీ రాజ్ ఇంజినీర్స్), కో చైర్మన్ లు పి.వి.రమణ (హెడ్ మాస్టర్స్), జనకుల శ్రీనివాసరావు (పోలీస్ అధికారులు) పి.ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి (రిటైర్డ్ ఎంప్లాయీస్ ) జి.శివానంద రెడ్డి స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ ) సంసాని శ్రీనివాసరావు (ఏపి డ్రైవర్స్ అసోసియేషన్) ఎస్ మల్లేశ్వర రావు ( ఏపి క్లాస్ అసోసియేషన్) మరియు వివిధ డిపార్టు మెంట్లకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు విశ్రాంత ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు మరియు ఏపిరెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ తో పాటు ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ పారె లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి తోపాటు కాంట్రాక్టు – ఔట్ సోర్సింగు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.సుమన్,అల్లం సురేష్,క్యాపటల్ సిటీ అధ్యక్ష,కార్యదర్శులు దుర్గారావు,శంకరరావు హాజరయ్యారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడవ

# సర్వ సభ సమావేశం



**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) ;** ది 02.11.2024న హొటల్ కింగ్స్ క్రూస్ విజయవాడ నందు నిర్వహించడం జరిగినది, దీనికి ముఖ్య అతిధిగా శేషచలం చీఫ్ జనరల్ మేనేజర్ ఆంధ్రప్రదేశ్ హాజరైనారు, స్పెషల్ గెస్టులుగా అల్ ఇండియా ప్రెసిడెంట్ టైటసుమ్, అల్ ఇండియా జనరల్ సెక్రటరీ రామ్ న్యూ ఢిల్లీ మహేశ్వర రావు సేవా అడ్వైసర్, రాజకుమార్ అల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, బి. లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రవి కుమార్ బుంగ, వై రవీంద్రనాథ్ యల్. శ్రీను, కృష్ణా జిల్లా, పి.రాజు పి.జి.యం. రాజమాండ్రి, యమ్. రత్న బాబు రత్నాకర్ కృష్ణా జిల్లా, హరి బాబు, సర్కిల్ ఆఫీస్, పోతురాజు కృష్ణా జిల్లా, బి. రవికుమార్, కృష్ణా జిల్లా విశిష్ట అధితులుగా హాజరైనారు. అంతే కాకుండా బిఎస్ఎన్ఎల్ యూనియన్ మరియు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్సులు, ఉమామహేశ్వర రావు, సత్యనారాయణ, రమాదేవి, అంజయ్య నాగేంద్ర బాబుహాజరైన్నారు. ఈ సమావేశంలో హేమచంద్ర కుమార్ రాష్ట్ర అధ్యక్షులుగా మద్దాల ప్రసాద్ బాబు రాష్ట్ర కార్యదర్శిగా, వెంకట రమణయ్య రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీగా మరియు కొంతమందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులగా ఎన్నుకోవడం జరిగింది వీరు ఇప్పటినుండీ మూడు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు. ఇ సమావేశానికి హాజరైన సేవా సభ్యులకు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు అందరికి పేరుపేరునా ధన్యవాదములు మరి ముఖ్యంగా ఈ సమావేశానికి ఆతిద్యం ఇచ్చిన కృష్ణా జిల్లా కమిటీ సభ్యులు చిట్టీ ప్రేమ్ కుమార్ జిల్లా కార్యదర్శి, కుమార్ పి శ్రీనివాసరావు, బి వీరేష్, కోటేశ్వరరావు, సునీల్ కుమార్ మరి ఇ కార్యక్రమానికి వాక్యత అయినా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల శిబిరంపై పోలీసుల దాడి



**తిరువూరు నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** తిరువూరు పోలీసు స్టేషన్ పరిధిలో చింతలపాడు గ్రామ శివరులోని ఎస్సై–2 వి. వెంకటరావు, సిబ్బంది ముందుగా వచ్చిన సమాచారం మేరకు ఆదివారం కోడిపందాల శిబిరంపై మెరుపుదాడి జరిపి నలుగురు వ్యక్తులనుమరియు ఒక కోడి పుంజు. ఒక కోడి కత్తి మరియు 7,810 డబ్బులు 4 బైకులును పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. ఈ సందర్భంగా ఎస్సై –2 వి. వెంకట్రావు మాట్లాడుతూ కోడి పందాలు పేకాట లాంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### లారీ ఓనర్స్ ఫౌండేషన్

# చెక్కులు అందించిన లోక్ సత్తా జె.పి



**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) ;** సంపద సృష్టి చేయాల్సిన ప్రభుత్వాలు సమాజ ఉమ్మడి అవసరాలను పట్టించు కోకుండా ప్రజలను ఉచితపథ కాలపై ఆధారపడే బిచ్చగాళ్లగా మారుస్తున్నాయని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం విజయవాడలోని కృష్ణా జిల్లా లారీ యాజమానుల సంఘం హాలులో ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 399 మంది విద్యార్థులు, వృద్ధులు, వితంతువులు, రోగులకు సుమారు రూ. 30 లక్షల ఆర్థికసాయాన్ని అందచేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా ఏటా రోడ్డు ప్రమాదాల్లో లక్షా 80 వేల మంది వరకు మృతి చెందుతూ సంపదపరంగా పది లక్షల కోట్ల నష్టం వాటిల్లుతోందని, మూడు శాతం జీడీపీ రహదారి ప్రమాదాల పరిహారానికి తరలిపోతోందన్నారు. ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య మాట్లాడుతూ రవాణారంగానికి జిల్లా లారీ యాజమానులసంఘం విస్తృతసేవలు అందిస్తోందన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రావి గోపాలరావు అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు సభను నిర్వహించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శానంపూడి సుబ్రహ్మమణ్యం, కార్యదర్శి తాతినేని రవికుమార్, కోశాధికారి అనుమకొండ హరివెంకట సురేష్, సహాయ కార్యదర్శి వత్సవాయి కృష్ణంరాజు, లారీ ఓనర్స్ స్టోర్స్ అధ్యక్షులు కోనేరు వెంకట రమేష్, జిల్లా లారీ ఓనర్ల సంఘం అధ్యక్షులు నాగుమోతు రాజా, ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు పి.ఎస్.వి. ప్రసాదరావు పాల్గొన్నారు.

## కోడి కత్తుల తయారీ కేంద్రాలపై పోలీసుల మెరుపు దాడులు

### 1120 కోడి కత్తులు స్వాధీనం, 17 మందిపై కేసులు నమోదు



**మైలవరం, నవంబర్ 3: (ఆంధ్రపత్రిక):** మైలవరం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో కోడి కత్తుల తయారీ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహిం చారు. సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరిం చుకొని మైలవరం సబ్ డివిజన్ పరిధిలో కోడిపం దాలు విస్తృతంగా కొనసాగటం ఆనవాయితీగా వస్తుంది. దీనికి చెక్ పెట్టేందుకు మైలవరం సబ్ డివిజన్ ఏసిపి వై ప్రసాదరావు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జి కొండూరు, మైలవరం, ఏ కొండూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట, తిరువూరు, గంపలగూడెం మండలాలలో కోడి కత్తులు తయారు చేసే కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 17 మంది వ్యక్తుల నుండి 1120 కోడి కత్తులను సీజ్ చేసి 16 కేసులను నమోదు చేసినట్లు మైలవరం సబ్ డివిజన్ ఏసిపి ప్రసాదరావు ఆదివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 17 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి నుండి 1120 కోడి కత్తులను, వాటిని తయారు చేసే రెండు యంత్రాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఏసిపి ప్రసాదరావు తెలియజేశారు. కాగా ఈ దాడులలో పాల్గొన్న మైలవరం తిరువూరు సిఐలను ఎస్ఐలను సిపి రాజశేఖర్ బాబు అభినందించినట్లు ప్రసాదరావు తెలిపారు.

# ఆందోళన అవసరం లేదు

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరుస్తారని నమ్మకం ఉంది కావున రేపు జరగబోయే 4, 18 తేదీలలో ధర్నాలో వీఆర్ఏలు ఎవరు పాల్గొనకూడదని పిలుపునిస్తున్నాం – వి.అర్.ఏ సంఘం రాష్ట్ర అధ్యకులు అంజి




**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమక్షంలో వీఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యకుడు అంజి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సి.ఐ.టియు అనుబంధంగా గత ప్రభుత్వంలో అనేక ధర్నాలు ఉద్యమాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వం విఆర్ఎలకు ఏం న్యాయం చేయలేదని ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ కర్నూల్ జిల్లాలో వీఆర్ఏ సమస్యలపై ముఖాముఖి కార్యక్రమం ప్రస్తుత మంత్రివర్యులు నారా లోకేష్ చేత నిర్వహించడం జరిగింది. వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోపు పరిష్కారం చేస్తామని నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన సంవత్సరం గడువులోపు వీఆర్వేలకు పేస్కేల్, నామిని, ప్రమోషన్లు, వాచ్మెన్ అటెండర్, జీప్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, స్వీపర్ పోస్టులను భర్తీ చేస్తానని నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదరిగా మాట ఇచ్చి మాట తప్పటువంటి ప్రభుత్వం మాది కాదు అని వందలాది మంది సమక్షంలో నారా లోకేష్ మాట ఇవ్వడం జరిగింది. నారా లోకేష్ ఇచ్చినటువంటి విధంగానే మంత్రి నారా లోకేష్ గారి టీమ్ వీఆర్ఏ సంఘం రాష్ట్ర నాయకత్వానికి ఫోన్ ద్వారా వీఆర్ఏ ఫైల్ ని ఫాలోఅప్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం వీఆర్ఎలకు సానుకూలంగా ఉంది దయచేసి వీఆర్ఏలు ఎవరు కూడా ఆందోళన అవసరం లేదని ప్రభుత్వానికి తెలుసని అన్నారు. కానీ కొంతమంది ప్రభుత్వంనికి వ్యతిరేకంగా ధర్నాలు చేసి వీఆర్ఎల జీవితాలను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర అధ్యక్షుడు సమాచారం తెలియకుండా రాష్ట్ర ముఖ్య నాయకత్వానికి సమాచారం ఇవ్వకుండా కొంతమంది వ్యక్తిగత స్వార్థపూరితమైనటువంటి పబ్లిసిటీ కోసం వీఆర్ఏలకు మంచి జరుగుతున్నటువంటి సమయంలో ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తి కాకముందే ధర్నా ను చేద్దామని పిలుపునివ్వడం వ్యతిరేకిస్తున్నాం. కార్మికుల పక్షాన నిలబడినటువంటి సి.ఐ.టి.యు విరుద్ధంగా కొంతమంది వీఆర్ఏల భవిష్యత్తు పై ఆలోచన చేయకుండా తొందరపాటు నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడిపించాలని చూస్తున్నాడు వారిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీని అమలు చేస్తారని నమ్మకం ఉంది అన్నారు. కావున రేపు 4 తేదీ, 18వ తేదీ జరుగు కార్యక్రమాల్లో ఎవరు కూడా పాల్గొనకూడదని రాష్ట్ర అధ్యకులు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో రాష్ట్ర నాయకత్వం అంజనేయులు, రమేష్, లక్ష్మణ్, వినాయకుడు, కోదండ, వాసు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ..

# ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ అవుట్ పేషెంట్ వైద్య విభాగం ప్రారంభం



**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** వైద్య రంగంలో 36 సంవత్సరాల అనుభవం కలిగిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, విజయవాడలో మూడు శాఖలు, గుంటూరు, ఒంగోలులో రెండు శాఖలు మరియు ఏలూరు బ్రాంచ్‌తో కలిపి 925 పడకల సామర్థ్యం, 2800 మంది సిబ్బంది, 200 మంది నిష్ణాతులైన స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులతో సేవలు అందిస్తోంది. అంతేకాకుండా, 26 అవుట్ రీచ్ సెంటర్లను నిర్వహిస్తూ, అత్యున్నత నాణ్యతా ప్రమాణాల సంస్థ ఎన్.ఎ.బి.హెచ్. నిర్దేశించిన వైద్య ప్రమాణాలను పాటించి, కోస్టల్ కారిడార్ వైద్య పటంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ, రాజధాని అమరావతి ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు తాడేపల్లి సర్వీసు రోడ్డు వద్ద అవుట్ పేషెంట్ వైద్య విభాగాన్ని ప్రారంభించామన్నారు. ఈ సెంటర్‌లో ఫార్మసీ, లేబొరేటరీ, ఎక్స్ రే, ఈసీజీ, ఎకో కార్డియోగ్రామ్, ట్రెడ్ మిల్ టెస్ట్, అల్ట్రాసౌండ్ స్కానింగ్, టెలి మెడిసిన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా, 5జీ టెక్నాలజీతో కూడిన ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్ ద్వారా అత్యవసర వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో అన్ని రకాల మాస్టర్ హెల్త్ చెకప్‌లు, స్పెషలిస్ట్ కన్సల్టేషన్‌లు, ఇంటి వద్ద నుండే ల్యాబ్ శాంపిల్ సేకరణ, ఇంటివద్దకే మందులు అందించే సదుపా యాలు కలవు. ప్రతి మంగళవారం ఉచితంగా వైద్య నిపుణుల కన్సల్టేషన్ కూడా అందుబాటులో ఉంటుందని డాక్టర్. రమేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ మద్దిపాటి సీతా రామమోహనరావు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి, గ్రూప్ బిజినెస్ హెడ్ డాక్టర్ వై. కార్తీక్ చౌదరి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నాదెళ్ల గిరిబాబు, యూనిట్ హెడ్స్ డాక్టర్ కారుపాటి సుదర్శన్, డాక్టర్ సుమ, డాక్టర్ నితిన్, ఇతర వైద్యులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

### 26న కేంద్ర ప్రభుత్వానికి

# హెచ్చరిక అర్జీలు

### రైతు, కార్మిక సంఘాల పిలుపు

**విజయవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక);** బిజెపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అర్జీలతో కూడిన హెచ్చరికలు జారీ చేయాలని కేంద్ర రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం రైతు, కార్మిక కేంద్ర సంఘాల రాష్ట్ర నాయకుల స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ తన విధానాల్ని మార్చుకోలేదని మండి పడ్డారు. రైతుల డిమాండ్లు పరిష్కారం చేయట్లేదని, ఏడాది ఉద్యమం నిర్వహించినప్పటికీ మార్పు రాలేదన్నారు. వ్యవసాయ రంగంలో రైతుల ఎదుర్కొంటున్న అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు, వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు రుణమాఫీ చట్టం చేయాలని కోరారు. విత్తన చట్టం తీసుకురావాలన్నారు. గిరిజనులకు నష్టదాయకమైన అటవీ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పాడి పరిశ్రమల రంగంలో పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కంపెనీలను డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక రంగంలో కార్మికుల హక్కులను చట్టాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. 42 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకువచ్చారని విమర్శించారు. వ్యవసాయ రంగంలో కూడా కార్పొరేట్లకు అనుకూలంగా మూడు నల్ల చట్టాలను తీసుకువస్తే, రైతులు పోరాట ఫలితంగా పార్లమెంట్ లో రద్దు చేయించగలిగామని గుర్తు చేశారు. ఆంధ్రుల హక్కైనా విశాఖ ఉక్కుని ప్రైవేటీకరించకుండా ప్రభుత్వ రంగంలో ఉంచాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఈ నెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో అధికారులను కలిసి రైతుల, కార్మికుల డిమాండ్లతో కూడిన అర్జీలతో సమస్యలు పరిష్కరించాలని హెచ్చరికలు జారీ చేయాలని జాతీయస్థాయి రైతు, కార్మిక సంఘాల నిర్ణయించాయని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ రంగాల వారి కార్మికులందరు, పెద్ద ఎత్తున పాల్గొని, అర్జీలతో కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు యు.ఉమామహేశ్వరరావు, ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, రైతు సంఘాల రాష్ట్ర నాయకులు వై. కేశవరావు, జి. ఈశ్వర్, పి. జమలయ్య, మరీదు ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## కోడి కత్తులు తయారు చేసే ముఠా అరెస్ట్



**తిరువూరు నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) ;** తిరువూరు, విస్సన్నపేట,ఎ. కొండూరు పరిసర ప్రాంతాలలోని కోడి కత్తులు తయారు చేసే ముఠాను ఆదివారం అరెస్ట్ చేసిన పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, 544 కోడి కత్తులు, కోడి కత్తులు తయారు చేసే మిషన్ స్వాధీనం ఈ దాడిలో తిరువూరుసీఐ కె.గిరిబాబు పాల్గొన్న ఎస్సైలు కేవిజీవి సత్యనారాయణ, రామకృష్ణ, చల్లా కృష్ణ పాల్గొన్నారు

ఆంధ్రపత్రిక
5
# గుంటూరు జిల్లా
సోమవారం 4 నవంబరు 2024

## బల్లికురవలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**బల్లికురవ నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామ పరిధిలోని గంగమ్మ ఆలయంలో ఆదివారం పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. తల్లికి మొక్కుబడులు చెల్లించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయ పూజారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గంగమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు.

## విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదవాలి



**సంతమాగులూరు నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని గ్రంథాలయ శాఖ నందు మొదటి ఆదివారం సందర్భంగా చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆ శాఖ కార్యదర్శి పాలకులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువును ఇష్టంగా చదవాలని, చదువు కోవటం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ సండే స్కూల్ డే ఘనంగా ర్యాలీ

**దొనకొండ,** దొనకొండలో ప్రపంచ బాలికల దినోత్సవం సండే స్కూల్ డే గా జరుపుకోవటం జరుగుతుంది. ఇందులో భాగంగా దొనకొండలో ఏబీఎన్ చర్చి వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయా చర్చిలో సండే స్కూల్ యొక్క ప్రాముఖ్యత వివరించారు. దొనకొండ లో ఏబీఎం చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ ప్రభుదాస్ మరియు సంఘ కమిటీ స్టాండింగ్ కమిటీ మరియు సండే స్కూల్ సూపర్డెంట్ ఎం మరియమ్మ ఆధ్వర్యంలో బేతల్ పురం నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఏబీఎం చర్చ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా చర్చిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సండే స్కూల్ యొక్క ప్రాముఖ్యత వివరించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుడు నడవవలసిన త్రోవను ఆర్కి నేర్పిస్తే పెద్దవారైనా దాని నుండి తొలగిపోవడంతో బైబిల్ వాక్యము ఆధారంగా మంచిని పంచేవారిగా మేలులు చేసేవారిగా బాలుడు మంచి నడవడిక మాట తీరు పెద్దలు దేవుడు యందు భయభక్తులు కలిగి ఉండటం చిన్నతనం నుంచి అలవర్చుకోవాలని మంచి వాక్కులను మంచి పాటలను నేర్పిస్తూ బైబిల్ సారాంశం వారికి






వివరిస్తూ కీడు తలుపెట్టకుండా మేలు చేసేవారిగా ఉండాలని బోధించే వారిగా ఉండేదే సండే స్కూల్ అంటూ మిగిలిన రోజుల్లో స్కూల్లో విద్యాబుద్ధిని బోధిస్తుంటే సండే స్కూల్ సండే రోజు ఆ యొక్క చర్చిలలో దైవ వాక్యమును చిన్న పిల్లలకు నేర్పిస్తూ భక్తిశ్రద్ధలతో నడుచుకునేలాగున నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ సూపర్డెంట్ మరియమ్మ, మేరీబా, జి.సరిత, ప్రశాంతి, ఆనంద్ నవీన్, సువర్ణ మరియు సంఘస్తులు సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

### ఎస్సై వేణుగోపాల్



**రాజుపాలెం, నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదా రులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని రాజుపాలెం ఎస్సై వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ డ్రైవింగ్ అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా పొంది ఉండాలని అన్నారు. అదేవిధంగా మైనర్ యువత వాహనాలు నడపటం ప్రభుత్వ నీబంధనలుకు విరుద్ధమని అట్టి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు. వాహనదారులు వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా పొంది ఉండాలని సూచించారు. ఆటో ,జీబు, టాటా మ్యాజిక్ , సంబంధిత వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తే అట్టి వాహనాలపై కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. ప్రజారక్షణలో భాగంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత గ్రామాల్లో రాత్రి సమయంలో ఉన్నతాధికారుల అనుమతి మేరకు పోలీస్ పెట్రోలింగ్, బీట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కార్తీక వన సమారాధన మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ





**తెనాలి నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** తెనాలి షరాఫ్ బజారులోని శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన ఋషి స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఉదయం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా శ్రీ పద్మశాలి బహుత్తమ సంఘం తెనాలి వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవానికి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘీయులు మాట్లాడుతూ నవంబర్ 17వ తారీఖు ఆదివారం తెనాలిలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురం నందు శ్రీ పద్మ శాలీయ కార్తీకమాస వన సమారాధన మహోత్సవం జరుపుకోవడం జరుగుతుందని.

శ్రీ మార్కండేయ మహా యజ్ఞం, ఏక రుద్రాభిషేకం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరుగుతాయని తెలిపారు. దీనికి సంఘీయులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్యలో వైన్ షాప్ ఏర్పాటును నిరసిస్తూ మహిళలు ధర్నా



**దాచేపల్లి, నవంబరు 3(ఆంధ్రపత్రిక) :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలంలోని కేసానుపల్లి రైల్వే ట్రాక్ సమీపంలో నూతన వైన్ షాపు ఏర్పాటు చేయడంతో సమీపంలోని గ్రామస్తులు వైన్ షాప్ ఏర్పాటు నిరసిస్తూ శనివారం రాత్రి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబాలు ఉండే మధ్య మద్యం షాపు ఏంటని ప్రశ్నించారు. వైన్ షాప్ సమీపంలో స్కూలు ఉందని నిత్యం స్కూల్ విద్యార్థులు స్కూల్ కి రాకపోకలు జరుగుతూ ఉంటాయని వీటి సమీపంలో మద్యం షాపు ఎలా ఏర్పాటు చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు .కొందరు ఇళ్లల్లో మహిళలు ఒంటరిగా ఉంటున్నామని మద్యం షాపు లో మద్యం సేవించిన వారి వలన అనేక సమస్యలు ఎదురవుతాయని దయచేసి ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తీసివేయాలని డిమాండ్ చేశారు. తీసివేయకపోతే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు.వైన్ షాపు ను వ్యతిరేకిస్తూ మహిళలు ఒక్కసారిగా రోడ్డు పైకి వచ్చి నిరసన తెలపడంతో షాపు నిర్వాహకులు పునరాలోచన లో పడ్డారు.

## పట్టభద్రుల ఓటు హక్కు నమోదు చేసుకోండి




**దాచేపల్లి, నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** త్వరలో జరగనున్న కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల కోసం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పట్టభద్రులు తమ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని యూటీఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆదివారం దాచేపల్లి పట్టణం లోని యూటీఎఫ్ కార్యాలయంలో ఓటు నమోదు నిబంధనలు వివరించారు.ఈ నెల 6వ తేదీ ఓటు నమోదు కు చివరి తేదీ అని పేర్కొన్నారు.2021 సంవత్సరానికి ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు నమోదు కు అర్హులు అని తెలిపారు.పూర్తి చేసిన ఫారం -18 ను కు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, సాధారణ ఓటు గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి ధృవీకరణ చేసి ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ను అంటించి తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు.అంతేగాకుండా ఆన్ లైన్ లో కూడా ఓటు నమోదు కు దరఖాస్తు చేసుకోవచ్చునని నాగేశ్వరరావు తెలిపారు.ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా గల యూటీఎఫ్ మండల శాఖ కార్యాలయాల్లో ఆన్ లైన్ లో ఓటు నమోదు ప్రక్రియ జరుగుతుందని ఓటు నమోదు కు అయా మండలాల్లో యూటీఎఫ్ బాధ్యులను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

## వైభవంగా రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం



**తెనాలి నవంబర్ 3(ఆంధ్ర పత్రిక):** స్థానిక శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వైకుంటపురంలో కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు .తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజ నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మండపము నందు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాన్ని అర్చకులు రత్నాకరం సత్యనారాయణ గౌతమ్ , అలహరి రవికుమార్ ఆధ్వర్యంలో అర్చక బృందం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా ఆలయంలో కార్తీకమాసం ను పురస్కరించుకుని సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యదేవుని వ్రతాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్తీక్ మాసంలో వచ్చే ఐదు ఆదివారాలు వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు కే సాయిబాబు, ఈ.వో అనుపమ, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**తెనాలి నవంబర్ 3(ఆంధ్ర పత్రిక):** ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన రెయిన్బో రోటరీ క్లబ్ తెనాలి వారి ఆధ్వర్యంలో కొల్లిపర మండలం అత్తోట, యాదవ పాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాల నుండి ప్రజలు ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు నిర్వహిం చుకున్నారు. యాదవ పాలెం ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రజలు తండోపతండాలుగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ వైద్య శిబిరంలో గుంటూరు ఒమేగా హాస్పిటల్ వారిచే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ మరియు రొమ్ములో గడ్డలు ఉన్నవారికి ఆధునిక పద్ధతుల ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తెనాలి డాక్టర్ లతాస్ దయాబెటిక్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ పరీక్షలు మరియు దయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఈదర శ్రీనివాసరావు,దేవయ్య, జనం మురళీకృష్ణ తదితరులు కలిసి ఓ వికలాంగుడు వీల్ చైర్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ క్లబ్ రిలేషన్ జోనల్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్, గుత్తా వెంకటరత్నం, నల్లూరి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకట సుబ్బారావు, కొల్లి రాజేంద్రప్రసాద్ ,మల్లాది అర్జున్ చంద్రమౌళి ఒమేగా హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనిదేన గ్రామంలో కరపత్రం ఆవిష్కరణ మండల అధ్యక్షుడు కందుకూరి పేతురు




**బల్లికురవ నవంబర్ (ఆంధ్రపత్రిక) :** మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని సామాజిక ఉద్యమాల పితామహుడు, మందకృష్ణ మాదిగ మాదిగల చిరకాల లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ సాధించి మొట్టమొదటిసారిగా ప్రకాశం జిల్లాకి విచేయుచున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం కొణిదేన గ్రామం ఎస్సీ కాలనీ నందు బాపట్ల జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దుడ్డు వందనం మాదిగ ముఖ్యఅతిథిగా కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది, అదేవిధంగా ఈ కార్యక్రమంలో బల్లికురవ మండల అధ్యక్షులు కందుకూరి పేతురు మాదిగ మాట్లాడుతూ.. నవంబర్ 11 ఒంగోలులో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీస్, ఎంఎస్పి నాయకులకు ,గ్రామస్తులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండి బాబురావు మాదిగ, మంద వీరయ్య మాదిగ, జనరాజుపల్లి పెద్ద దేవదాసు మాదిగ, జనరాజు పల్లి మరియదాసు మాదిగ, బండి అబ్రహాము మాదిగ, బండి చిన్న నాగేశ్వరరావు మాదిగ, జనరాజు పల్లి రవి మాదిగ, పల్లె పోగు పున్నారావు మాదిగ, బెంజిమెన్, బండి రమేష్ ,గెల్ల హరిబాబు, సుబ్బయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## త్వరలోనే వైద్యశాల నిర్మిస్తాం

### - డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ

### - ఒంటరిగా రిలే దీక్ష చేపట్టిన రాంబాబు



**వేటపాలెం, నవంబర్ 3 (ఆంధ్ర పత్రిక):** పందిళ్ళపల్లి గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ వైద్య శాల పునర్నిర్మాణం కొరకు ఏఎంసీ చైర్మన్ చెరుకూరి రాంబాబు ఒంటరిగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన విషయం అందరికీ విధితమే. ఐతే ఆదివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని రిలే నిరాహార దీక్ష చేపట్టిన రాంబాబును పరామర్శించి, త్వరలోనే ఆసుపత్రి నిర్మాణానికి నిధులు విడుదలవుతాయని దీక్ష విరమించాలని విరమించుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేడు పందిళ్ళపల్లికి రావడం జరిగిందని, త్వరితగతిన నూతన ఆసుపత్రి నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పందిళ్ళపల్లి వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆదిత్య, 104 కోఆర్డినేటర్ డాక్టర్ బి వీరబ్రహ్మం, స్టాఫ్ నర్స్ కే చామంతి హెచ్ సి ఓ వి నరసింహారావు హెచ్ ఎస్ కె పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

### మంగళగిరి పట్టణంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేసిన టీడీపీ నాయకులు



**మంగళగిరి నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) ;** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం టీడీపీ నాయకులు స్వయంగా లబ్ధిదా రుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 29వ వార్డుకు చెందిన కమ్మెల పాములుకు రూ. లక్షా 80 వేలు, బ్యాంకు కాలనీకి చెందిన తోలేటి విజయభాస్కర్‌కు రూ 84, 928 వేలు, 12వ వార్డుకు చెందిన బత్తుల రాణికి రూ 67, 646 వేలు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి వేణుగోపాల కృష్ణ శ్రేష్ఠి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లకి సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేయడంతో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నిరుపేద ప్రజలు సీఎం సహాయ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు అధ్యక్షులు బైరుబోయిన శివశంకర్, గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్ వలి, నియోజకవర్గ జనసేన మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సుభాని, పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమీరా, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగయ్య, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి అనురాగ్, వల్లభనేని భార్గవ్, ఒక్కలగడ్డ కిషోర్ కుమార్, గొల్లపూడి సాయి, కాకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 5వ తేదీ హైందవ శంఖారావం

# బహిరంగ సభ సన్నాహక సమావేశం



**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** జనవరి 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రకటించింది. దీనికి సంబంధించి సన్నాహక సమావేశం ఆదివారం గుంటూరు టీజేపీఎస్ కళాశాల నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ విజయాదిత్య, జిల్లా కన్వీనర్ వంగా జనార్ధన్ రెడ్డి, మాధవరెడ్డి, గోపికృష్ణ వివిధ క్షేత్రాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే లోగా దేవాలయాల నిర్వహణలో చేయాల్సిన సంస్కరణల గురించిన డిమాండ్ కై జనవరి 5, 2025 తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. దేవాలయాలలో దేవాలయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులు తొలగించాలి అని దేవాలయాలన్నింట పూజా ప్రసాద కైంకర్య సేవలను అత్యంత భక్తిశ్రద్ధలతో నాణ్యతతో నిర్వహించేలా చూడాలి దీని ఉల్లంఘనకు పాల్పడితే దోషులను కఠినంగా శిక్షించాలి ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కూడా హిందువులు మాత్రమే ఉండాలి. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో రాజకీయ పార్టీలతో ప్రమేయం లేని హిందూ దైవ భక్తులు మాత్రమే ఉండాలి. దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారుచేసిన నమూనా విధివిధానాలను అమలు చేయాలి. దేవాలయాల పరిసరాలలోని



దుకాణాలు అన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలి. దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అన్యాక్రాంతం అయిన ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలి. హిందూ సమాజంపై హిందూ ఆలయాలపై ఉన్మాదంతో కుట్రపూరితంగా దాడులు చేస్తున్న విదర్మీయులు విద్రోహులను ప్రభుత్వాలు గుర్తించి అత్యంత కఠినంగా శిక్షించాలి. హిందూ దేవాలయాల భూముల్లో అన్యమతస్తుల ద్వారా అక్రమంగా నిర్మింపబడ్డ కట్టడాలన్నీ వెంటనే తొలగించాలి. దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి మరియు సేవలకు మాత్రమే ఉపయోగించాలి ప్రభుత్వ ప్రజాపాలనా కార్యాలకు వినియోగించరాదు అనే డిమాండ్ లతో కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో 434వ రక్తదానం



**అద్దంకి నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** రోటరీ ఆధ్వర్యంలో రక్తదానమును నిర్వహించారు రక్తహీనత సమస్యతో బాధపడుతున్న కటారపు ప్రసన్న కు అత్యవసరంగా పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో బాధిత కుటుంబ సభ్యులు రోటరీ క్లబ్ సెక్రటరీ మురళీ సుధాకరరావుని సంప్రదించారు దీనిపై స్పందించిన మురళీ సుధాకరరావు వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వినుకొండ శివ చంద్ర కుమార్‌ను రక్తదానానికి ప్రోత్సహించి రక్తాన్ని అందజేయించారు ఈ సందర్భంగా ఏజిపి యర్ర మోతు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలు అపోహాలు వీడి రక్తహీనతతో బాధపడుతున్న వారికి రక్త దానం చేయడం చాలా ఆరోగ్యకరమని అన్నారు రోగులు అత్యవసర సమయములో రక్తం అందక అనేకమంది మరణిస్తున్నారని అన్నారు అందుచేత ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం చాలా మంచిది అని అన్నారు రక్తదానం వంటి సేవా కార్యక్రమాలపై అవగాహన పెంచుతూ ఇప్పటివరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 434 రక్తదానాలు పూర్తి చేసిన మురళీ సుధాకరరావు సేవలను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ వై రమేష్ బాబు మురళి సుధాకర్ రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# జనసేన వీర మహిళ సైకిల్ యాత్ర



**సంతమాగులూరు నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** జనసేన వీర మహిళ రాజేశ్వరి పవన్ కళ్యాణ్ ను కలుసుకోవాలని సైకిల్ యాత్ర చేసుకుంటూ మండల సమీపంలోని పాత మాగులూరు గ్రామంలోకి వచ్చారు.కర్నూలు జిల్లా ఆదోని మండలానికి చెందిన జనసేన వీర మహిళ రాజేశ్వరి పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానంతో ఆదోని నుండి మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ 487 కి.మీ వరకు సైకిల్ యాత్ర చేపడుతూ ఈరోజు అద్దంకి నియోజకవర్గం పాత మాలూరు గ్రామానికి చేరుకున్నారు. పాత మాగులూరు గ్రామ జనసైనికులు ఘనంగా స్వాగతం పలికి వీర మహిళలకు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర గ్రామ వార్డు, సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్

**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వ సేవలను ఇంటి ఇంటికి అందించాలనే ప్రభుత్వ లక్ష్యాల కి అనుగుణంగా ప్రతి నెల మొదటి రోజున ప్రతి ఒక్క పేదవాడి ఇంటికి వెళ్లి వారికి అందవలసిన పెన్షన్ లను ఎటువంటి అవినీతికి తావులేకుండా ఎంతో నిబద్ధతతో అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులైన గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులపై దాడులు చేయడం చాలా దురదృష్టకరం అని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖండించింది. లక్ష్యాలను నిర్దేశించి తెల్లవారు ఝామునే ఉదయం 5 గంటలకే పెన్షన్స్ అందించాలని ఆదేశించు అధికారులు వారిపై దాడులు జరిగితే కనీసం పరామర్శించక పోవడం, వారి తరపున నిలబడి నిందితులను శిక్షించే చర్యలు తీసుకోక పోవడం చాలా దురదృష్టకరమన్నారు. పెన్షన్ లకు సంబంధించిన సర్వర్ పనిచేయకపోవడం కు కూడా బాధ్యత గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులదే అన్నట్లు ఉంది. పెన్షన్ పంపిణీకి సంబంధించి ప్రతి లబ్దిదారులు యొక్క ఆధార్ కు లింక్ అయినా సర్వర్ పనిచేయక పోవడం వలన ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు.



సర్వర్ పనిచేయడం లేదు, ప్రభుత్వం తగు సత్వర చర్యలు తీసుకుంటుంది అని మొర పెట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం వలన పెన్షన్ల పంపిణీకి ఉద్యోగుల దే బాధ్యత అన్నట్లు లబ్దిదారులు అనేక రకాల మాటలు అనడం, దాడులు చేయడం జరిగింది. నవంబరు 1 వ తారీఖున కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 10 వ వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ నాగార్జునుడు పై జల్లి గణేష్, గాడిదల స్వామీజీ అనే వారు పెన్షన్ లు ఇవ్వడం లేదని నిందిస్తూ భౌతిక దాడికి దిగడం జరిగింది. దీనిపై బాధితుడు అయిన నేపా నాగార్జునుడు పోలీసు వారికి పిర్యాదు చేయడం జరిగింది. %ఖీ×=% నమోదు ఆలస్యం కి గల కారణాలు తెలియరాలేదు. ఇటువంటి ఘటనలపై సత్వరమే స్పందించి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , కార్పొరేషన్ కమిషనర్ వారు సంబంధిత నిందితులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాక ఉద్యోగుల రక్షణకు చర్యలు తీసుకోవలసిందిగా భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఈ సందర్భంగా గ్రామ,వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు డా.బి.ఆర్.ఆర్ కిషోర్, విప్పర్తి నిఖిల్ కృష్ణ, భార్గవ్ సుతేజ్, భవనం వెంకట్రామిరెడ్డి పిల్లి హరీష్, తాతాజీరావు మొదలైన రాష్ట్ర నాయకులు కోరారుం

# గుండ్లకమ్మ నదిలో దూకిన యువకుడు దాట్ల దుర్గాప్రసాద్ మృతదేహం లభ్యం



**అద్దంకి నవంబరు 3 (ఆంధ్రపత్రిక) :** శనివారం రాత్రి పట్టణములోని తిమ్మయపాలెం బ్రిడ్జిపై నుండి గుండ్లకమ్మ నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న దుర్గాప్రసాద్ పట్టణములోని గరటయ్య కాలనీకి చెందిన యువకుడు దాట్ల దుర్గాప్రసాద్ మృతదేహాన్ని ఆదివారం వెలికి తీసిన పోలీసులు పట్టణ సీఐ పీ కృష్ణయ్య ఎస్సై ఖాదర్ భాష ఆధ్వర్యంలో యువకుడు మృతదేహం కోసం గజ ఈతగాళ్లతో గుండ్లకమ్మ నదిని జల్లెడ పట్టగా ఆదివారం దుర్గాప్రసాద్ మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సీఐ పీ కృష్ణయ్య తెలిపారు కేసు నమోదు చేసి పంచనామా కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అని తెలిపారు దీంతో మృతుడు తండ్రి స్వగ్రామము కొరిశపాడు అంబేద్కర్ నగర్ లో, మృతుడు నివసించే గరటయ్య కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై ఎం.పి.డి.వో అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాము

**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం, ఎంపీడీవో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి, సచివాలయం ఉద్యోగులను రోడ్డు మీద తిరిగే పనికిమాలిన వారు అని తక్కువ చేసి మాట్లాడడం, ఊరికినే సున్నా మార్కులు వచ్చిన వారికి గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చారు అని యావత్ రాష్ట్రంలో ఉన్న లక్ష ముప్పై వేల సచివాలయ ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినేలా మాట్లాడిన ఎం.పి.డివో మీద ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి వర్యులు ఉద్యోగులతో సమన్వయంతో మెలగాలని ఎన్నిసార్లు చెప్పినా ఇటువంటి వారికి అధికారం ఉందని అహంకారం తో ఉద్యోగులను ఇష్టం వచ్చినట్టు చులకన చేసి తక్కువ మర్క్స్ తో ఉద్యోగాలు ఇచ్చేసేరని ఎస్సి ఎస్టీ బిసి వర్గాల ఉద్యోగులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఈ ప్రభుత్వంలో ఉద్యోగులపట్ల వ్యతిరేఖ ధోరణి ఏర్పడేలా చేస్తున్న ఎంపి.డి.వో మీద డిప్యూటీ సి.యం పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని లేదంటే సచివాలయ ఉద్యోగులు అందరూ ఇటువంటి సంఘటనలు ఖండిస్తూ నిరసన తెలియజేస్తామని ఇలాంటివి మారలా పునరావృతం కాకుండా చూడాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర నాయకులు బి.ఆర్.ఆర్ కిషోర్, విప్పర్తి నిఖిల్ కృష్ణ, భార్గవ్ సుతేజ్, భవనం వెంకట్రామిరెడ్డి, పిల్లి హరీష్, తాతాజీరావు మొదలైన రాష్ట్ర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

## ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** ఆదివారం రాహుల్ గాంధీనగర్ లో మజీద్ ఏ షమీం ప్రారంభోత్సవానికి గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తను ఎల్లప్పుడూ ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మసీద్ ఏర్పాటుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలలోనే ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తూ చంద్రన్న మద్రాస నవీన విద్య పథకం ప్రవేశపెట్టి 555 మంది ఉర్దూ విద్యా వాలంటరీలు నియమించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని రాష్ట్రవ్యాప్తంగా 185 మదరసాలలో ప్రతి మద్రాసాకి ముగ్గురు వాలంటరీలను నియమించి వారికి 30000 రూపాయలు జీతం అందించనున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయనుందని ఇదేవిధంగా కూటమి ప్రభుత్వం మైనార్టీలకు మరెన్నో పథకాల ద్వారా మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ అంటూ చెడు మార్గంలో వెళ్తున్న యువతను సరైన మార్గంలో పెట్టేందుకు పెట్టేందుకు మత పెద్దలు వారానికి లేదా పది రోజులకు ఒకసారి క్యాంపు ల నిర్వహించి వారికి మంచి మాటలు బోధించి యువతను సరిగా మార్గంలో పెట్టేందుకు కృషి చేయాలని కోరారు. తను కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికి ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా రహమతుల్లా సాబ్, ముజాహిద్, హఫీజ్ అబ్దుల్ ఖాదీర్ సాబ్, హఫీజ్ అబ్దుల్ గఫార్ సాబ్, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా దూరవిద్య పరీక్షలు

## దూరవిద్య డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర్లు వెల్లడి ఆదివారం పలు పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న దూరవిద్య పరీక్షలు పగడ్బందీగా జరుగుతున్నాయని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు వెల్లడించారు. అక్టోబర్ 27వ తేదీ నుంచి దూరవిద్య కేంద్రం పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా 114 కేంద్రాల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల లో ప్రత్యేక పరిశీలకులను నియమించామని, స్క్వాడ్ బృందాలు, రీజనల్ కోఆర్డినేటర్ ల ద్వారా పగడ్బందీగా, సజావుగా పరీక్షలు నిర్వహించే లా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఆయా పరీక్షా కేంద్రాలను తనికి చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే డైరెక్టర్ గా తాను తాడికొండలోని బిఎస్ ఎస్ బి కళాశాల, యునివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రబల లక్ష్మీ నారాయణ మెమోరియల్ డిగ్రీ కళాశాల లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. అక్కడ విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించానని, గ్యాలరీలో విద్యార్థుల పేర్లు బుక్ లెట్ లో ముద్రించిన పేర్లు పరిశీలించినట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు అక్కడ ఏర్పాటుచేసిన సౌకర్యాలు, మౌలిక వసతులపై పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ పరీక్ష కేంద్రాలలో డిగ్రీ రెండు, నాలుగవ సెమిస్టర్ ల పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరీక్షలు రాసే విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అక్రమంగా గోవులు తరలిస్తే చట్ట ప్రకారం

# కఠిన చర్యలు

గోవులను సురక్షితంగా నరసింహస్వామి వారి గోశాలకు తరలింపు

విధులలో ఉన్న హోంగార్డు బుజ్జికి అభినందనలు

సమర్ధవంతంగా విధులు నిర్వహించిన హోంగార్డ్ బుజ్జి.

మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్



**మంగళగిరి నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** తెల్లవారుజామున హైవే పైన గోవులను ఎలాంటి సంరక్షణ చర్యలు చేపట్టకుండా వాటిని ఇబ్బంది పెట్టే విధంగా వాహనంలో తరలిస్తుండగా అదుపులోనికి తీసుకొని వాటిని సంరక్షణ నిమిత్తం మంగళగిరి పట్టణానికి చెందిన నరసింహ స్వామి ఆలయ గోశాలకు తరలించడం జరిగింది. దీనికి ఆలయ కమిటీ గోశాల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రూరల్ ఎస్సై వెంకట్. నైట్ డ్యూటీ చేసిన, విధి నిర్వహణలో ఈ చట్ట విరుద్ధ కార్యకలాపానికి నివారణలో భాగంగా తన డ్యూటీ నిర్వహించిన హోంగార్డ్ బుజ్జికి అభినందనలు. వాటిని తరలించే క్రమంలో కొందరు ప్రజానీకం లేదా కొందరు మన సహోదరులు వాటిని గమనించి వాటి పరిశీల నిమిత్తం కొన్ని అభియోగాలు చేయడం జరిగింది. గోవులు తరలించే విషయంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నాం. ఎలాంటి సందేహాలు లేదు. దీనిపై ఎలాంటి వివాదాలు గానీ ఎవరు కూడా ఎలాంటి భావాజాలతో వివాదాస్పదమైన వ్యాఖ్యలతో ఒకరికొకరు ఉండరాదని మనవి చేసుకోవడమైనది .నాకు ఈ సంఘటనపై ఉదయం నుంచి పలువురు వివరణ కోరుతున్నందున విధి నిర్వహణలో పలు అంశాలు మరియు ముఖ్య విధులు హాజరవుతున్నందువలన అందరికీ ఒక్కొక్కరిగా సమాధానాలు చెప్పలేక ఈ విధంగా తెలియజేయడమైనది. దయచేసి అందరూ సహకరించగలరని కోరుతున్నాను

# విలక్షణ గ్రంథరాజము "మేఘదూతము

## తిరుప్పావై చిరుత డాక్టర్ కోగంటి శ్రీ రంగనాయకి




**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** ప్రఖ్యాత రచయిత కొమాండూరు శ్రీరామ చంద్రాచార్యుల వారసత్వాన్ని ఉనికిపుచ్చుకున్న రంగనాథాచార్యులు మహాకవి కాళిదాసు సంస్కృత మూలం మేఘదూతము ను ఆంధ్రాను వాదముతో గ్రంథస్తం చేసి సఫలీకృతులవటం అభినందనీయమని తిరుప్పావై చిరుతగా ప్రసిద్ధిగాంచిన ప్రఖ్యాత ప్రవచనకర్త డాక్టర్ కోగంటి శ్రీ రంగనాయకి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ పద్మావతి కళ్యాణ వేదికపై శ్రీ కొమాండూరు రామచంద్రాచార్యులు, శ్రీ కొమాండూరు రంగనాథ చార్యులు ఆంధ్రానువాదం చేసిన "మేఘదూతము" గ్రంథావిష్కరణ సభ పలువురు కవులు, రచయితలు, పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆచార్య బేతవోలు రామబ్రహ్మం శిష్యునిగా రంగనాథ చార్యులు వాస్తు, జ్యోతిష్యాల తో పాటు సాహిత్యం పరంగా కాళిదాసు విరచిత మేఘ దూతము గ్రంధాన్ని ఆంధ్రనువాదం చేసి సాహిత్యం పై తను పట్టును నిలబెట్టుకున్నారని చెప్పారు. 1813 లోనే ఆంగ్ల రచయిత హెచ్ హెచ్ విల్సన్ మేఘదూతాన్ని సంస్కృతం నుండి ఆంగ్లంలోనికి అనువదించారని కొనియాడారు. అమరావతి పబ్లికేషన్స్ వల్లూరి శివప్రసాద్ గ్రంధావిష్కరణ గావించారు. సభకు ద్వి భాష రచయిత, కవి డాక్టర్ కోగంటి విజయబాబు స్వాగతం పలుకుగా కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, డాక్టర్ వి నాగ రాజ్య లక్ష్మి, కే కృష్ణమాచార్యులు, శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకాని సెయింట్ జోసఫ్స్ హైస్కూలులో క్రీడ పోటీలు




**గుంటూరు : నవంబర్ 03 (ఆంధ్రపత్రిక) :** స్తానిక సెయింట్ జోసఫ్స్ హైస్కూలు (సి.బి.యస్.సి) పాఠశాల యందు జిల్లాస్థాయి వాలీబాల్, ఖో-ఖో మరియు అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 20 పాఠశాలలనుండి 500లకు పైగా క్రీడాకారులు వివిధ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయి ఏషియన్ ఫసిఫిక్ ఫవర్ లిఫ్టింగ్ చాంపియన్, బంగారు పతక గ్రహీత బొలినేని చంద్రిక మరియు జి.వి. శివప్రసాద్ ముఖ్య అధిదులుగా పాల్గొన్నారు. వీరు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,, పాఠ్యపుస్తకాలతో పాటు విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ క్రీడా స్ఫూర్తిని నింపారు. ఈ పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై రాత్రి 8గంటల వరకు జరిగాయి. పోటీల అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ రెవ, సిస్టర్ రెజీనా మేరీ మరియు ప్రధానోపాధ్యాయురాలు రెవ. సిస్టర్ సంధ్యారాణి గార్ల చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. అందరూ క్రీడాకారులను అభినందించారు.

# ఉద్యోగం తొలగింపు సరైనదే..

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలిస్తే జి.వెంకట నాగ మారుతి అనే మహిళ 2012లో దివ్యాంగురాలి కోటా కింద స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం) పోస్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తనకు 70 శాతం వినికిడి సమ స్య ఉన్నట్టు ధ్రువీకరణ పత్రం సమర్పించారు. ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం పి. నాగులవరం జిల్లా పరిషత్ హైస్కూలులో ఉద్యోగంలో చేరారు. అయితే, ఆమె సమర్పించిన ధ్రువీకరణ పత్రం నకిలీదని తేలడంతో 2015 మార్చి 16న ఆమెను సర్వీసు నుంచి తొలగించారు. దీంతో నాగమారుతి ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రైబ్యునల్ (ఏపీఏటీ)ని ఆశ్రయించారు. ఆమెను సర్వీసు నుంచి తొలగిస్తూ డీఈవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన ఏపీఏటీ.. సర్వీసును డిశ్చార్జ్ చేసే స్వేచ్ఛను ఇస్తూ 2017 అక్టోబరు 27వ తేదీన ఆదేశాలు జారీచేసింది. ఈ తీర్పును నాగమారుతి హైకోర్టులో సవాలు చేయగా, తాజాగా విచారణ జరిపిన జస్టిస్ రవినాథ్ తిల్హారీ, జస్టిస్ ఎన్.విజయ్‌తో కూడిన ధర్మాసనం పిటిషనరు వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. దివ్యాం గుల కోటా కిందకు రానని తెలిసి కూడా నకిలీ ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం పొందారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెను సర్వీసు నుంచి తొలగిస్తూ డీఈవో ఇచ్చిన ఉత్తర్వుల్లో ట్రైబ్యునల్ జోక్యం చేసుకోకుండా ఉండాల్సిందని అభిప్రాయపడింది. డీఈవో ఉత్తర్వులను సమర్థించడంతోపాటు ఖర్చుల కింద లక్ష రూపాయలు చెల్లించా లని ఆదేశించింది.

# అన్ని విధాలుగా అండగా ఉంటాం



(మొదటిపేజీ తరువాయి)

హోం మంత్రి అనిత పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు చిన్నారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని, చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. "చిన్న పిల్లకు అన్యాయం జరిగింది. తాగిన మత్తులో తల్లికి, చెల్లికి తేడా తెలియదా? పండుగ అని ఇంటికి వస్తే ఆదుకునే చిన్నారిని ఇలా చేశారు. తొలుత చిన్నారి కనిపించడం లేదని 100కు ఫోన్ వచ్చింది. స్పందించిన పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. కానీ చిన్నారిని మాత్రం ప్రాణాలతో రక్షించలేక పోయారు. ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి మూడు నెలల వ్యవధిలో నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేస్తాం" అని హోంమంత్రి అనిత తెలిపారు. 'ఇలాంటి సమయంలో బుద్ధి ఉన్నవారు ఎవరూ రాజకీయం చేయరు. ఇటీవల పుంగనూరులో కూడా డబ్బుల విషయంలో చిన్నారిని చంపేశారు. చిన్న పిల్లల మరణాలను రాజకీ యంగా వాడుకునే రాబందులు ఉన్నారు. గత ఐదేళ్లలో ప్రతి 8 గంటలకు ఒక దాడి జరిగింది. దిశ చట్టం యాప్ ఉంటే ఇలాంటివి జరగవని వైకాపా నేతలు అంటున్నారు. మేము మహిళా యాప్ వృద్ధిలోకి తెచ్చాం' అని హోం మంత్రి తెలిపారు. తిరుపతి జిల్లాలో మూడున్నరేళ్ల చిన్నారిని అత్యాచారం చేసి, హతమార్చిన ఓ కామంధుడు మృతదేహాన్ని పూడ్చి పెట్టిన సంగతి తెలిసిందే. శుక్రవారం జరిగిన ఈ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# 11 నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ముగుస్తుంది. నవంబర్ 11 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలను కనీసం 10 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి వైసీపీ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఇప్పుడు ప్రవేశపెట్టలేమని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# దీపం పథకం కొందరికేనా?

(మొదటిపేజీ తరువాయి)

పథకంపై ప్రతిపక్ష వైసీపీ పార్టీ విమర్శలు ఎక్కుపెట్టింది. చంద్రబాబు ఇట ీవల దీపం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం.. ఏపీలోని పేద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించనుంది. అయితే, చంద్రబాబు ప్రభుత్వం ఈ స్కీం ద్వారా పేద మహిళలను మోసం చేస్తోందని వైసీపీ పార్టీ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేసింది. ఉచిత సిలిండర్ పేరిట అరకొరగా లబ్దిదారులను కూటమి సర్కార్ ఎంపిక చేసిందని వైసీపీ దుయ్యబట్టింది. దాదాపు అరకోటి మందిని ఈ పథకానికి దూరం చేసిందని ఆరోపించింది. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. చంద్రబాబు చెప్పేవన్నీ 'గ్యాస్' కబుర్లేనని విమర్శించింది. ఏడాదికి 3 సిలిండర్లు ఇవ్వడానికి రూ.4వేల కోట్లు అవసరమైతే.. ప్రభుత్వం కేవలం రూ.2,684.75 కోట్లు ఇస్తే ఎలా 3 సిలిండర్లు ఇస్తారని ఫైర్ అయ్యింది.

# ఎపికి మరో తుపాను!

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. గత నెలలో బంగాళాఖాతంలో వరుసగా అల్పపీడనాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. వీటి ప్రభావం ఏపీలోని ఉత్తరాంధ్రతోపాటు ఒడిసా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లోని తీర ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఏపీలో విజయవాడ నగరం బుడమేరు పొంగడంతో సగం నగరం మునిగిపోయింది. ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. వరద వల్ల నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం నష్టపరిహారం కూడా అందజేసింది. తాజాగా ఆదివారం పల్నాడు, గుంటూరు కృష్ణా, ఏలూరు, విశాఖపట్నం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయిన వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతోపాటు కోనసీమ, కాకినాడ ప్రాంతాలు ప్రభావితమవుతాయని, రాయలసీమలో మోస్తరు వానలు పడతాయని తెలిపింది. రెండువారాల్లో ఏర్పడబోయే అల్పపీడన ప్రభావం తుపానుగా మారే అవకాశం ఉందని, దీనివల్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వరదవల్ల విజయవాడ నగరం ఎలా అయితే మునిగిపోయిందో అటువంటివి తిరిగి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో ఏపీ ప్రభుత్వం ఎప్పుడు వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా వెంటనే నష్టపోయినవారిని ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసింది. మత్స్యకారులకు అవసరమైన అన్నిరకాల సహాయక చర్యలకు ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిసింది. అల్పపీడనం ఏర్పడటానికి రెండువారాల సమయం ఉండటంతో ఈలోగా అన్నిరకాల సహాయక చర్యలకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి విపత్తునైనా తట్టుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే తెలంగాణలో కూడా కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడా ఆదివారం తేలికపాటి జల్లులు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

# కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూసివేత..

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ తలుపులను మూసివేశారు. మళ్లీ ఈ ఆలయ తలుపులు ఆర్నెల తర్వాతే తెరచుకోనున్నాయి. ఈ ఆరు మాసాలు ఆలయం పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది. అప్పటి వరకూ భక్తులు ఉఖిమఠ్ లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలే బాబా ఆరాధన, దర్శనం చేసుకోవచ్చు.. దేశంలోని ప్రసిద్ధిచెందిన ఛార్‌ధామ్ ఆలయాలు శీతాకాలం ప్రారంభం కావడంతో మూతపడుతున్నాయి. నిన్న (శనివారం) ఛార్‌ధామ్ ఆలయాల్లో ఒకటైన గంగోత్రి ధామ్ ఆలయ తలుపులను మూసివేయగా, నేడు (ఆదివారం ) ఉదయం కేదార్ నాథ్ ఆలయ తలుపులను ఆలయ అధికారులు మూసివేశారు. వీటితోపాటు యమునోత్రి ఆలయ తలుపులను కూడా నేటి (ఆదివారం) మధ్యాహ్నం 12.05 గంటలకు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఛార్‌ధామ్ యాత్రలో ఒకటైన బద్రీనాథ్ ఆలయం కూడా మూసివేయనున్నారు. బ్రదీనాథ్ ఆలయంలో శ్రీ మహావిష్ణువు కొలువై ఉన్నాడు. ఈ ఆలయంలో శీతాకాలంలో పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది. అందుకే బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల (నవంబర్) 17వ తేదీ రాత్రి 9.07 గంటలకు మూసివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. చార్ ధామ్ యాత్ర చివరి దశలో ఉంది. ఈ యాత్ర ఈ ఏడాది మే 10వ తేదిన ప్రారంభమైంది. నవంబర్ 1 (శుక్రవారం)వ తేదిన సుమారు 15 లక్షలమంది భక్తులు గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాలను సందర్శించుకున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఇక, భక్తులు దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఈ జ్యోతిర్లింగాలను సందర్శించడమే కాకుండా ప్రత్యేక పూజలు కూడా చేశారు. మళ్లీ వేసవిలోనే ఈ ఆలయాల తలుపులు తెరచుకోనున్నట్లు ఆలయ అధికారులు వివరించారు.

# తిరుమలలో రద్దీ..రద్దీ..



**తిరుమల, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని నివాసమైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. పర్వదినాల సందర్భంగా, వరుసగా మూడు రోజులు సెలవులు రావడం మూలంగా తిరుమల కొండ భక్తులతో కిట కిట లాడింది. సర్వదర్శనానికి 24.గంటలకు పైగా సమయం పడుతుంది. కాగా గదుల కోసం భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గదులు కేటాయించే కేంద్రాలైన, సి ఆర్ ఓ కార్యాలయము, ఎంబీసీ కార్యాలయము, పద్మావతి విచారణ కార్యాలయము వద్ద భక్తులు గదుల కోసం బారులు తీరారు. గదులు ఖాళీ అయిన వెను వెంటనే టిటిడి సిబ్బంది భక్తులకు గదులను కేటాయిస్తున్నారు. తరిగొండ అన్నప్రసాదం భవనంలో భక్తుల రద్దీ అధికమైంది. అన్న ప్రసాద భవనంలోని 4 హాళ్లలో భక్తులకు అన్నదానం నిరంతరంగా సాగే ఏర్పాట్లను టిటిడి చేపట్టింది. శ్రీవారి ప్రసాదమైన లడ్డు కౌంటర్లలో లడ్డులకోసం అన్ని క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఇదిలా ఉండగా శ్రీవారిని దర్శించుకున్న భక్తులు తిరుగు ప్రయాణంలో తిరుమల నుంచి తిరుపతికి వెళ్లేందుకు బస్సులో సీట్ల కోసం ఇబ్బంది పడ్డారు. తగినన్ని బస్సులు రాకపోవటంతో భక్తులు అవస్థలు పడ్డారు. తిరుమలలోని రోడ్లన్నీ భక్తుల వాహనాల పార్కింగ్ తో నిండిపోయాయి. ఇందువల్ల రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ కంట్రోల్ చేయడంలో నానా తంటా లు పడ్డారు. ఆదివారం నాడు తిరుమలలో బ్రహ్మోత్సవాలు కంటే అధిక రద్దీ ఏర్పడింది. టీటీడీ యంత్రాంగం చర్యలు కొని కొంతమేరకు భక్తులను ఇబ్బందులకు గురికాకుండా చేశారు.

# బాలకృష్ణపురం గ్రామంలో టిడిపి సభ్యత్వం



**పాలసముద్రం,నవంబరు 3 (ఆంధ్రపత్రిక):** మన జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వి.ఎమ్ థామస్ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి చిట్టిబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆముదాల పుత్తూరు ఇ.ప్రభాకర్ నాయుడు ఆదేశాల మేరకు మరియు బూత్ కన్వీనర్ కోదండ నాయుడు ఆదేశాల మేరకు జీ.డి.నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం బాలకృష్ణపురం పంచాయితీ బాలకృష్ణపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని నిర్వహిస్తున్న బాలకృష్ణపురం పంచాయితీ ప్రధాన కార్యదర్శి మగిదాస్ మరియు సుమన్, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ట్రంప్‌తో సంబంధాన్ని వెల్లడించకుండా ఉండాలన్నది నిబంధన. ఈ సొమ్మును ట్రంప్ వ్యాపారాల్లో తప్పుడు లెక్కలు చూపించి తీసుకొచ్చిందిగా గుర్తించారు. ఈ విచారణ సందర్భంగా ట్రంప్‌తో తన శృంగార అనుభవాలను న్యాయస్థానానికి వెల్లడించింది. కానీ, ఈ తీర్పుతో ట్రంప్ ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు వేసే చట్టాలు ఏమీలేవు. దీంతో ఆయన రేసులో కొనసాగారు.

**డిబేట్‌లో బైడెన్ కుదేలు..**

అధ్యక్ష ఎన్నికల తొలి డిబేట్‌లో బైడెన్ ప్రదర్శనతో డెమొక్రట్లలో తీవ్ర నిస్పృహ మొదలైంది. పార్టీ నామినీగా ఎన్నికల్లోకి దిగిన ఆయన జూన్ 27న జరిగిన కార్యక్రమంలో ట్రంప్ ముందు తేలిపోయారు. 81 ఏళ్ల బైడెన్ చర్చా కార్యక్రమంలో తరచూ తడబడ్డారు. అంతేకాదు.. చాలా విషయాలు ఆయన మర్చిపోయారు. ఆ తర్వాత రేసు నుంచి వైదొలగాలని విరాళాల దాతల నుంచి బైడెన్‌పై ఒత్తిడి పెరిగింది. కానీ, అదో పీడకల అని చెప్పి ముందడుగు వేశారు. ఆ చర్చ తర్వాత ట్రంప్ మద్దతు గణనీయంగా పెరిగిపోయింది.

**ట్రంప్‌పై హత్యాయత్నం..**

పెన్సిల్వేనియాలో జులై 13న ట్రంప్‌పై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. ఈ ఎన్నికల మొత్తంలో అత్యంత సంచలన ఘటన ఇదే. గాయాలపాలైన ట్రంప్.. రక్తమోడుతూ పిడికిలి బిగించి 'ఫైట్.. ఫైట్.. ఫైట్' అంటున్న వీడియో వైరల్‌గా మారింది. అమెరికా రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలక చిత్రం ఆ ఫొటోనే. కాల్పులు జరిపిన థామస్ మాథ్యూ క్రూక్స్‌ను సీక్రెట్ సర్వీస్ దళం కాల్చి చంపింది. ఆ తర్వాత ఓ సభలో ట్రంప్ మాట్లాడుతూ 'నేను ప్రజాస్వామ్యం కోసం తూటా దెబ్బతిన్నాను' అని ప్రకటించారు. ఈ ఘటన రిపబ్లికన్ల రేటింగ్‌ను బాగా పెంచింది.

**బైడెన్ బై..బై..**

ట్రంప్‌పై కాల్పుల ఘటన తర్వాత ఉలిక్కిపడ్డ డెమొక్రట్లు తమ విజయావకాశాలు సన్నగిల్లాయని గ్రహించారు. ఈ నేపథ్యంలో నాన్సీ పెలోసీ వంటి నేతలు అధ్యక్ష అభ్యర్థిత్వం నుంచి బైడెన్ వైదొలగాలని బలంగా డిమాండ్ చేశారు. స్వపక్షంలోనే వ్యతిరేకత తట్టుకోలేక బైడెన్ జులై 21న రేసు నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించి.. కమలా హారిస్ పేరును నామినేట్ చేశారు. 1968 తర్వాత తొలిసారి సిట్టింగ్ అధ్యక్షుడు ఎన్నికల్లో పాల్గొనకట్లైంది. ఇక హారిస్ రాకతో ట్రంప్‌నకు మళ్లీ బలమైన పోటీ మొదలైంది.

**సెప్టెంబర్‌లో మళ్లీ ట్రంప్‌పై హత్యాయత్నం..**

సెప్టెంబర్ 15న ట్రంప్ ఫ్లోరిడాలోని తన ప్రైవేటు గోల్ఫ్‌కోర్స్‌లో ఉండగా.. కాల్పుల చప్పుళ్లు వినిపించాయి. ఓ దుండగుడు భారీ ఆయుధంతో కనిపించడంతో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటాడారు. అతడిని రెయాన్ రౌత్‌గా గుర్తించారు.

**పుంజుకొన్న హారిస్..**

రేసులోకి వచ్చిన నాటి నుంచి హారిస్ వేగంగా పుంజుకొన్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ ఆమె చాలా సర్వేల్లో ట్రంప్‌ను వెనక్కి నెట్టేశారు. ముఖ్యంగా సెప్టెంబర్ 10వ తేదీన జరిగిన చర్చా కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆ తర్వాత చర్చా కార్యక్రమాలకు ట్రంప్ ఆసక్తి చూపించలేదు. ఇక అక్టోబర్ 27న న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో ఓ రిపబ్లికన్ వక్త ప్యూర్టోరికోను చెత్తతో పోల్చడం వివాదం రేపింది. ఆ తర్వాత ట్రంప్ మద్దతుదార్లను బైడెన్ చెత్తతో పోల్చారు. ఈ అంశం కూడా హారిస్ పుంజుకోవడానికి కొంత ఉపయోగపడింది. అక్టోబర్ 29న శ్వేతసౌధం ఎదుట నేషనల్ మాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో వేల మంది పాల్గొనడం రిపబ్లికన్లను ఆందోళనకు గురిచేసింది.

# ఎపిలో 2027లోనే ఎన్నికలు?

(మొదటిపేజీ తరువాయి)

ఈ బిల్లు ప్రవేశ పెట్టే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ సంకేతాలతో ఏపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ వేగవంతం చేస్తోంది. ఈ సమయంలోనే వైసీపీ ముఖ్య నాయకత్వం 2027లోనే ఎన్నికలు ఖాయమని..తిరిగి జగన్ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జమిలి ఎన్నికల ప్రచారం వేళ వైసీపీ నేతల్లో ధీమా పెరిగింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని వైసీపీ ముఖ్య నేతలు చెబుతున్నారు. వైసీపీ చిత్తూరు, తిరుపతి జిల్లాల ఇంఛార్జ్ గా భూమన ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎంపీ విజయ సాయిరెడ్డి జమిలి ఎన్నిక గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. 2027లోనే ఎన్నికలు వస్తాయని చెప్పారు. గతంలో కొన్ని వర్గాలు దూరం అయిన కారణంగా పార్టీ ఓడిపోయిందన్నారు. ఇప్పుడు అందరినీ కలుపుకొని పోతూ ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. కూటమి పాలన పైన ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. తిరిగి జగన్ సీఎం కావటం ఖాయమని విజయ సాయిరెడ్డి ధీమాగా చెప్పుకొచ్చారు. 2027 ఎన్నికల్లో ఎవరూ ఊహించని విజయం సాధిస్తామని సాయిరెడ్డి పేర్కొన్నారు. మరో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సైతం ఇదే అంశం ప్రస్తావించారు. నాడు కూటమి నేతలు చేసిన విష ప్రచారం కారణంగానే వైసీపీ ఓడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణాల పైన ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని.. చిత్తూరు జిల్లాలో అన్ని సీట్లు గెలిపించే బాధ్యత భూమనదేనని సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సమయం నుంచి అరాచకాలు రాష్ట్రంలో మొదలయ్యాయని సజ్జల ఆరోపించారు. ఒక మాఫియా రాజ్యం ఏలుతుందని విమర్శించారు.

# కశ్మీర్‌లో మరో ఉగ్రదాడి..

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయం సమీపంలోని ఆదివారం మార్కెట్‌లో ఈ దాడి జరిగింది. మార్కెట్‌లో ఉన్న జనం ఈ పేలుడులో 10 మంది గాయపడినట్లు సమాచారం. ఒక రోజు ముందు, ఖన్యార్‌లో సైన్యం, ఉగ్రవా దుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ఒక ఉగ్రవాదిని భద్రతా దళాలు హతమార్చాయి. జమ్మూకశ్మీర్‌లో వరుసగా రెండో రోజు శనివారం కూడా తీవ్రవాద కార్యకలాపాలు జరిగాయి. శనివారం జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో ముగ్గురు పాకిస్థాన్ ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఈ రెండు ఎన్‌కౌంటర్లు వేర్వేరు చోట్ల జరిగాయి. మొదటి ఎన్‌కౌంటర్ శ్రీనగర్‌లో జరగగా, రెండోది అనంతనాగ్‌లో జరి గింది. ఇందులో ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన పాకిస్థాన్ టాప్ కమాండర్, మరో ఇద్దరు ఉగ్రవా దులను భద్రతా బలగాలు హత మార్చాయి. ఉస్మాన్‌గా గుర్తించబడిన ఎల్ఇటి కమాండర్ దశాబ్ద కాలంగా కాశ్మీర్ లోయలో చురుకుగా పనిచేశాడని.. ఇన్‌స్పెక్టర్ మస్రూర్ వానీ హత్యలో కూడా ప్రమేయం ఉందని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. గతేడాది అక్టోబరులో ఈద్గా మైదానంలో క్రికెట్ ఆడుతూ మస్రూర్ వానీని అతి సమీపం నుంచి కాల్చి చంపిన సంగతి తెలిసిందే.

# ఉప ఎన్నికలో మనదే విజయం

**వయనాడ్,నవంబరు 3 :** త్వరలో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అక్కడ ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ఆమె.. వయనాడ్ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా భాజపాపై తీవ్ర ఆరోపణలు చేశారు. "నా సోదరుడు రాహుల్ గాంధీ సత్యం కోసం ఎంతో పోరాటం చేస్తున్నారు. ఈ విషయం వయనాడ్ ప్రజలకు అర్థమైంది. అతడికి వ్యతిరేకంగా తప్పుగా ప్రచారాలు జరిగాయి. అవన్నీ ఆరోపణలని వయనాడ్ గ్రహించింది. స్థానిక మెడికల్ కళాశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆయన ఎంతో పోరాడారు. అయితే.. ఆ సౌకర్యాలు మరింత మెరుగుపడాల్సి ఉంది. ఆ సమస్యలను పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. "రాహుల్ గాంధీ ఓ మార్గం చూపారు. ఆయన మీ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తారు. కానీ, ప్రభుత్వాలు మాత్రం ప్రజల కోసం పని చేయడం లేదు. దేశానికి వెన్నెముక అయిన రైతును మోదీ సర్కార్ పట్టించుకోవడం లేదు. కనీసం మద్దతు ధర ప్రకటించలేదు. వారికి మిత్రులైన కొందరు వ్యాపారవేత్తలకు రూ. 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశా రు. కానీ, మీ సమస్యలను పరిష్కరించాలని అనుకోవడం లేదు. ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం వారి లక్ష్యం కాదు. అధికారం కోసమే వారి పోరాటం. అందుకోసం సమాజాన్ని విభజించి, ద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. తన సోదరి తరఫున రాహుల్ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రియాంక గాంధీ నా సోదరి కావడం నిజంగా నా అదృష్టం. ఆమె మీకు తల్లి, సోదరి, కూతురిలా ఉంటుంది. మీరు త్వరలో అత్యుత్తమ ఎంపీని పొందుతారని విశ్వసిస్తున్నా" అని అన్నారు.

## మాపై ఆరోపణలు రుజువు కాకపోతే పదవికి రాజీనామా చేస్తా..



**దేవనకొండ నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** కప్పట్రాళ్ళ గ్రామ పరిసర ప్రాంతాలలో గత పదిహేను రోజులుగా యురేనియం తవ్వకం సంఘటన రాస్తా రోకో లు స్వీయ నిర్బంధం వంటి కార్యక్రమం లు కొనసాగిస్తున్న తరుణంలో స్థానిక ఆలూరు ఎమ్మెల్యేభూసెనే వీరుపాక్షి మాజీ మండల అధ్యక్షులు కప్పట్రాళ్ళ రామచంద్ర నాయుడు గతంలో మండలాధ్యక్షుడుగా పదవిలో ఉన్నప్పుడు మండలం తీర్మానం చేసి పంపినట్లు పై ఆరోపణలు చేశారు. దేవనకొండ మండలం టిడిపి కార్యాలయం నందు కప్పట్రాళ్ల బుజ్జమ్మ మాజీ మండలాధ్యక్షులు రామచంద్ర నాయుడు ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై తీవ్రంగా విరుచకబడ్డారు. మీ పార్టీ తరఫున మండలాధ్యక్షులుగా పదవిలో కొనసాగుతున్నారని నేను అధికారంలో ఉన్నప్పుడు మండల తీర్మానం చేసినట్టు దాఖలు ఉంటే మేము రాజకీయంగా గ్రామం వదిలి వెళ్ళిపోతామని నీకు దమ్ము ధైర్యం ఉంటే ఈ సవాల్ ను స్వీకరించాలని నా పైన ఆరోపణ రుజువు కాకపోతే మీరు ఎమ్మెల్యే పదవికిరాజీనామా చేస్తారాని సవాల్ విసిరారు. మేము ప్రజల కోసం మాకుటుంభం ప్రాణాలు పోగొట్టుకున్నామని మాగ్రామం చుట్టూ 45 గ్రామాల ప్రజలు ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో శాంతి యుతంగా ధర్నా చేస్తుంటే వీరుపాక్షి తన మెప్పు కోసం మై తప్పుడు ఆరోపణలు చేస్తూ బురద చెల్లె ప్రయత్నాలు చేస్తూ ప్రజలు ప్రాణాల తో చాలగాటం ఆడుతున్న ఆస్పరి మాజీ జడ్పీటీసీ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, ఆయనపై తీవ్రంగా విడుచక పడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మలకన్న,నెల్లిబండ మల్లికార్జున, కప్పట్రాళ్ల సర్పంచ్ చెన్నం నాయుడు అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామివారి దేవస్థానం అన్నదాన ట్రస్టుకి విరాళం 1,00,116/-



**ఐరాల,నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** శ్రీ స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం - 1,00, 116/- రూపాయలు దాత - శ్రీ గోపి , వారి కుటుంబ సభ్యులు నగిరి, చిత్తూరు జిల్లా వాస్త వ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ కోదం డపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, ఉన్నారు.

## మహిళలను వేధిస్తే ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

వేధించే చొరబాటుదారులను తలకిందులుగా వేలాడదీస్తామని హెచ్చరించారు. జేఎంఎం ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఎక్సైజ్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ సమయంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. నక్సలిజానికి కొందరు ఆజ్యం పోస్తున్నారని ఆరోపిస్తూ.. 2026 మార్చి నాటికి ఈ సమస్యను నిర్మూలిస్తామని ఉద్ఘాటించారు. "ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారం చూస్తే.. ఝార్ఖండ్ ఎన్నికల్లో 81 స్థానాల్లో ఎన్డీయే 52 కైవసం చేసుకుంటుంది. అధికారంలోకి రాగానే అవినీతి నేతలను కటకటాల వెనక్కు పంపుతాం. రూ.1.36 లక్షల కోట్లు బొగ్గు గనుల బకాయిలు క్లియర్ చేయమని హేమంత్ సోరెన్ కోరుతున్నారు. కానీ, కేంద్రం ఇప్పటికే ఝూరండ్‌కు రూ.3.80 లక్షల కోట్లు కేటాయించింది" అని అమిత్ షా పేర్కొన్నారు. అంతకుముందు రాంచీలో నిర్వహించిన సభలో చొరబాటుదారులపై మండిపడ్డారు.

## గత ఐదేళ్లూ తీవ్ర సంక్షోభంలో ఎపి

(మొదటిపేజీ తరువాయి)

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశంలో ఏ రాష్ట్రానికీ ఇంతగా అప్పులు లేవు. గత ప్రభుత్వం సంపద సృష్టిపై కాకుండా బటన్లు నొక్కడంపైనే దృష్టి పెట్టారు. రోడ్లు అధ్వానంగా మారాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా స్థితికి తీసుకొచ్చింది. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకముంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే సామర్థ్యం ఆయనకే ఉంది. రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. దేశ, రాష్ట్ర భవిష్యత్తును కాపాడేలా నేతలు చర్యలు తీసుకోవాలి"అని జయప్రకాశ్ నారాయణ అన్నారు.

## కేంద్రమంత్రి సురేష్ గోపిపై కేసు

(మొదటిపేజీ తరువాయి)

అభిజిత్ నాయర్, అంబులెన్స్ డ్రైవర్‌లను కూడా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పుల్లాజికి చెందిన సురేష్ భవదాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. త్రిస్సూర్ పూరమ్ ఉత్సవానికి సురేష్ గోపి అంబులెన్స్‌లో హాజరవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే.

## నూతన రామాలయానికి శంకుస్థాపన భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సుంధరపు విజయ్ కుమార్



అచ్యుతాపురం, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక):వెదురువాడ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చిప్పాడ నూతన రామాలయానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదివారం భూమిపూజ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఆలయాలను నిర్మించడం ద్వారా గ్రామస్తులు భక్తిపై ఆసక్తి కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, సర్పంచ్ రాజాన నాయుడుబాబు, రెడ్డి శ్రీను, బాషా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టు మీద నుంచి పడి రైతు మృతి



అచ్యుతాపురం, నవంబర్ 3, (ఆంధ్ర పత్రిక): మండలంలోని ఎం. జగన్నాధపురం గ్రామానికి చెందిన కరణం నాగేశ్వరరావు(46) ఆదివారం మధ్యాహ్నం కొబ్బరి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అచ్యుతాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడే జిల్లాకు ఇన్చార్జి మంత్రి రాక

### కూటమి ప్రభుత్వమైన నిధులు విదిల్చేనా!?




పెడన, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక): గత వైసిపి ప్రభుత్వంలో నిధులు వెచ్చించకపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్న ఓటర్లు కూటమి ప్రభుత్వనికి పట్టం కట్టారు. ఐదు నెలల గడిచిన ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడంతో, పురపాలక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . దీంతో చేసేదిలేక డి ఎఫ్ ఎం ఫండ్స్ నుంచి ఎన్నికల ముందు చేసిన వాటిని నిర్వహించామని నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష కు చూపించనున్నారు.పెడన పురపాల సంఘం పరిధిలో అభివృద్ధి కుంటుపడింది. మున్సిపల్ జనరల్ ఫండ్స్ అలాగే రాష్ట్ర నిధులు ఎస్ డి ఎఫ్, 15 ఫైనాన్స్ పలు శాఖల నుంచి గత అయిదున్నర సంవత్సరాలుగా నిధులు కేటాయించలేదు. అంతేకాకుండా స్టాంప్ డ్యూటీ నుంచి ఏడాదికి కోటి రూపాయలు నిధులు విడుదల చేయాల్సి ఉండగా కేవలం 50 లక్షలు మాత్రమే అది కూడా రెండు దఫాలుగా సమకూర్చింది. అంతేకాకుండా ఎన్నికల ముందు డి ఎఫ్ ఎం నిధుల నుంచి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు 70 లక్షల విడుదల చేసింది. వీటితో పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు అలాగే ఫిల్టర్ బెడ్లను నిర్మాణం, పిచ్చి మొక్కలు, చెట్లు తొలగింపు కార్యక్రమాలను మాత్రమే చేశారు. దీంతో అభివృద్ధి అంతంత మాత్రం గానే ఉంది. ఐదు నెలల క్రితం జరిగిన సార్వత్ర ఎన్నికల్లో పెడన ప్రజలు కూటమికి సానుకూలంగా పనిచేశారు. కూటమి ప్రభుత్వంలోనైనా మున్సిపాలిటీకి నిధులు కేటాయించి అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. కానీ నేటికీ ఒక రూపాయి కూడా కొత్త నిధులు విడుదల చేయక పోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కృష్ణాజిల్లా పరిషత్ సమావేశం కార్యాలయంలో ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో సమావేశాన్నినిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చేయాల్సిన పనులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ బాలాజీ మున్సిపల్ అధికారులకు శనివారం నాడు ఆదేశాలు జారీ చేశారు. అయితే నిధులు లేక గత ఐదు సంవత్సరాలుగా పనులు జరగలేదని ఎన్నికలకు ముందు విడుదల చేసిన డి ఎఫ్ ఎం నుంచి కేటాయించిన 70 లక్షల రూపాయలు పనులనే జిల్లా ఇన్చార్జి మినిస్టర్ ముందు పెట్టను న్నారని సమాచారం. దానిలో 20 లక్షల రూపాయలు హిందూ స్మశాన వాటిక పహరి గోడకు, మరో 20 లక్షలు ముస్లిం స్మశాన వాటిక ( కబరిస్తాన్ ) కు కేటాయించామని, మరో 30 లక్షల రూపాయలు మంచినీ టి పనులకు కేటాయించామని పెడన మున్సిపల్ ఏఈ సీతారామాం జనే యులు తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మున్సిపల్ అధికారులు పెడన పట్టణ అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూ రు చేయాలని ఇంచార్జ్ మంత్రిని కోరతారో లేదో అన్నది వేచి చూడాల్సిందే.

## కోడి కత్తుల తయారీ కేంద్రాలపై పోలీసుల మెరుపు దాడులు



తిరువూరు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక): తిరువూరు సర్కిల్ పరిధిలో కోడి కత్తుల తయారీ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని తిరువూరు సర్కిల్ పరిధిలో కోడిపందాలు విస్తృతంగా కొనసాగటం ఆనవాయితీగా వస్తుంది. దీనికి చెక్ పెట్టేందుకు తిరువూరు సర్కిల్ పరిధిలో ఏసీ పి వై ప్రసాదరావు పర్యవేక్షణలో ఇందులో భాగంగా విజయవాడ సి పి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు తిరువూరు విస్సన్నపేట ఎ. కొండూరు పరిసర ప్రాంతాల్లోని కోడి కత్తులు తయారు చేసే ముఠాను ఆదివారం అరెస్టు చేసిన పోలీసులు 6 గురు నిందితులను అరెస్టు చేసి 544 కోడి కత్తులు. కోడి కత్తులు తయారు చేసే మిషన్ స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడిలో తిరువూరు సీఐ కె. గిరిబాబు ఎస్ఐలు కేబిజీవి సత్యనారాయణ రామకృష్ణ చల్లా కృష్ణ పాల్గొ న్నారు. కాగా ఈ దాడుల్లో పాల్గొన్న సీఐ కె. గిరిబాబు ఎస్ఐలను సిపి రాజశేఖర్ బాబు అభినందించినట్లు ఏసీపి వై.ప్రసాద్ రావు తెలిపారు.

## ఎమ్మెల్యే బత్తుల కుటుంబం నరసన్న కొండకు

# కార్తీక దీపోత్సవం







కోరుకొండ, నవంబరు 3 (ఆంధ్రపత్రిక) : రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కుమార్తె తోట ప్రత్యూషదేవి అల్లుడు పవన్ కుమార్ చే కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండమెట్లకు కార్తీక మాసం సందర్భంగా ఆదివారం దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండ దిగువ గల స్వామి వారి పాదాల వద్ద అర్చక స్వాములు తోట పవన్ కుమార్ , ప్రత్యూషదేవి దంపతుల చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోను, సుమారు 650 మెట్లుకు ఇరువైపులా కొండ శిఖరం వరకు దీపాలను వెలిగించారు. ఈసందర్భంగా అర్చకస్వాములు కార్తీక మాస విశిష్టతను వివరించారు. కార్తీక మాసం అంతటా జరిగే అన్న సమారాధన కార్యక్రమానికి తోట పవన్ కుమార్ ప్రత్యూషదేవి ఎమ్మెల్యే వెల్లడించిన విరాళంలో భాగంగా లక్ష రూపాయలు విరాళం ఆలయ సేవ కమిటీకి అందజేశారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీగణపతి వర్తక సంక్షేమ సంఘం

# కార్తీక వనసమారాధన

### హాజరైన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా





కోరుకొండ రాజానగరం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) : రాజానగరం మండలం శ్రీరాంపురం రోడ్డు దివాన్ చెరువు గ్రామంలో ఆకుల అమ్మారావు తోట నందు శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్తక సంక్షేమ సంఘం సభ్యులు జక్కంపూడి రాజాకు సాదర స్వాగతం పలికారు. అనం తరం కార్తీక వన సమారాధనలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈసందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ, దివాన్ చెరువు లోని శ్రీ లక్ష్మీ గణపతి వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కార్తీక వన సమారాధన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరు గుతుందని ఈ సందర్భంగా వర్తక సంఘ సభ్యులను ఆయన అభినందిం చారు. వర్తక సంఘ సభ్యులు తమ సమస్యల పట్ల ఐక్యంగా ఉండి పోరాడా లని,సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాం క్షించారు.శ్రీలక్ష్మి గణపతి వర్తక సంక్షేమ సంఘం దినాభివృద్ధి చెందాలని, అభివృద్ధి విషయంలో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తన తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వర్తక సంఘ సభ్యులకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు నానాబ్బులు, అధ్యక్షులు బోల్లెపల్లి వీరభద్రరావు దాసరి శ్రీను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు,ఆకుల శ్రీను, ధర్మరాజు, వల్లభశెట్టి వి.విసత్యనారాయణ ( ఎస్.పి.ఎల్) మందార వెంకీ పాల్గొన్నారు.

## కార్తీక మాసం... శివ, కేశవులకు ప్రీతికరం

### అన్నదానం పుణ్య కార్యం - కార్తీకమాస అన్నదానంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కోరుకొండ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) : కార్తీక మాసం అంటే శివ, కేశవులకు అత్యంత ప్రీతికర మాసమని, హిందువులు కార్తీక మాసాన్ని ఎంతో పవిత్రమైన మాసంగా భావిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఆదివారం కార్తీక మాసం రెండో రోజు సందర్భంగా రాయుడు పాకలు గ్రామంలో శ్రీ లక్ష్మీ పద్మావతి శ్రీ గోదా అండాల్ సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు బోయిడి గణపతి, వేగిశెట్టి సాయి దంపతుల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈఎడాది కూడా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందులో భాగస్వాములయిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. అదేవిదంగా గ్రామంలో ఎన్.వి.బి వెంచర్స్ అధినేత నల్లమిల్లి వెంకన్నబాబు ఆధ్వర్యంలో మాల ధారణ ధరించిన స్వాముల కోసం 41 రోజులపాటు నిత్య అన్నదానం ఏర్పాటు చేసిన సందర్భంగా జక్కంపూడి రాజా పాల్గొని స్వాములకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమములో గంగిశెట్టి సోమేశ్వరరావు, నాళం రోశయ్య, నిడిగట్ల గ్రామ యువ నాయకులు యడ్ల సురేష్, లక్ష్మీనారాయణ, సూర్యచంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన దీపాలు వెలిగించిన గురుదేవులు సర్రాజు శ్రీ వేణుగోపాలరావు

### ఎన్నారై హృద్రోగ నిపుణులు డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి



గుంటూరు, నవంబర్ 3(ఆంధ్రపత్రిక): ఐదు దశాబ్దాల క్రితం ఉపాధ్యాయుడిగా తనతోపాటు వేలాదిమంది జీవితాలలో వెలుగులు నింపిన "యశస్వి" సర్రాజు వేణుగోపాలరావు మాస్టారి జీవితం ధన్యమని ఎన్నారై, హృద్రోగ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు."యశస్వి" సర్రాజు వేణుగోపాలరావు స్మారక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన సభ స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ సాంస్కృతిక సంఘం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

తమను తీర్చిదిద్దిన గురువుల గురించి "గురుస్మరణ" పుస్తకాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీనివాసరెడ్డి చే ఆవిష్కరింప చేశారు. సంస్కృతి' బాలచందర్ స్వాగతం పలుకగా సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ సభకు అధ్యక్షత వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను పున్నం జ్యోతి వాసు, మేడగాని శేషగిరిలు అందుకున్నారు. ప్రజా గాయకుడు పివి రమణ, లెనీనా పాటలు అలరించాయి. కార్యక్రమంలో కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పలువురు విద్యావేత్తలు, సాహితివేత్తలు, సర్రాజు వేణుగోపాలరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పార్థసారథి



ఆగిరిపల్లి, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) : ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామంలో కొలువైయున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార మరియు పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదివారం సందర్శించారు. ఆలయంలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అయ్యప్ప మాలాదారులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## బిజెపి పరిపాలనలో ఈ దేశం అన్ని రంగాల్లో దివాళా



**ఈ దేశానికిబిజెపియొక్క ప్రమాదాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించ డంలో విఫలమవుతుంది-సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు అన్నారు**

తిరువూరు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక): ఈదేశానికి బిజెపి యొక్క ప్రమాదాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించటంలో విఫలమవుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు అన్నారు. సిపిఎం తిరువూరు పట్టణ మహాసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పి.తులసీరాణి, నారాయణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ప్రధాన వక్తగా బాబురావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ఈ దేశానికి ప్రమాదకరమని కాంగ్రెస్ అలా భావించి ఉంటే మూడవ సారి కేంద్రంలో బిజెపి వచ్చేది కాదని, బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షా లను కలుపుకుని వెళ్లటంలో కాంగ్రెస్ విఫల మవుతోం దని చెప్పారు. కానీ బిజెపి ప్రమాదాన్ని సిపిఎం గుర్తించి దానియొక్క మతోన్మాదాన్ని ఎండగడుతుందని చెప్పారు. మతాన్ని రాజకీయాల్లోకి బిజెపి తీసుకొస్తూ లబ్ది పొందుతుందని చెప్పారు. సరళీకరణ ఆర్థిక విధానాలు పెట్టుబడిదారులకు, కార్పొరేటు శక్తులకు సంపద కూడ గొట్టుకోవటానికి ఉపయోగపడ్డాయి తప్ప దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచలేదని బాబురావు పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నికలను కార్పొరేట్ శక్తులు శాసిస్తున్నాయి, డబ్బులు విరజిమ్మి లబ్ధి పొందు తున్నారని, కానీ ప్రజాస్వా మ్యవ్యవస్థలో తప్పనిసరిగా పోటీచేస్తున్న కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు రానంతమా త్రాన నిరాశ చందాల్సిన అవసరం లేదని పార్టీ కార్యకర్త లకు అయన వివరించారు. కమ్యూనిస్టులకు ఎన్నికలే గీటురాయి కాదని, ప్రజా ఉద్యమాలే కీలకమన్నారు. ఎన్నికల సమయంలో బుర్జువా పార్టీలు అమలు చేయ లేని వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవాగ్దానాలు అమలు చేయకపోతే మీరైన ఉద్యమించం దని ప్రజలు కమ్యూనిస్టులను అడుగుతున్నారంటే కమ్యూనిస్టులను అదరించటమేనని బాబురావు పేర్కొ న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైంది చెప్పారు. ప్రజా వ్యతి రేకత రావటానికి వైసిపి ప్రభుత్వానికి మూడేళ్లు పట్టితే టీడీపి కూటమి ప్రభుత్వం నాలుగు నెలల్లోనే వ్యతిరే కత మూటకట్టుకుందని బాబురావు ఆరోపించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి డివి. కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, ఎన్ సి. హెచ్. శ్రీనివాస్, మేకల నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందుగా బోసు బొమ్మ సెంటర్లో పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు నూకల సత్య నారాయణ ఆవిష్కరించారు.

## దాళ్వా పంటకు అనుమతి నివ్వాలని రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ధర్నా



బంటుమిల్లి, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక): రైతు సంఘం ఆధ్వర్యంలో, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు ఈ సంవత్సరం రబీ పంటకు బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వా సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ ప్రాంతం సముద్ర తీరం అగుట వలన, గత 4 సంవత్సరాల నుండి దాళ్వా వరిసాగు కు అనుమతి ఇవ్వకపోవడం వల్ల ఉప్పు శాతం పెరిగి వరి పొలాలు దెబ్బతిని, గణనీయంగా దిగుబడులు తగ్గి , భారీ వర్షాల ప్రభావంతోను రైతాంగం ఆర్ధికంగ నష్టపోతున్నారు, అందువల్ల మన రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు రైతాంగం ఆర్ధిక ఇబ్బందులు గమనించి బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వావరి సాగుకు అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు అందరూ ముక్తకంఠంతో ఈ ప్రాంతానికి దాళ్వా వరిసాగుకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని, ప్రకటన విడుదల చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్ లు దాళ్వా వరిసాగుకు డిమాండ్ చేశారు. రైతులు వెంట్రపాటి సురేష్, పుప్పాల సూర్యనారాయణ, జొన్నాల వీరేంద్ర, యర్రా రమేష్, పుప్పాల నరసింహారావు,మాజేటి శ్రీనివాసరావు, అబ్బూరి కిరణ్,జన్యావుల కన్నా రావు, కుటుంబరావు, గౌరి శెట్టి వెంకట సురేష్, శిగురిశెట్టి కృష్ణారావు, గౌరి శెట్టి వెంకన్న, సుంకర వెంకన్న, బండెడ్డి ఆంజనేయులు తదితర వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సోమలలో నాకా బందీ : ఎస్. ఐ.శివ శంకర్




సోమల, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక): సోమల మండలం సోమలలో తిరుపతి రోడ్డు లో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎస్. ఐ.శివశంకర్ మరియు సిబ్బంది నాకా బందీ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ క్రమంలో వాహన దారుల నుండి రికార్డులను పరిశీలించారు. రికార్డులు,వాహన దారుల లైసెన్సులు లేని వారికి అపరాధ రుసుం వసూలు చేశారు.అలాగే ఇక ముందు రికార్డులు ను వాహనంలో ఉంచాలని ,మీరుకూడా లైసెన్సులు కలిగి వుండాలని తెలిపారు.

# సందర్శకులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయండి

## ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** కార్తీక మాసం సందర్భంగా పేరుపాలెం కెపిపాలెం సాగర తీరాలకు వచ్చే సందర్శకులకు పూర్తి స్థాయిలో నిర్దేశించిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం తీరం నందు చేస్తున్న ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన తీరం నందు వర్తకులను, స్థానికులను ఏర్పాట్లుపై ఆరా తీశారు. కార్తీక మాసం నెల రోజులు పాటు పలు జిల్లా నుండి లక్షలాది మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ఆమేరకు తీరం నందు అన్ని ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయడంతో పాటు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంటా జిల్లా పంచాయతీ అధికారిని బి అరుణాశ్రీ,వెంట డిఎస్పీ మురళీకృష్ణ, కెపిపాలెంసౌత్ సర్పంచ్ అందే వెంకట లక్ష్మీ దొర బాబు, పేరుపాలెం సౌత్ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మీ నర్సింహస్వామి, మాజీ సర్పంచ్ మేళం బన్ను మరియు మొగల్తూరు మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు ఉప్పులూరి రాంబాబు, నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే

## బాలబాలికలకు ఈ నెల 7వ తేది నుండి శిక్షణ



**అచ్యుతాపురం, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక):** ఈ నెల 8, 9, 10 తేదీలలో కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగే 10 వ ఆంధ్ర రాష్ట్ర స్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొనే విశాఖ జిల్లా స్త్రీ, పురుషుల జట్లకు నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకుకోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతూ ఉంది. ఈ సందర్భంగా శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ ఆర్.వి.వి నగేష్ క్రీడా ప్రాంగణానికి విచ్చేసి విశాఖ జిల్లా స్త్రీ పురుషుల జట్లను పరిచయం చేసుకోవడంతో పాటు క్రీడాకారులందరూ మంచి క్రమశిక్షణతో ఆడి రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోనూ రాణించి క్రీడల్లో పొందిన సర్టిఫికెట్లు ద్వారా ఉన్నత చదువులకు ఉపయోగించుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు కూడా సాధించాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాకు సెలెక్ట్ అయిన క్రీడాకారులను అభినందిస్తూ కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగే పోటీలలో స్త్రీ పురుషుల జట్లు బాగా రాణించి విశాఖ జిల్లాకు ప్రథమ స్థానాలు తీసుకురావాలని కోరుతూ ఈ వారం రోజులు కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్న శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యులను అభినందిస్తూ క్రీడలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగినది. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మిం టన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు, ఆర్గనైజి ంగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు, శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాసవరపు అప్పారావు, గారపాటి అప్పలరాజు, రెడ్డి శ్రీను, ఆర్. దేముడు, డి.శ్రీను, రెడ్డి అప్పారావు, గొర్లె అప్పలరాజు, రెడ్డి ఏరుకు నాయుడు, యాస వరపు రాజేష్, గొర్లి రవి, మాసవరపు తమ్మునాయుడు, కొండ్రపు శ్రీను, కార్యవర్గ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొనడం జరిగినది.

# శ్రీ గౌరీపరమేశ్వరుల ఆశీస్సులు అందరిపై ఉండాలి





**కె.కోటపాడు,నవంబర్3(ఆంధ్రపత్రిక):** శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు అందరిపై ఉండాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు డోకల నరసింహమూర్తి అన్నారు. దీపావళి తర్వాత అనవాయితీగా భక్తి శ్రద్దలతో చేసే నాగుల చవితి పండగను పురస్కరించుకొని ఇక్కడి గవరపేట భక్తులు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ ప్రతిమలను ఆలయంలో ఆదివారం నెల కొల్పి పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అందరూ అధ్యాత్మిక మార్గాన్ని అవలంబించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరిశెట్టి రామకృష్ణ, శరగడం సన్యాశినాయుడు, సూరిశెట్టి ఈశ్వరరావు, వేగి ఆదినారాయణ, వేగి రామారావు, సూరిశెట్టి దాసు, సూరిశెట్టి కుమార్, సూరిశెట్టి మాధవరావు, ఆడారి భీమునాయుడు, పెంటకోట దాసు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.కాగా శ్రీ గౌరీపరమేశ్వరుల ఆలయంలో నెలకొల్పిన ఉత్సవ ప్రతిమలకు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తారు. నాగుల చవితి రోజున ఇక్కడి వీధుల్లో శ్రీ గౌరీ పరమేశ్వరుల ప్రతిమలను ఘనంగా ఊరేగిస్తారు. అనంతరం నిమజ్జనం చేస్తారు.ఏటా నాగుల చవితిని కోటపాడు వాసులు పండగలా చేస్తారు. ఈసందర్భంగా గ్రామంలో ముఖ్యమైన ప్రాంతాల వద్ద సామాజిక కులాలవారీ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక వేదికలపై పౌరాణిక వేషధారణలతో ప్రదర్శనల పోటీలు నిర్వహిస్తారు.

# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి కందుల దుర్గేష్





**అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం- నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్- కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు- రాష్ట్రవ్యాప్తంగా రహదా రులు కొత్త రూపు సంతరించుకుంటున్నాయన్న మంత్రి కందుల దుర్గేష్- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయమన్న మంత్రి కందుల దుర్గేష్- సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్న గుంతలన్నీ పూర్తి చేయాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నామని వెల్లడి- గత ఐదేళ్లలో రోడ్లు నరకానికి కేరాఫ్ అడ్రస్ గా మారాయని విమర్శించిన మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** మిషన్ పాత్ హెూల్ ఫ్రీ ఏపీ పేరిట రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేపట్టి గుంతల్లేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో గుంతలు పూడ్చే కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి కం దుల దుర్గేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులు నరకానికి చిరు నామాగా మారిన నేపథ్యం లో ప్రజలను ప్రమాదాల భారం నుంచి కాపాడేందుకు గుంతల పూడ్చే కార్య క్రమానికి నాంది పలికామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో కొత్త రోడ్ల మాట అలా ఉంచితే కనీసం ఉన్న రహదారులను బాగుపరచు కోవాల న్న ఆలోచన కూడా చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో రహదారుల మరమ్మతుల కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి వివ రించారు..పూర్తిస్థాయిలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే లబ్ధిదారులకు గుమ్మం వద్ద అందిస్తుందన్నారు.పెన్షన్ ను రూ 3,000 నుంచి 4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.దివ్యాంగులకు 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పింఛన్ ఇస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.మెగా డీఎస్సీ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకంలో భాగంగా దీపం-2 పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు..ఏడాదికి మూడు సిలిండర్లు ప్రతి నాలుగు నెలల చెప్పున ఒక్కోటి ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. లబ్ధిదారులు ఆ నాలుగు నెలల కాలంలో ఎప్పుడైనా సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే వివిధ పథకాలన్నీ అమ లు చేస్తున్నామని మంత్రి వివరించారు. జూలై నెలలో ఎర్ర కాలువ ధాటికి ముం పుకు గురైన రైతాంగాన్ని ఆదుకునేం దుకు త్వరలోనే ఇన్పుట్ సబ్సిడీని అంది స్తామన్నారు. గత ప్రభుత్వాధినేత తన విలాసం కోసం రూ.500 కోట్లతో రాజ ప్రసాదం లాంటి రిషికొండ ప్యాలెస్ ని నిర్మించుకున్నారని అది అవినీతికి పరా కాష్టకం నిలుస్తుంది అన్నారు.. రిషికొండ ప్యాలెస్ ను ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తామన్నారు.. ప్రజల సొమ్ముతో ప్యాలెస్ కట్టుకున్నారని, ఆ సొమ్ముతో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టవచ్చు అన్నారు. ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సుకోసం పని చేయాలి తప్ప ప్రజల సొమ్మును దుర్విని యోగం చేసేలా వ్యవహరించకూడదన్నారు. త్వరలోనే రిషికొండ ప్యాలెస్ ను దేనికోసం వినియోగించాలో నిర్ణయి స్తామన్నారు.మూడు పార్టీల కలయికతో నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పాత్ హెూల్స్ ఫ్రీ గా ఆర్ అండ్ బి రహదారులను చక్కదిద్దే కార్యక్రమం కింద నిడదవోలు నియోజక వర్గంలో రూ.79 లక్షలతో పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ దిశలో ప్రధాన రహదారి మార్గంలో గుంతలు లేని గ్రామం, మండలం, నియోజక వర్గం, జిల్లా, రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను తీసుకోవడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఎన్ఆర్ఈజిఎస్ కింద సీసీ రోడ్లు, ప్రధాన రహదారులకు అను సంధానం చేస్తూ, అదే విధంగా రుడా అధ్వర్యంలో, అర్బన్ ప్రాంతాలలో కూడా ప్రాధాన్యతా క్రమంలో అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకునే క్రమంలో మౌలిక వసతులు కల్పించడం పై దృష్టి పెట్టడం జరిగిందనీ కలెక్టరు తెలిపారు. రాబోయే సంక్రాంతి నాటికి మీ ఇంటికి వొచ్చే బంధువులకు గుంతలు లేని రహదారుల ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగింది అని పేర్కొన్నారు. నిర్దుష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆయా పనులని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ, కూటమి ప్రభు త్వం ఆధ్వర్యంలో గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. వర్ష కాలం ముగియటంతో జనవరి లోగా రహదారుల మరమ్మత్తులు చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు చేపట్టడం ద్వారా ప్రమాదాలను నివారించే క్రమంలో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో రాష్ట్రంలో దశల వారీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మిషన్ విధానంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన రహదారుల పనులని పూర్తి చెయ్యడం జరుగుతుం దన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు, తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉపకార్ కప్ విజేత వాల్తేరు లెవెన్

## యువత మత్తుకు బానిస కావొద్దు




**బహుమతుల ప్రదానోత్సవం లో సీపీ శంఖ బ్రత భాగ్చి - క్రీడలతోనే మానసిక ఆరోగ్యం -ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావు**

**విశాఖపట్నం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పెద్ద కుమారుడు స్వర్గీయ యశ్వంత్ బాబు 27 వ జయంతి కార్యక్రమం ఆదివారం ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావు, హీరో ఉపేంద్ర బాబు, కుటుంబ సభ్యులు సుబ్బ లక్ష్మి, సునీత, కిరీటి, పార్థు యశ్వంత్ బాబు చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆదివారం ఉపకార్ కప్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ క్రాంతి లెవెన్, వాల్తేరు లెవన్ జట్లు మధ్య నిర్వహించారు. క్రీకాకారులకు బహుమతి ప్రదానోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత భాగ్చి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంత రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కంచర్ల అచ్యుత రావు సేవలు గురించి విన్నాను అని గుర్తు చేశారు. ఒక పోలీసు కుటుంబానికి కూడా ఆయన అండగా నిలిచారు. కొవిడ్ సమయంలో కూడా ఆయన ఎన్నో సేవలు చేశారు అని కొనియాడారు. యువతే మన భవిత అన్నారు. క్రీడాకారులు దేశానికి మంచి పేరు తేవాలి అని కోరారు. నేటి యువత గంజాయి, మద్య పానంకి బానిసలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఏ సమస్యా వున్న తనకు 7995095799 నంబర్ కి సంప్రదించాలి అని కోరారు. మార్పు కార్యక్రమం కింద డి ఎడిక్షన్ ద్వారా మత్తు నుంచి విముక్తి కల్పిస్తున్నాం అన్నారు. యువకులు గంజాయి సేవనం ద్వారా మెదడు దెబ్బ తిని విచక్షణ కోల్పోతారు అన్నా రు. ఇంకా మానసిక రోగులుగా తయారు అవుతారు అన్నారు. తల్లి దండ్రులు ఎంతో ఇబ్బంది పడుతు న్నారు అని విచారం వ్యక్తం చేశారు. యువతలో ప్రేమ సహజమే కానీ, ప్రేమ విఫలమయ్యి ఆత్మహత్యే శరణ్యం అనుకోవడం సరికాదు అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఆత్మ విశ్వాసం పెంచుకోవాలి అని కోరారు. సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. తనకు కూడా అడ్వంచర్ స్పోర్ట్స్ అంటే ఎంతో ఇష్టం అన్నారు. అలాగే, పర్వతారోహణ హాబి అని గుర్తు చేశారు. క్రీడలతో ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కంచర్ల అచ్యుత రావు ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం అం దిస్తాం అన్నారు. జాతీయ క్రికెట్ జట్టుకు విశాఖ నుంచి, ఆరిలోవ నుంచి క్రీడాకారులు ఎం పిక అవుతారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. సిని నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి వచ్చిన తర్వాత నగరంలో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి అని కొనియాడారు. యువత అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ విధానం నమ్మిన వ్యక్తి సీపీ అని తెలిపారు. ఐ పి ఎల్ తరహాలో ఫ్రాంచైజీ ద్వారా క్రికెట్ జట్లను కొనుగోలు చేసి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించాం అన్నారు. గత ఏడాది 12, ఈ ఏడాది 24 జట్లు పాల్గొన్నాయి అని అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రత్యక్ష ప్రసారం చేశాం అన్నారు. దీంతో ఇతర క్రీడాకారులకు ప్రోత్సాహం పెరుగుతుంది అన్నారు.

మానసిక ఆరోగ్యం పెరుగు తుంది అన్నారు. ఇంకా బాక్సింగ్, వాలీబాల్, ఫుట్ బాల్ టోర్నమెంట్లు, త్వరలో రెండో సారి టార్గెట్ బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్ విజయ వంతంగా నిర్వహించాం అన్నారు. యశ్వ ంత్ బాబు 27 వ జయంతి వేడుకలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాం అన్నారు. ప్రముఖ సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు మాట్లాడుతూ, క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా జరగడం అన్నయ్య కూడా శంతోషపడతారు అన్నారు. తన తండ్రి, సీపీ భావాలు కలవడం వల్లనే ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించాము అన్నారు. క్రీడాకారులు కి ఇటువంటి టోర్నమెంట్లు ప్రోత్సాహం ఇస్తాయి అన్నారు. ఈ నెల 25 వ తేదీన జరిగే వైజాగ్ స్టేట్ ప్రీమియర్ లీగ్ లోగో ను సీపీ ఆవిష్కరించారు. ప్రైజ్ మనీ కింద రూ.5లక్షలు వుంటుందని, పోటీలు అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరుగుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే, ఏపీ వాలి బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. అతిథులు, టోర్నమె ంట్ కి సహకరించిన వారిని శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, సభ్యులు అరుణ, అనిత, పద్మ, ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ మేనేజర్ నాగ, పాల్గొన్నారు.

# టిటిడి పాలకమండలి సభ్యునిగా నియమితులైన కోటేశ్వరరావుకి సత్కారం



**రాజమహేంద్రవరం, నవంబరు 3(ఆంధ్రపత్రిక):** అక్కిన మును కోటేశ్వరావు టిటిడి బోర్డు మెంబర్‌గా నియమితులైన సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా శ్రీ కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్ కైండ్ మోరల్స్ అండ్ ఎచీవ్మెంట్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

డాక్టర్ గన్ని భాస్కరరావు, బొప్పన బ్రహ్మాజీ, కంటిపూడి సర్వారాయుడు, మార్ని వాసు, మేడ గంగాధర్, బొప్పన సత్యనారాయణ, కరటూరి విశ్వనాధం, తదితర సభ్యులు అసోసి యేషన్ తరపున కోటేశ్వరరావుని సత్కరించి, అభినందనలు తెలియజేసారు. గన్ని కృష్ణ, నీరుకొండ వీరన్న చౌదరి, కూడా కోటేశ్వరరావుని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నిడదవోలులో జనసేన నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్





**నిడదవోలు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** నిడదవోలు నియోజకవర్గ సమస్యలను తెలిపేందుకు, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో స్థానికంగా కూటమి కార్యాలయం ఏర్పాటు చేశామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం ఉదయం నిడదవోలు పట్టణంలోని ఒకటో వార్డు బాలాజీ నగర్ లో ఈ మేరకు జనసేన కార్యాలయాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు కూటమి కార్యాలయం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..ప్రజలు,జనసేన,బీజేపీ,టీడీపీ కార్యకర్తల సమస్యలకు పరిష్కారం లభించే వేదిక అన్నారు. జనసేన, బిజెపి, టిడిపి నాయకులు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని కోరారు. కార్యాలయంలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తమ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మంత్రివర్గంలో సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

# నిడదవోలు యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నిడదవోలు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** ఆదివారం ఉదయం నిడదవోలు పట్టణంలో స్థానిక శ్రీ మదన గోపాలస్వామి ఆలయం నందు ఏర్పాటుచేసిన నిడదవోలు మండల యాదవ సోదరుల సమావేశము నందు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా తీర్థాల రామచంద్రరావు అధ్యక్షులుగా గాలి బంగారయ్య కార్యదర్శిగా గుడ్ల వెంకటనారాయణ కార్యనిర్వాహక అధ్యక్షులుగా కండే గురునాథం కోశాధికారిగా గుడిగుంట్ల ప్రసాద్ సహాయ కార్యదర్శిగా నాగళ్ళ బాలాజీలను మరి కొంతమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంగారయ్య మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే ఎప్పటికప్పుడు జిల్లా మరియు రాష్ట్రస్థాయి సంఘాల నాయకులతో సంప్రదింపులు జరుపుతూ అందరి సహాయ సహకారాలతో జాతి అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. అంతే కాకుండా బంగారయ్య మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగానూ రాజకీయపరంగానూ దక్కవలసిన హక్కులు అవకాశాల కొరకు సంఘ సభ్యుల సహాయ సహకారాలతో పోరాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందూరి శ్రీ విశ్వనాథ్, గుడ్ల శ్రీనివాస్, ముప్పనబోయిన వెంకటకృష్ణ, మణికాంత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ ఉద్యానవన సహాయకుల అసోసియేషన్ ఏర్పాటు

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొప్పాక కళ్యాణ్ నాయుడు



**కోరుకొండ, నవంబర్ 3 (ఆంధ్ర పత్రిక) :** గ్రామ ఉద్యా న సహాయకుల తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కణుపూరు రాజ వరం ఉద్యానవన సహాయకుడు కొప్పాక కళ్యాణ్ నాయుడు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. అన్ని మండలాల గ్రామ ఉద్యాన ఉద్యోగులు హాజరై ఆయ నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కళ్యాణ్ నాయుడు మాట్లాడుతూ, గ్రామ ఉద్యాన ఉద్యోగుల సమస్యలను తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. తన ఎం పికకు సహకరించిన గ్రామ ఉద్యాన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ్ నాయుడు ఎంపిక పట్ల తూర్పుగోదావరి జిల్లా సంఘాల నాయ కులు, ప్రజలు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ధన్యవాదాలు తెలియజేసారు.

# అన్నదాన కార్యక్రమానికి సరస్వతీ గంగాధర్ విరాళం



**కోరుకొండ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశేష అన్నదాన కార్యక్రమానికి సరస్వతీ విద్యానికేతన్ కోరుకొండ స్కూల్ కరస్పాండెంట్ పెనకటి గంగాధరరావు 25వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. కోరుకొండ ఆలయ అన్నదాన సేవా కమిటీ తనకాల నాగేశ్వరరావు, అడ్డాల శ్రీనివాస్ ల చేతికి గంగాధర్ ఈసొమ్ము అందజేశారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో గంగాధర్ 25 వేల రూపాయలు విరాళం అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం ఈమొత్తం అందజేసారు. ఈకార్యక్రమంలో సేవా కమిటీ నాయకులు బదిరెడ్డి దొర, అడపా వీరబాబు, మాజీ సర్పంచ్ ఇసుకపల్లి రాజారావు, కర్రి వీరగణేష్, చలం, బడగళ్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డాక్టర్లు రోడ్లనూ వాడేస్తున్నారు...

## కార్పొరేట్ సెల్లార్‌లకు కార్పొరేషన్ చికిత్స చేయాల్సిందే...

**కొన్ని హాస్పటల్స్‌లో సెల్లార్లు ఉండవు...మరికొన్ని ఆసుపత్రిల్లో ఉన్నా వినియోగించరు-పేరుకే సెల్లార్‌లు....వాహనాలు అన్నీ బయటే-పార్కింగ్ నిబంధలను పాటించని ఆసుపత్రి యజమానులు-ఉదాశీనంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ ....మామూళ్ళ మత్తులో రుడా అధికారగణం**



**రాజమహేంద్రవరం, నవంబరు3 (ఆంధ్రపత్రిక ):** నెల్లూరు పెదారెడ్డి తెలుసా... తెలియదా....నేను హర్ట్ అయ్యా.....ఐ వాన్ టు టాక్ టు నెల్లూరి పెద్దా రెడ్డి రైట్ నౌ....అనగనగా ఒకరోజు సినిమాలో బ్రహ్మానందరెడ్డి చెప్పిన పాప్యులర్ డైలాగ్ ఇది...రాజమండ్రిలోని కార్పొరేట్ హాస్పటల్స్ పరిస్థితి ఇదే చందంగా ఉన్నాయనేది పబ్లిక్ టాక్. అందుకే నగరంలోని ఏ కార్పొరేట్ హాస్పటల్‌ని చూసిని నిబంధనలు గాలికి వదిలేసి మేము సిఎం తాలూకా, డిప్యూటీ సిఎం తాలూకా అన్న బిల్లడ్స్ ఇస్తున్నారు. అందుకే రోగి నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తూ కనీసం మౌలిక వసతులు కనిపించకుండా వ్యాపారం చేస్తుంటే అధికారిగణం గాని, ప్రజాప్రతినిధులుగాని ఇదేంటని ప్రశ్నించిని దాఖలాలు లేవుని చెప్పాలి. నగరంలో కొన్ని ప్రయివేట్, కార్పొరేట్ హాస్పటల్స్‌కి సెల్లార్లు ఉండవు...ఒకవేళ ఉన్నా నామమాత్రంగా చిన్నవిగా ఉంటాయి. వాహనాలను మాత్రం రోడ్డపైనే పార్కిచేస్తున్నారు. నగర పాలక సంస్థ అధికారులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు ఉండవు....ఎందుకంటే కార్పొరేషన్‌ల్లోని కొందరు అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతూ హాస్పటల్ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అసలు నగరంలో వాహనాలు ఎక్కువగా పెరగడం, వీటికి తోడు సరైన పార్కింగ్ లేకపోవడం, హాస్పటల్స్‌కి సెల్లార్లు లేకపోవడంతో రోగులు, వారి బంధువుల వాహనాలు రోడ్లపైనే పార్కిచేయడంతో స్థానిక వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. హాస్పటల్స్‌లో రోగికి చికిత్స సమయంలో మత్తు మందు ఇవ్వడం పరిపాటి. అయితే ప్రస్తుతం రాజమండ్రిలో నడుస్తున్న కొన్ని ప్రయివేట్, కార్పొరేట్ హాస్పటల్స్ మాత్రం అధికారులకు, కొంతమంది ప్రజాప్రతినిధులకు మత్తులాంటి మామూళ్లు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా నడుస్తున్న హాస్పటల్స్ వైపునకు అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని వాటివంక చూసిన పాపాన పోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సాధారణంగా నగరంలో ఇళ్లు, వ్యాపార సముదాయాలు నిర్మించడం వేరు... ఆసుపత్రులు కట్టడం వేరు... కార్పొరేట్ హాస్పటల్స్ ఏర్పాటుచేయడం వేరు.. ఆసుపత్రి అంటే రోగి చికిత్స కు వచ్చే స్థలం. జబ్బుతో బలహీనంగా ఉన్న రోగిని బయటి క్రిమి కీటకాలు మరింత బలహీనపరచకుండా దాడి చేయకుండా నిర్మాణం సమయం నుంచే జాగ్రత్తలు తీసుకుంటారు. హాస్పిటల్ భవనాన్ని ఎంపిక చేసుకునే సమయంలోనే నిర్మాణపరం ఎంతో పటిష్టమైనదిగా ఉం టుంది. అయితే ముందు నుంచే ఎలాంటి పగుళ్లకు ఆస్కారం లేకుండా భవన నిర్మాణపనులను సాగిస్తారు. హాస్పిటల్ భవనంలోకి ఎలాంటి జీవులు రాకుండా చుట్టూ రీటెయినింగ్ వాల్ నిర్మిస్తారు. దీనితోపాటు సెల్లార్, రీటెయి నింగ్ వాల్ తప్పనిసరి. అలాగే క్రిమికీటకాలు భవనంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తపడతారు. ఇన్ని జాగ్రత్తలతోనే ఆసుపత్రిని నిర్మాణం చేపడతా రు. అయితే అధికారులు మామూళ్ళ మత్తులో జోగడంతో ఆసుపత్రుల నిర్మా ణాలు కూడా అడ్డదిడ్డంగా నిబంధనలకు విరుద్ధంగా కడుతున్నా పట్టిం చుకున్న నాధుడే లేకుండా పోతున్నారు. అందుకే కొన్ని ఆసుపత్రుల్లో సెల్లా ర్లు లేకుండా కొన్ని ఆసుపత్రుల్లో ఉన్నా వాటిని వినియో గించకుండా ఉండటంతో రోడ్లపైనే వాహనాలు పార్క్‌చేస్తుండటంతో వాహన చోదకులకు అనేక ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆసు పత్రి నిర్మాణా లపైనా, సెల్లార్ పరిస్థితిపైనా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తేనే సమస్య లు పరిష్కారం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## వనవిహార్‌లో పాల్గొన్న వేపాడ మండల మహిళా మణులు

**తోడ్కొనిపోయిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేష్.**

**హాజరైన బీజేపీ నేత జీ.వి.ఎల్ నరసింహారావు.**



**వేపాడ,నవంబరు,3(ఆంధ్రపత్రిక):**జిల్లా బీజేపీ ఇంఛార్జి శ్రీరంగం దనేష్, విశాఖ జిల్లా బీజేపీ అద్యక్షులు మేడపాటి రవీంద్రల ఆహ్వానం మేరకు విశాఖలోని మధురవాడ దరి శంభువానిపాలెంలో ఏర్పాటు చేసిన విశాఖ మహానగర్ హిందూ పరివార్ వనవిహార్ లో మండలానికి చెందిన జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు గోకేడ మహేష్ సారథ్యంలోని అధిక సంఖ్యలో మహిళా మణులు తరలివెల్లారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నేత జీవిఎల్ నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీక మాసంలో ఇటువంటి కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల ఆధ్యాత్మిక భావన కలుగుతుందన్నారు.అలాగే వారిలో నూతన ఉత్తేజం ఉత్సాహం,మానసిక ఆనందం కలుగుతుందన్నారు.అలాగే వివిధ పుణ్య క్షేత్రములను దర్శించే భాగ్యం కలుగుతుందన్నారు. అధిక సంఖ్యలో మహిళలను తరలించిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు మహేష్ ను నరసింహారావు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ బీజేపీ నేతలు, విశాఖ పార్లమెంటు స్వయం సేవకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మొగల్తూరులో ఘనంగా మహా పడిపూజ



**మొగల్తూరు, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు పెదపల్లవపాలెం గ్రామంలో కొప్పాడ శ్రీనివాసు గృహము నందు ఆదివారం ఉదయం బ్రహ్మశ్రీ వెల్లూరి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కొప్పాడ శ్రీనివాస్ గురు స్వామి-లక్ష్మీ దంపతులు చే లక్ష్మీగణపతి హెూమం నిర్వహించారు. అనంతరం మొగల్తూరు గ్రామంలో 108 కలశాలతో మొగల్తూరు గ్రామం అంతా వేటతుళ్ళతో భారీ ఊరేగింపు కలస పూజ ఘనంగా నిర్వహించారు రాత్రి అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం వైభవముగా నిర్వహించారు 18వ శబరిమల యాత్ర చేయుచున్న కొప్పాడ శ్రీనివాస్ గురు స్వామికీ గురు సత్కార మహెూత్సవం జరిపారు. సిద్ధాంతం వాస్తవ్యులు భద్రుడు గురుస్వామి వారిచే మహా పడిపూజ అయ్యప్ప స్వాములు నిర్వహించారు. నరసాపురం పెద్దింటి విజయ సారథి గురు స్వామి వారిచే రక్త బంధం, నరసాపురం కోటిపల్లి బ్రహ్మానందం స్వామి వారిచే కొబ్బరి మొక్కలు బహుకరణ కార్యక్రమం తెలిపారు.

## బండి ముత్యాలమ్మ వారిని దర్శించుకున్న ఇంటిలిజెన్సీ డిఎస్పి కుటుంబ సభ్యులు



**నరసాపురం,నవంబర్ 3(ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విజిలెన్స్ డి.ఎస్.పి మేడం సుధాకర్ రావు కుమార్తె మౌనికా-అల్లుడు సత్య సాయి అయ్యప్ప ఆదివారం ఉదయం శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయానికి విచ్చేశారు. బండి ముత్యాలమ్మ అమ్మవారికి వీరు పసుపు కుంకుమ తో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి ముత్యాలమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ వీరికి అమ్మవారి శేష వస్త్రం సమర్పించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## బీచ్‌ని సందర్శించిన నరసాపురం డిఎస్పి మురళీకృష్ణ



**మొగల్తూరు, నవంబర్ 3 ( ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం కేపీ పాలెం పేరుపాలెం బీచ్ ని ఆదివారం ఉదయం నరసాపురం డి.ఎస్.పి ఆర్ మురళీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీచ్ లో కార్తీకమాస భక్తులకు పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది భద్రతా చర్యలు నిర్వహించాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చే పర్యాటకులు ప్రశాంత వాతావరణంలో గడిపేలా చూడాలని ఆయన సూచించారు. ఈయన వెంట నరసాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి దుర్గాప్రసాద్, మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందాల పై పోలీసులు దాడి



**కొయ్యలగూడెం, నవంబర్ 3(ఆంధ్రపత్రిక):** మండలంలోని గంగవరం గ్రామం నందు కోడిపందాలు స్థావరం పై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం గంగవరం గ్రామ శివారు పామాయిల్ తోటలో కోడిపందాలు నిర్వహిస్తూ ఉండగా వారిపై దాడి చేసి కోడి పందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుండి 61,000/- నగదు,ఆరు ద్విచక్ర వాహ నాలు,మూడు పందెం కోళ్లను,స్వాధీన పరుచుకుని పందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది నిర్వాహకులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇలాంటి చట్ట వ్యతిరేక,జూద క్రీడలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవ ని మండలంలో పేకాట,కోడి పందాలు వంటి వాటిపై ఎప్పటికాప్పుడు నిఘా నిర్వహిస్తున్నామని ఎస్సై తెలియజేశారు.

## 35వ జపయజ్ఞ కలశ స్థాపన అఖండ దీప ప్రజ్వలన

**బూరుగుపూడి షిరిడి సాయి ఆలయంలో కార్తీకమాస పూజలు**





**కోరుకొండ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకుని ద్వారకాశిర్డీ బాబా ఆలయంలో ఓం శ్రీసాయిరాం 35వ జపయజ్ఞ కలశ స్థాపన, అఖండ దీప ప్రజ్వలన కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబా మూలవిరాట్ కు 108 లీటర్ల పాలాభిషేకం , బాబా అలంకరణ చిలుకూరి సురేష్ దంపతులు రాజమండ్రిచే నిర్వహించారు. 35 వ కార్తీక మాస " ఓం శ్రీ సాయిరాం " జపయజ్ఞం కలశ స్థాపన , అఖండ దీప ప్రజ్వలనను కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ దంపతులచే అత్యంత ఘనంగా జరిగింది. కార్తీకమాసం మొదటిరోజు అన్నదాత స్వర్గీయ డాక్టర్ పెదింటి సీతారామభార్గవ, రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పెదింటి విద్యాసాగర్ కోరుకొండ వారిచే నిర్వహించడమైనది. ఈకార్యక్రమములో ఆలయ గురుదేవుల మామిడిపల్లి రామారావు,ఆలయ ఛైర్మెన్ కంటే నాగకేశవరావు , ఆలయ కమిటి సభ్యులు , అన్నదాన సేవకులు , కోరుకొండ సబ్ ఇనస్పెక్టర్ శ్యాంసుందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ఉద్యానవన సహాయకుల జిల్లా అసోసియేషన్ ఏర్పాటు

**జిల్లా అధ్యక్షుడిగా సురేష్ బాబు**



**కోరుకొండ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** గ్రామ ఉద్యాన సహాయకుల తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎంపికైనట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పాక కళ్యాణ్ నాయుడు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడిగా బి సురేష్ బాబు, ప్రత్యేక సలహాదారుగా నంబాల దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా సింగం సురేఖ, సెక్రటరీగా కొప్పాక కళ్యాణ్ నాయుడు, జాయింట్ సెక్రెటరీగా అశోక్ కుమార్, కోశాధికారిగా సయ్యద్ గౌస్ జానీ ఏకగ్రీవంగా ఎన్నికై నట్టు కళ్యాణ్ నాయుడు తెలియజేశారు. ఎన్జీవో ఆఫీస్ నందు ఈకార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రలో తొలి 'ఎపిసర్ఫ్' మార్పిడి సర్జరీ...

**'సాయి హాస్పటల్' సాధించిన ఘనత ... దక్షిణ భారతంలో ఇది మూడో సర్జరీ**



**రాజమహేంద్రవరం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** అభివృద్ధి చెందుతున్న నూతన వైద్య విజ్ఞానం.. సాంకేతిక వైద్య పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకునే రాజమహేంద్రవరంలోని సాయి హాస్పటల్ ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు, సంస్థ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ కురుకూరి విజయ్కుమార్ ఇపుడు మరో అరుదైన మోచిప్ప మార్పిడి (ఏపి సర్ఫ్) సర్జరీని విజయవంతంగా పూర్తిచేసారు. ఈ సర్జరీని విజయవంతంగా పూర్తిచేయటం ద్వారా ఆంధ్రప్రదేశ్లోని వైద్య రంగం మరో మైలు రాయిని దాటింది. అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయురాలు తన మోకాలు నొప్పికి సరయిన పరిష్కారం కోసం, అటు అమెరికాలోను, ఇటు భారతదేశంలోనూ చాలా మంది వైద్య నిపుణులను సంప్రదించారు. వాస్తవానికి ఇలా మోకాలు నొప్పి ఉన్నపుడు, ఎవరైనా సరే మోకాలు అరిగిందేమో అని చూస్తారు. మోకాలు బాగానే ఉంది కదా అని నొప్పిని తగ్గించే మందు బిళ్లలను వేసుకోమని చెబుతారు. దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభిస్తుందే తప్ప, శాశ్వత పరిష్కారం లభించదు.

కానీ ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్యం, సర్జరీలో అపారమైన అనుభవం కలిగిన సాయి హాస్పటల్స్ ప్రముఖ రోబో టికి సర్జన్ డాక్టర్ కురుకూరి విజయ్కుమార్ అసలు సమస్య ఎక్కడు ందో గుర్తించారు. దాంతో పేషంట్ కూడా సర్జరీకి రెడీ అయ్యారు. ఇంకేముంది బెంగళూరు, హైదరాబాద్ తరువాత ఇపుడు మూడో సర్జరీ రాజమ హేంద్ర వరంలోని సాయి హాస్పటల్లో డాక్టర్ విజయ్కుమార్ విజయవంతంగా చేసారు. సర్జరీ అనంతరం ఆదివారం విలేకర్ల సమావేశంలో డాక్టర్ విజయ్కుమార్ మాట్లాడారు. మోచిప్ప అరగటమంటే మోకాలు అరగటం కాదని, మోకాలు అరిగితే దానికి దానికి మోకాలు మార్పిడి సర్జరీ చేస్తారని, ఇప్పుడీ సర్జరీలు రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల జరు గుతున్నాయన్నారు. మోచిప్ప అరుగుదలకు చేసే సర్జరీని ఎపి సర్ఫ్ సర్జరీ అంటారని చెప్పారు. ఇది ఒక అరుదైన సర్జరీ అనే చెప్పాలన్నారు. మంగు ళూరులో ఒకటి. హైదరాబాద్లో ఒకటి ఇలాంటి సర్జరీలు జరిగాయన్నారు. దక్షిణ భారతదేశంలో ఇపుడు మూడో సర్జరీ రాజమహేంద్రవరంలోని సాయి హాస్పటల్లో జరిగిందన్నారు. మోచిప్పలో ఉన్న అరుగుదలను సరిచేసే ందుకు, ఇంప్లాట్లను పేషంటకు తగ్గట్టుగా ఇంప్లాంట్ల తయారీ సంస్థలు డిజైన్ చేసి, తయారుచేస్తాయన్నారు. అంటే పేషంట్ మోచిప్ప తీరును బట్టి, ఆ పేషంట్ కోసమే ప్రత్యేకంగా ఇంప్లాట్ను తయారుచేస్తారన్న మాట. ఇది చాలా అరుదుగా జరుగుతుందని, కేవలం మోచిప్ప మార్పిడి సర్జరీకి మాత్రమే ఇదిప్రత్యేకమని డాక్టర్ విజయ్కుమార్ చెప్పారు. ఈ కేసులో స్వీడ న్కు చెందిన 'ఎపిసీల్' అనే సంస్థ మోచిప్పను పేషంటకు తగ్గట్టుగా డిజైన్ చేసి, తయారుచేసిందన్నారు.

మోచిప్ప మార్పిడి సర్జరీ విజయవంతంగా చేయటంతోనే జాతీయ వైద్య రంగ చిత్రపటంలో రాజమహేంద్రవరానికి మరింత ప్రత్యేక స్థానాన్ని సాధించిపెట్టగలిగామన్న సంతృప్తి లభించిం దన్నారు. ఈ సర్జరీలో మంగుళూరుకు చెందిన డాక్టర్ దీపక్ రే, యశోద హాస్పిటల్కు చెందిన డాక్టర్ పూర్ణచంద్ర తేజస్వి కూడా పాల్గొన్నారు.

సహజంగా ఇలాంటి మోచిప్ప సమస్య, మహిళల్లో ఎక్కువగా చూస్తుంటామని డాక్టర్ విజయ్కుమార్ చెప్పారు. గత 15ఏళ్లుగా సాయి హాస్పటల్లో వేల సంఖ్యలో మోకాలు మార్పిడి, తుంటి మార్పిడి సర్జరీలను చేసిన తాను ఏడాది క్రితం రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీలు ప్రారంభించినపుడు చాలా సంతృప్తి కలిగిందన్నారు. హైదరాబాద్, బెంగుళూరు వంటి మహానగరాల్లో మాత్రమే లభించే మెరుగైన రోబోటిక్ సర్జరీలను గోదావరి జిల్లాల ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చామం సంతృప్తి, పేషంట్ల చెబుతున్న మాటలను విన్న తరువాత కలిగిందన్నారు. విలేకర్ల సమావేశంలో డాక్టర్ దీపక్ రే, డాక్టర్ పూర్ణచంద్ర తేజస్వి కూడా పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు పొందిన వారికి సన్మానం



**రాజమహేంద్రవరం, నవంబర్ 3 ( ఆంధ్రపత్రిక):** ఇటీవల హైదరాబాద్ నందు మహాత్మ గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు పొందిన వారికి ఆదివారం రాజమండ్రిలో ఘనంగా సత్కరించారు. బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నుండి నామవరం వెళ్ళే మార్గములో పిల్లి.శ్రీనివాస్ తోట నందు కార్తీక వన సమారాధన మహెూత్సవం ఘనం నిర్వహించారు.ఈ వన సమారాధనలో గ్లోబల్ పీస్ అవార్డు గ్రహీతలను సత్కరించారు. కార్యక్రమంలో ముందుగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.వి.కృష్ణారావు దంపతులు, ఉపాధ్యక్షు యస్.రామ లక్ష్మణరావు దంపతులు,ప్రధాన కార్యదర్శి సిరికి.శ్రీనివాస్ దంపతులు,కోశాధికారి ఎవియస్.శ్రీనివాస్ దంపతులు ఉసిరి చెట్టు క్రింద విష్ణు మూర్తి కి నమస్కరించి పూజలు నిర్వహించారు.అనంతరం పిల్లలు ఆటల పోటీలలో పాల్గొని ఉత్సాహముగా గడిపారు.ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి అసోసియేషన్ తరుపున బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం ఇటీవల హైదరాబాద్ నందు మహాత్మ గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు పొందిన పదిలం. బెన్నబాబు, నీలాతి. ప్రసాద్, లంక. గంగాధరం, సామాజిక సేవకుడు, ఆర్యపురం డైరెక్టర్ పడాల శ్రీని వాస్, సాక్షి విశ్వనాథం, పలువురు ప్రముఖు లను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా సన్మాన కర్తల కోసం ,వారు చేసే కార్యక్ర మాల కోసం తెలియజేశారు. సామాజిక సేవకుడు ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ గా పడాల శ్రీనివాస్ చేసిన కార్యక్రమాలను వివరిం చారు.మూగజీవాలకు ఆహారాన్ని అందజేయడం, కంబాలచెరువు చిరంజీవి బస్టాండ్ నిర్మించారు. సామాజిక సేవ, ఆధ్యాత్మి కార్యక్రమా ల్లో పాల్గొనడం అని అన్నారు. తదనంతరంవనసమారాదనకు వచ్చిన బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ అందరికీ బహుమతులు ప్రదానం చేసారు.ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు, యస్.రాయ లక్ష్మణరావు,సిరికి.శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ సంవత్సరం కార్తీక మాసం మొదటి వారములోనే వనస మారాధన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకముగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ జాయింట్ సెక్రటరీ వైయస్. సత్యనారాయణ మూర్తి, తూ.గో.జిల్లా అధ్యక్షుడు యస్.మురళీధర్,ప్రదాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, కోశాధికారి హెచ్.హరిబాబు,ఆర్.శ్యామ్ కుమార్, బ్రె.నరసింహ మూర్తి, షేక్ ఆషిక్,సునీల్ లతో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లతో ప్రయాణికులకు భయం భయం



**రైతులు,విద్యార్థులు,భక్తులు,పాదచారుల, వాహనదారుల ప్రాణాలు అరచేతిల్లోనే -రోజులో 24 గంటలు జరుగుతూనే ఉన్న ఇసుక రవా ణా-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రోడ్డు మార్గం లోనే రావడంతో ఒక్క పూట మాత్రమే ఆగిన ఇసుక రవాణా-ఒక్క రోజులో సుమారు 200 నుంచి 300 ఇసుక ట్రాక్టర్ల ఈ రోడ్డు లోనే ప్రయాణం -రోజు లో కనీసం ఒక్క నిమిషం కుడా అగని ఇసుక రవాణా -రోడ్డు పైకి రావాలి అంటే వాహన దారులకు గుండెల్లో వణుకు -నిత్యం భక్తుల తో రద్దీగా వుండే రోడ్డు మార్గం ఒక్కసారిగా వేసారి పోయింది.-ద్వారక తిరుమల చిన వెంకన్నకు,ఐఎస్ జగన్నాధపురం లక్ష్మి నరసింహ స్వామీకి భక్తుల రాక తగ్గు ముఖం-వందల కిలమీటర్ల నుంచీ కాలి నడకన వచ్చే భక్తులకు రక్షణ కరువు -జాతీయ రహదారులపై భక్తు లకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పల్లె రోడ్డులకు ఎంచు కున్న భక్తులు-ఉదయం స్కూల్ విద్యార్థుల బస్సులకు కూడా దారి ఇవ్వని ఇసుక ట్రాక్టర్లు-ఉదయాన్నే ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు ట్రాక్టర్ల వెనుక వెళుతూ గమ్యం చేరే సరికి దుమ్ము ధూళితో తమను తామే గుర్తించేందుకు కొంత సమయం పడుతుంది-కుటుంబ సమే తంగా ఏదైనా శుభకార్యాలకు వెళ్లాలంటే ఇసుక ట్రాక్టర్లకు భయపడి శుభకార్యాలకు అశుభకార్యాలకు రోడ్డు ఎక్కేందుకు భయపడుతున్న వాహనదారులు**

**కొయ్యలగూడెం,నవంబర్ 4(ఆంధ్రపత్రిక):** దూర ప్రాంతాలకు కొయ్యలగూడెం మండలంలోని రాజవరం పంచాయతీ పరిధి గంగ వరం ఎర్ర కాలువ నుంచి ఇసుకను నిత్యం తరలిస్తూనే ఉంటున్నారు. ఈ ఇసుక రవాణా వల్ల రోడ్డు మీదకు రావాలంటే వాహన దారులు,పాదాచారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు మీదకు రావాల్సి వస్తుంది. కూటమి ప్రభుత్వం ఇసుక రవాణాకు వెసులుబాటు కల్పించడంతో కనీసం నిమిషం కూడా ఆపకుండా ఇసుక రవాణాను చేస్తునే ఉన్న రవాణా దారులు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొంత పంచాయతీలోని లబ్ధిదారులు మాత్రమే ఇసుకను తరలించుకోవచ్చునని నిబంధనలు ఉన్న సుమారు వందల కిలోమీటర్ల నుంచి వచ్చి గంగవరం ఎర్రకాలువ నుంచి దూర ప్రాంతాలకు ఇసుకను తరలించే క్రమంలో అధికంగా పెరిగిన ట్రాక్టర్లు ఇసుకను తరలించుకునేందుకు వస్తున్న ట్రాక్టర్ల మూలంగా రైతులు, విద్యార్థులు,భక్తులు, పాదాచారులు, వాహనదారులు, ప్రయాణికులు ఈ రోడ్డు మార్గంలో ఏ నిమిషంలో ఏ ప్రమాదాలు జరుగుతాయేమోనని ఎంతో ఆవేదన చెందుతున్నారు.రైతుల ఆవేదన:రైతులు ఉదయాన్నే పొలానికి చేరుకుని పాడిపశువును చూసుకుని పాలు తీసుకుని రావడానికి కూడా భయపడవలసి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.స్కూల్ విద్యార్థులను స్కూలుకు కాలినడకన పంపించేందుకు తల్లిదండ్రులు భయపడవలసి వస్తుందని ఉదయం స్కూలుకు వెళ్లిన పిల్లలు ఇంటికి తిరిగి ఎలా వస్తారో అని భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు క్షణక్షణం భయంతో ఉండాల్సి వస్తుందని కనీసం స్కూల్ బస్సులు వెళ్లేందుకు కూడా ఇసుక ట్రాక్టర్లు దారి ఇవ్వడం లేదని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల ఆవేదన:జాతీయ రహదారులపై భక్తులు కాలినడకన వెళుతుంటే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగి భక్తులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి ఈ సందర్భంగా జాతీయ రహదారులను మానుకుని పలో దారుల వెంట వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు తక్కువగా ఉంటాయని మండ లంలోని కనకాద్రి పురం (ఆరిపాటి దిబ్బలు),మీదుగా ఎర్రంపేట, రాజవరం,గంగవరం,ఐ ఎస్ జగన్నాధపురం గ్రామంలో వేంచేసిన శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని జి కొత్తపల్లి మీదుగా ద్వారకాతిరుమల(చిన వెంకన్నను) దర్శించుకునేందుకు కాలినడకన నడిచే భక్తులకు ఎంతో సులభతరంగా ఉండే ఈ మార్గంలో రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం వందల మంది కాలినడక సాగిస్తారు. అలాంటిది ఈ ఇసుక ట్రాక్టర్ల మూలంగా భక్తు లు ప్రాణాలు అరచేతి పెట్టుకుని కాలినడక సాగించవలసి వస్తుం దని భక్తులు ఆవేదన చెందుతున్నారు. పాదాచారుల ఆవేదన: అసలే రోడ్డు అంతంతమాత్రంగా ఉంది వారికి అవసరమైన నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు సుమారు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజవరం గ్రామానికి వెళ్లి నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలని రోడ్డు బాగోనందున ఆటోలు గానీ బస్సులు గాని ఉండవని రోడ్డు మార్గంలో నడుచుకుంటూ వెళ్లి మా అవసరాలు తీర్చుకోవాలని ఈ రోడ్డు మార్గంలో నడవాలంటే గుండెల్లో వణుకు పుడుతుందని రోడ్డు బాగోని కారణంగా కనీసం నెమ్మదిగా వెళ్లేందుకు కూడా ఇసుక



ట్రాక్టర్ల డ్రైవర్లు సహకరించడం లేదని పాదాచారులు ఆవేదన చెందుతున్నారు.

**ఉద్యోగుల ఆవేదన**:ఉదయాన్నే హడావుడిగా వారి ఉద్యోగ విధులను నిర్వర్తించేందుకు ఈ రోడ్డు మార్గంలో ఉద్యోగస్తులు వెళ్లాల్సి ఉందని మేము గమ్యస్థానానికి చేరేసరికి ఇసుక ట్రాక్టర్లు మూలంగా రోడ్డుపై చెలరేగే దుమ్ము ధూళితో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తిం చేందుకు కూడా కష్టంగా ఉందని దాని మూలంగా ఎదురుగా వాహ నాలు ఢీకొట్టే అవకాశాలు అధికంగా ఉన్నాయని గమ్యస్థానానికి చేరేసరికి మమ్ములను మేమే గుర్తించుకునేందుకు చాలా సమయం పడుతుందని ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాహనదారుల ఆవేదన:** జంగారెడ్డిగూడెం కొయ్యలగూడెం ద్వారకా తిరుమల నల్లజర్ల వెళ్లేందుకు ఈ మార్గం ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అంతేకాకుండా దూర మార్గాన్ని కూడా తక్కువ కిలోమీటర్లలలో చేరుకునేందుకు అవకాశం ఉన్నందున వాహన దారులు ఎక్కువగా ఈ మార్గంలోనే ప్రయాణాన్ని సాగిస్తూ ఉంటారు. ఇసుక ట్రాక్టర్ల కూడా ఈ మార్గంలోనే ప్రయాణించడంతో ట్రాక్టర్లు వెళ్లే వేగంతో వెనుక దుమ్ము ధూళి లేచి వాహనదారుల కళ్ళల్లో పడడంతో మార్గం కనిపించేందుకు కూడా అవకాశం ఉండటం లేదని ఎదురుదులుగా వచ్చే వాహనాలను గుర్తించేందుకు కూడా అవకాశాలు ఉండటం లేదని ఇలాంటి సమయంలోనే రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశాలు అధికంగా ఉన్నాయని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయ ంపై సంబంధిత అధికారులు కలుగజేసుకుని ఇసుకను తరలించే క్రమాన్ని తగ్గించి సమయపాలన పెట్టి కేవలం సొంత పంచాయతీలో ఉన్న లబ్ధిదారులకు మాత్రం అవకాశం కల్పిం చడంతో ట్రాక్టర్ల సంఖ్య కూడా తగ్గుతుందని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కూడా ఎంతో అవకాశం ఉంటుందని అంతేకా కుండా రోడ్డు మార్గాలకు కూడా వెసలుబాటు కల్పించవచ్చని రైతులు, విద్యార్థులు,భక్తులు వాహనదారులు, పాదాచారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇసుక రవాణా పై చర్యలు తీసుకుని కనీస సమయపాలన పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# పోలవరం ప్రాజెక్టుకు తూట్లు పొడిచిన జగన్ రెడ్డి



**అనకాపల్లి, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** సరస్వతి పవర్ వాటాల విషయంలో తల్లిని చెల్లిని వైసిపి నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా చేత విమర్శలు చేయిస్తూ, పరువు మర్యాద పోగొట్టుకొని అభాష పాలైన జగన్ రెడ్డి దాన్నుంచి బయటపడడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని మొసలకన్నీరు కారుస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచు కుపడ్డారు. మహిళల పట్ల జగన్ రెడ్డికి ఏ విధమైన అభిప్రాయం ఉందో కసాయి సాయి రెడ్డి చేత తన సొంత చెల్లిని షర్మిలను పసుపు చీర కట్టుకొని చంద్రబాబు నాయుడును ఇంప్రెస్ చేయడానికి వెళ్ళిందని విమర్శలు చేయించిన జగన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ఉన్న మహిళ పట్ల అతనికి ఉన్న అభిప్రాయం తెలియజేస్తుందని, ఇటువంటి వ్యక్తి మహిళలకు రక్షణ కల్పించగలడా అని వెంకటరావు ప్రశ్నించారు. కొంతమంది వైసీపీ నాయకులు మిడిమిడి జ్ఞానంతో పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబుపై విమర్శలు చేయడం చూస్తుంటే దెయ్యాల వేదాల వల్లించిన చందంగా ఉందని వెంకటరావు అన్నారు. 2022 మార్చి నెలలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ నుంచి 41.15 మీటర్లు ఎత్తు తగ్గిస్తూ జగన్ రెడ్డి ప్రకటనలు మరిచిపోయారని, ఫేజ్ వన్, ఫేజ్ టు తెరపైకి తెచ్చిన ఘనుడు జగన్ రెడ్డినని పోలవరం నిర్మాణాన్ని 41.15 మీటర్లకు తగ్గించిన పాపం జగన్ రెడ్డిదేనని ఫేజ్ వన్ పేరుతో కేంద్రం నిధులు ఇస్తే దారి మళ్లించి తమ పాలనలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరగకుండా కేవలం 2 శాతం పనులకే పరితమై ఉత్తరాంధ్ర ప్రజలకు తీరని అన్యాయం చేశారని,జగన్ రెడ్డి కుటిల బుద్ధితో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను దొంగలించడానికి పోలవరం ప్రాజెక్టు పనులను ఫేజ్ వన్ ఫేజ్ టు పనులకు నిధులు ఇస్తారని దురుద్దేశంతో ఇటువంటి ప్రతిపాదనలు చేశారని పోలవరం నిర్మాణానికి ఏనాడు కూడా ఆశాఖ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, అంబటి రాంబాబు గంట అరగంట వస్తావా లావణ్య సుకన్య పేరుతో కాలం గడిపేసారని నీటిపారుదల శాఖపై కనీసం అవగాహన లేదని దాచుకోవడం దోచుకోవడానికి జగన్ రెడ్డికి వత్తాసు పలకడానికి ఆయనకు భజన చేయడానికి వత్తాసు పలికారు తప్ప రాష్ట్ర ప్రజలు రైతాంగం ప్రయోజనాలు ఏనాడు కాపాడలేదని ఇటువంటి వ్యక్తుల ఆలోచన విధానాన్ని గ్రహించి వీరిని భూస్థాపం చేయాలని తపనతో రాష్ట్ర ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగన్ రెడ్డికి పంగనామాలకే పరిమితం చేశారని వెంకటరావు ఘాటుగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు యలమంచిలి బంగారు రాజు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 'బాలేపల్లి' రాజీనామా..

**-పిసిసి అధ్యక్షురాలు షర్మిళకి రాజీనామా లేఖ - సాధారణ కార్యకర్తగా కొనసాగుతానని వెల్లడి**



**రాజమహేంద్రవరం, నవంబర్ 3(ఆంధ్రపత్రిక):** దశాబ్ధాల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న బాలేపల్లి మురళీధర్ పార్టీలో తన పదవులకు రాజీనామా ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవితో పాటు, రాజమహేంద్ర వరం రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్టు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డికి పంపిన లేఖను విడుదల చేసారు. బాలేపల్లి మాట్లాడుతూ పార్టీలో సామాన్య కార్యకర్తగా కొనసాగాలని నిర్ణయించుకున్నానని వెల్లడిరచారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన ఎన్.రఘువీరారెడ్డి, సాకే శ్కెలాజానాథ్, గిడుగు రుద్ర రాజు, ఇప్పుడు అధ్యక్షురాలిగా పనిచేస్తున్న షర్మిలమ్మ కూడా తనకు పార్టీ పదవిని ఇచ్చి గుర్తింపు లభిం చేలా చేసారని కృతజ్ఞతలు తెలియచేసారు. పీసీసీ సభ్యుడిగా, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసానని, ఇప్పటివరకు తనకు సహకరించిన పార్టీ నాయకులు, కార్య కర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తాను వ్యక్తిగత కారణాలతోనే కాంగ్రెస్ పార్టీలో పదవులకు రాజీ నా మా చేస్తున్నానని, సాధారణ కార్యకర్తగా క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషిచేస్తానని ప్రకటించారు. 2027 నవంబర్ వరకు పిసిసి డెలిగేట్‌గా కొనసాగేందుకు తనకు అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని, ఎవరూ ఎవర్నీ కంట్రోల్ చేయలేరని వ్యాఖ్యానించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, దశాబ్ధాల తరబడిచేస్తున్న పనికి గుర్తింపు, గౌరవ మర్యాదలు కల్పించకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. పార్టీలోకి కొత్తనీరు రావడం సహజమని, అయితే పాత నీరుకి కూడా తగిన అవకాశాలు, గౌరవం ఇవ్వాల్సి ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్టీ శ్రేయస్సు దృష్ట్యా ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో రాజీనామా చేస్తున్నట్టు వివరించారు. పార్టీ పదవి ఉంటే పరిమితులు ఉంటాయని, ఆ మేరకే పనిచేయాలని, కార్యకర్తగా మరింత సమర్ధవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పదవుల కోసం తాను ఎప్పుడు ప్రాకులాడలేదని, ఏటికి ఎదురీదడం కష్టం కావడంతో పార్టీలో పదవులకు రాజీనామా చేసి సామాన్య కార్యకర్తగా కొనసాగాలని నిర్ణయించుకున్నట్టు బాలేపల్లి తెలిపారు.

# క్రీడలు పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలి



**అనకాపల్లి, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ సమైక్య రాష్ట్రస్థాయి 17 సం వత్సరాల లోపు బాల బాలికల ఖో ఖో పోటీలు పోటీలు తుమ్మపాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ ఏ రవి నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యా శాఖ అధికారి అప్పారావు రాష్ట్ర పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన రాధాకృష్ణ తుమ్మపాల సర్పంచ్ తట్ట. పెంటయ్య నాయుడు ఎంపీటీసీ జడ్పిటిసి తుమ్మపాల. కూటమి నాయకులు ఈ పోటీలను ప్రోత్సహించిన కోకో క్రీడాకారులు పాల్గొన్నారు 13 ఉమ్మడి జిల్లాల నుండి బాల బాలికల ఖో ఖో టీములు కోచ్ మేనేజర్లు రెఫరీలు పాల్గొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఇంతకన్నా ఉపయోగపడతాయని రవి నాయుడు తెలిపారు విద్యార్థిని విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని. క్రీడలు విద్యార్థులకు ఒక భాగమైపోవాలని క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి మోటూరి నాగే శ్వరరావు కార్యనిర్వాహక కార్యదర్శి వీరు నాయుడు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కేఎం నాయుడు

# వర్షాభావ పరిస్థితుల్లో గట్టెక్కని మెట్టు వరి పంట

**సాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్న రైతన్నలు**

**పల్లపు వరి పంట పరిస్థితి అంతంత మాత్రమే**



**వేపాడ,నవంబర్,3(ఆంధ్రపత్రిక):**వర్షాభావ పరిస్థితుల్లో పొలాల్లోని వరి పంట పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని బందలన్నీ పూర్తిగా ఇంకి పోవడంతో సాగునీటి సేకరణ కోసం రైతులు అష్టకష్టాలు పడుతు న్నారు. గంటకు మూడొందల రూపాయలు చొప్పున చెల్లించి నీటి ఇంజన్లతో గోతుల్లో గల కొద్దిపాటి నీటిని పొలాలకు తోడిస్తున్నప్పటికి ఎండలు తీవ్రంగా ఉండడంతో ఫలితం దక్కడం లేదు. ఇటీవల రెండు తుఫానులు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో రైతుల్లో ఆశలు ఆవిరై పోగా పొలాల్లో వరి పంట ఎండిపోయే పరిస్థితి నెలకొంది.

మెట్టు పొలాల్లోనీ వరి పంట పరిస్థితి ఇలా ఉంటే పల్లపు పొలాల్లోని వరి పంట పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రాత్రి పగలు అనకుండా కొద్దిపాటి నీరు ఎక్కడ ఉన్నా వదిలిపెట్ట కుం డా నీటి ఇంజన్లతో తోడే పనిలో పడ్డారు. చివరి తడుపు కోసం నానా తిప్పలు పడుతున్నారు. అయినప్పటికీ చెరువు కింద చివర ఆయకట్టు పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ప్రస్తుతం వరుణుడు కరుణించే పరిస్థితి కానరాకపోవడంతో పుష్కలంగా పండుతుందని ఆశించిన రైతులకు వర్షాభావ పరిస్థితులు మింగుడుపడడం లేదు. రైతే రాజు అని చెప్పడం కంటే జరిగిన పంటనష్టాలను గుర్తించి కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

# కొమ్మాది శ్రీరాముడు గుడి భూమిని అమ్మినవారిని కఠినంగా శిక్షించాలి

## సిపిఐ, సిపిఎం



**మధురవాడ, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** జీవిఎంసీ ఆరో వార్డు పరిధిలో కొమ్మాది గ్రామంలో సర్వే నెం 84 లో 31 సెంట్లు లేక 1500 చ "గ "లు శ్రీరాముని దేవాలయం భూమిని దొంగ పత్రాలు సృష్టించి అమ్మినవారిని గుర్తించి కఠినంగా శిక్షంచి ఆ భూమిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం అన్యాక్రాతమైన ఆ భూమిలో సిపిఐ, సిపిఎం నాయకులు కొమ్మాది గ్రామస్తులతో కలిసి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ఈ భూమిని రెవిన్యూ రికార్డులలో శ్రీరాముని దేవాలయం భూమి అని స్పష్టంగా ఉన్నదని ఇటీవల 26-09-2024 న పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం 7762, 7764 /2004 రుగా ఒక్కొక్క దస్తావేజు 750 గజాలు చొప్పున రెండు దస్తావేజులు దొంగ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారని, మధురవాడలో సబ్ రిజిస్టార్ కార్యాలయం ఉండ గా పెదగంట్యాడాలో చేయించవలసిన పని ఏముందని దీని వల నే అర్ధం మౌతున్నదని ఇదిగొంగపని అని, ఇందులో పాత మధురవాడ మెట్ట డోర్ నెం 3-44/41 నివాసి పోతిన లేటు అప్పారావు కుమారుడు పోతిన అప్పారావు ఉరఫ్ బుగ్గల మునసీబు మనవడు సాక్షి సంతకం కూడా ఉన్నదని అతనికి విచారిస్తే అన్ని విషయాలు బయటడతాయని పైడిరాజు తెలిపారు. ఈ విషయం భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు ద్రుష్టికి వెళ్లినదని నిన్ననే విచారణ చేసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించినట్లు పత్రికలలో వచ్చిందని సిపిఐ తరుపున కూడా ఎంఎల్ ఏ కి, రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసి ఈ భూమిని కాపాడాలని కోరుతామని పైడిరాజు తెలిపారు. సిపిఐ, సిపిఎం ఏరియా కార్యదర్సులు వి సత్యనారాయణ, డి అప్పలరాజు లు మాట్లాడుతూ గ్రామస్తులు సహాయం లేకుండా ఇటువంటి అన్యా క్రాంతాలు జరగడానికి అవకాశం ఉండదని ఇందులో స్థాని కు లు ప్రమేయం కూడా ఉంటున్నట్లు నిపిస్తున్నదని విచారణ చేసి ఈ భూమిని కాపాడాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు ఎం డి బేగం, కె కుమార్, ఎం ఎస్ పాత్రుడు, కె చిన్న, సిపిఎం నాయకుడు సియ్యాద్రి పైడితల్లి, కొమ్మాది గ్రామ టీడీపీ నాయకులు న్యాయవాది గొలగాని సన్యాసిరావు, వైసీపీ నాయకులు సియ్యాద్రి కనకరాజు గ్రామానికి చెందిన టీడీపీ, వైసీపీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతకు గ్రీన్ క్లబ్ సేవలు అమోఘం





**అనకాపల్లి, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో. గ్రీన్. క్లబ్ ఆధ్వర్యంలో శారదా నది ఘాట్ పరిసరాలు. పరి శుభ్రత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర లో భాగంగా శారదా నది పరిశుభ్రత కోసం గ్రీన్ క్లబ్ వారు కృషి చేయడం చాలా ఆనందదాయకం అని ప్రశంసించారు. కార్తీకమాసం ప్రారంభం అవుతున్నటువంటి ఈ తరుణంలో శారదా నదిని పరిశుభ్రత చేయడం అనేది చాలా అవసరం అలాగే ఆవశ్యకత అని తెలియజేసారు. రానున్న రోజుల్లో గ్రీన్ క్లబ్ ద్వారా విరివిగా అనకాపల్లి ప్రాంతం అంతా పచ్చని చెట్లను నాటే కార్యక్రమాన్ని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అధికారులతో కలిపి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని చాలా వేగవంతంగా ఈ కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ప్రజలను జాగృతి చేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యా యులు అవార్డు గ్రహీత వృక్షమిత్ర భూషణ్ శ్రీధర్ మాస్టర్ సేవలను కొణతాల ప్రశంసించారు అనకాపల్లి ప్రాంత అబి. వృద్ధిలో భాగంగా శారదా నది సుంద రికరణ పనులకు కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. శార దా నది ఒడ్డున అన్నమయ్య పార్కుని పునః నిర్మాణం చేయడం, అలాగే పాత బ్రిడ్జిని ట్యాంక్ బండ్ తరహాలో. పట్టణ ప్రజలు వినోద కార్యక్రమాల కోసం ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజలు కుటుంబ సమేతంగా అక్కడ సంచరించేందుకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు శారదా నది ఘాట్ నుండి అన్నమయ్య పార్కు కి కనెక్టింగ్ రోడ్డుని ఏర్పాటు చేసి మొత్తం ఆ ప్రాంతం అంతటినీ కూడా చాలా సుందరంగా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నటువంటి జీవీఎంసీ అధికా రులు, కొత్తూరు పంచాయతీ సిబ్బంది, ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బం ది,కసింకోట మండలం వివేకానంద కాలేజీ విద్యార్థులు, అనకాపల్లి టౌన్ సిటీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, అమల్ కాలేజీ విద్యార్థులు మరియు గ్రీన్ క్లబ్ సభ్యులందరినీ కొణతాల రామకృష్ణ అభినందించారు.

ఆంధ్రపత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక -1914
విశాఖపట్నం జిల్లాకు విలేకరులు కావలెను
గాజువాక, ఉత్తర విశాఖ, తూర్పు విశాఖ, దక్షిణ విశాఖ, పశ్చిమ విశాఖ, భీమిలి, శృంగవరపుకోట అన్ని నియోజకవర్గ, మండలాలకు విలేకరులు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
CELL NUMBER : 8639287624, 9849998069
EMAIL : ANDHRAPATRIKADAILY@GMAIL.COM





ఆదివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కార్తీక మాసం సందర్భంగా గాజుల మహోత్సవం సందర్భంగా కనకదుర్గ ఆలయాన్ని కంకణాలతో అలంకరించారు.

ఆంధ్రపత్రిక ఫోటోలు: సి.హెచ్.విజయభాస్కర్



# చనుబండలో దీపం వెలుగులు

## ఏటా 2684 కోట్ల రూపాయలతో ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం

## నిరుపేదలకు పెన్షన్ లకు నెలకు 2710 కోట్ల రూపాయలు

## దీపం పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి

## చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు, నవంబర్, 3 (ఆంధ్రపత్రిక) ;** ఏటా 2684 కోట్ల రూపాయలతో ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా చాట్రాయి మండలంలోని చనుబండ గ్రామంలో మంత్రి కొలుసు పార్థసారథి దీపం 2. పథకానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మంత్రి వివరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1. 08 కోట్ల మంది మహిళలకు దీపం పథకం కింద 3 వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇందుకోసం ఏటా 2684 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. అంతేకాక రాష్ట్రంలోని 64. 14 లక్షల మంది పేదలకు ప్రతీ నెలా ఒకటవతేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఇందుకోసం నెలకు 2710 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 4 వేల రూపాయల పెన్షన్ ద్వారా నిరుపేదలైన వృద్ధులు పేదలలో ఎంతో ఆత్మవిశ్వాసం నింపామన్నారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజానీకం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు ఎలాంటి కష్టం కలిగినా తాను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు జిల్లాలో రూ120 కోట్ల విలువైన పనులకు శంఖుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ వచ్చే జనవరి నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెలా ఒకటోవ తేదీన పెన్షన్ల కింద 4 వేల రూపాయలు అందించడం జరుతుందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ. 1600 వందల కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు మేజరు ప్రాజెక్టులలో చింతలపూడి ఎత్తిపోతుల పథకం ఒకటని, రాబోయే రోజుల్లో ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను సాగుకు వినియోగించేలా చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పూర్తినమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మీరుఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఐదేళ్లలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు , స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భవ్య బందరుగా నగరాన్ని తీర్చిదిద్దుతాం



## నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తాం

## రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** బందరు నగరాన్ని భవ్య నగరంగా, దివ్య నగరంగా మార్చి తీర్చిదిద్దుతామని, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం నగరంలోని నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూసంక్రాంతి నాటికి రోడ్ల గుంతలన్నీ పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. సోమవారం జిల్లా మంత్రి బందరు విచ్చేస్తున్నారని 3 కోట్ల రూపాయలతో జిల్లా ఇన్చార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు, కూటమి నాయకులతో కలిసి గుంతలు పూడ్చే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆదివారం మంత్రి కూటమి నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో జవాబుదారీ, పారదర్శక అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నా మన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా నెలకు 4 వేల రూపాయల చొప్పున ప్రతి నెల ఒకటవ తేదీన రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని దీపావళి నుంచి శ్రీకారం చుట్టామన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామని, ఐదేళ్లలో ఒక్క గుంతను కూడా గత ప్రభుత్వం పూడ్చలేదని, గుంతలు పూడ్చడానికి రూ. 360 కోట్లు మంజూరు చేసి, ఇప్పటికే గుంతలు పూడ్చే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కూడా సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామన్నారు. నగర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నామని, రు. 30 కోట్లు ఉపాధి హామీ నిధులతో రెండేళ్లలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని, మచిలీపట్నం నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు 30 కోట్లు వచ్చాయని 15వ ఆర్థిక సంఘం క్రింద మంజూరైన 5కోట్లతో మున్సిపాల్టీలో డ్రైన్లు, పార్కుల అభివృద్ధి చేయనున్నామన్నారు. డిస్ట్రిక్ మైనింగ్ ఫండ్ కింద మరో రు. 30 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ ( పి. పి. పి. )కింద చారిత్రక కోనేరుసెంటర్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2025 నాటికి పూర్తయ్యేలా బందరు పోర్టు పనులు జరుగుతున్నాయన్నారు. ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను టైమ్ లైన్ పెట్టుకుని పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, లంకె నారాయణ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## - స్వామి వారిని దర్శించుకున్న మంత్రి కుటుంబ సభ్యులు

**తిరుమల, నవంబర్ 3 (ఆంధ్రపత్రిక) :** తిరుమల శ్రీవారిని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయన కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసేందుకు అభిమానులు, జనసేన నాయకులు భారీగా తరలివచ్చారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు.

# శ్రీ కపిలేశ్వరాలయంలో గణపతి హెూమం



**తిరుపతి, నవంబర్ 3, (ఆంధ్రపత్రిక) ;** తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం గణపతి హెూమం జరిగింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో శ్రీ వినాయకస్వామి ప్రతిమకు విశేష అలంకరణ చేపట్టారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో అర్చక బృందం పూజ, జపం, గణపతి హెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన నిర్వహించారు. వినాయకుడికి ప్రీతిపాత్రమైన కుడుములు, నెయ్యి, అన్నం, అటుకులు, బెల్లం, అరటిపండ్లు తదితర అష్టద్రవ్యాలతో హెూమం చేపట్టారు. ఇందులో 16 నామాలతో గణపతిని స్తుతించారు. కాగా, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు జపం, హెూమం, శ్రీ గణపతి సహస్రనామార్చన, నివేదన, విశేష దీపారాధన, మంత్రపుష్పం మరియు హారతి ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# రుషికొండ ఖర్చు రూ. 500 కోట్లు మాజీ మంత్రి రోజారెడ్డి నుంచి రికవరీ చేయండి

## అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్



**అమరావతి, నవంబర్, 3 (ఆంధ్రపత్రిక) ;** రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్లు, ఐదేళ్ళ వైకాపా పాలనలో జనం సొమ్ము జగన్ పాలైందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతీ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన కుటుంబ జల్సాల కోసం, నీరో చక్రవర్తిలా విలాస వంతమైన జీవితం కోసం రుషికొండ ప్యాలెస్ నిర్మించారని, ఇందుకు అనుమతులను, నిధులను మంజూరు చేసిన మాజీ పర్యాటక శాఖ మంత్రి ఆర్. కె. రోజా రెడ్డిని తక్షణం అరెస్టు చేయాలని, రుషికొండ ఖర్చు రూ. 500 కోట్లు ఆమె నుంచి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యావర ణాన్ని, నిబంధనలను పాటించని అధికారులపై కూడా చర్యలు అవసరం అన్నారు. సాక్షాత్తు సిఎం చంద్ర బాబు రుషికొండ ను కేస్ స్టడీ అని పేర్కొన్నారని, ఈ కేసులో అక్రమార్కులపై చర్యలు తీసుకుంటే, దేశానికి ఈ కేస్ స్టడీ ఆదర్శంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. జగన్మోహన్రెడ్డి పరిపాలనలో అవినీతి గూర్చి, నిధుల దుర్వినియోగం గూర్చి మాటల్లో కాకుండా చేతల్లో చూపాలన్న డిమాండ్ ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు.

తాడూ బొంగరం లేని స్కిల్ స్కాం పేరిట కేసు కట్టి చంద్రబాబును అరెస్టు చేశారని, కృత్రిమ కేసుల్లో పలువురు తెదేపా నాయకులను కూడా అరెస్టు చేశారని గుర్తు చేశారు. జగన్ సర్కారులో అవినీతి పరులు, దౌర్జన్యకాండకు పాల్పడిన వారు హైదరాబాద్ లో ఆనందం గా విహరిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హింసకు ఆజ్యం పోసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బాలకోటయ్య కోరారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com